రిజిష్టరు నం. 45

నైజాం జనదినోత్సవసంచిక

గోలకొండపత్రిక

Golkonda Patrika.

సంపుటము ౧౨ సంచిక ౩౫	హైదరాబాదు — దక్కను (౮ సెప్టెంబరు ౧౯౩౮)	వెల పావలా

* ప్రశ్న *

[illegible] - [illegible]

[illegible] - [illegible]

[illegible] - [illegible]

[illegible] - [illegible]

[illegible] - [illegible]

[illegible] - [illegible]



* జవాబు *

కాళ్లనొప్పులకు - కళ్లనొప్పులకు

నడుమునొప్పులకు - కడుపునొప్పులకు

కీళ్లనొప్పులకు - వేళ్లనొప్పులకు

మనసునొప్పులకు - మాటనొప్పులకు

అన్నినొప్పులకు - మందులనమ్ముచు

నడుసువారల - చెకరినముడులు

చేతికర్రతో - నవ్వుకొనుచును

చంకబిడ్డతో - సాగుచుంటిని

అందగాడవే - నగుమువ్వు నువ్వు

ఆగుము ఆగుము - ఆగుమురా



[illegible] (ఆజంజా గారి సతి)



నిలోఫర్ ప్రిన్సెస్ [illegible] (మొజంజాహి బహద్దరు గారి సతి)

నైజాంరాష్ట్ర ఉద్యోగ పర్వము

మొదటి ఘట్టము

వైశాల్యము	[illegible]	చదరపు మైళ్లు
జనాభా	[illegible]	
ఆంధ్రులు	[illegible]	
మహారాష్ట్రులు	[illegible]	
కర్ణాటకులు	[illegible]	
ఇతరులు	[illegible]	

రెండవ ఘట్టము

ఆదాయము	రు [illegible]	సంవత్సరకి
వ్యయము	రు [illegible]	,,
వ్యక్తి ఆదాయము	రు [illegible]	,,

మూడవ ఘట్టము

[illegible]	రు [illegible]		నెల	సంవత్సరకి
ప్రధాన మంత్రి	రు [illegible]		,,	,,
న్యాయశాఖ ,,	రు [illegible]		,,	,,
[illegible] ,,	రు [illegible]		,,	,,
[illegible] ,,	రు [illegible]		,,	,,
[illegible] ,,	రు [illegible]		,,	,,
[illegible] ,,	రు [illegible]		,,	,,
[illegible] ,,	రు [illegible]		,,	,,
ప్రధాన న్యాయమూర్తి	రు [illegible]	([illegible])	,,	,,
న్యాయమూర్తి	రు [illegible]	([illegible])	,,	,,
[illegible]	రు [illegible]		,,	,,
[illegible]	రు [illegible]	([illegible])	,,	,,
[illegible]	రు [illegible]			,,
[illegible]	రు [illegible]		,,	,,
[illegible] సెక్రటరీ	రు [illegible]		,,	,,
[illegible] ,,	రు [illegible]	([illegible])	,,	,,
[illegible]	రు [illegible]	([illegible])	,,	,,
[illegible] సెక్రటరీ	రు [illegible]		,,	,,
[illegible]	రు [illegible]		,,	,,

మన ప్రభువు

నిజాం రాష్ట్రము

సి. సత్యనారాయణ బి. ఏ.

"మా రాష్ట్రపాలనా విధానము చక్కగా నుండుటకు వ్యక్తి స్వాతంత్ర్యమును కుల (అల్పసంఖ్యాక) ప్రజా స్వాతంత్ర్యమును (శక్తి) ని సంపాదించుటయే మా ముఖ్యోద్దేశము" అని శ్రీ నిజాం ప్రభువు గారి ౫౦వ జన్మదినము, ౨౭వ పట్టాభిషేకము జరుగుచున్న, మన రాష్ట్ర సంగ్రహ చరిత్రను, ప్రభువుగారి జీవితము, వారి పరిపాలనా విధానమును తెలియజేయుట సముచితము.



మన రాష్ట్రము చాల ప్రాచీనమైనది. హిందు మహమ్మదీయ ప్రభువులెందరో అధిపతులు — రాష్ట్రకూటులు, చాళుక్యులు, యాదవులు, కాకతీయులు పరిపాలించిరి. ఔరంగజేబు చక్రవర్తి దాని నెదుటకు పూర్వము బహమనీ, కుతుబుషాహీ రాజధాని యిచట నుండెను.

మహారాష్ట్రుల వీరత్వము, మొగలు సామ్రాజ్య క్షీణత దక్కను సందర్భము నూతన రాజధాని యుద్భవించుటకు కారణము

వంశ పురుషుడు

నిజాం రాష్ట్రము స్థాపించిన గొప్ప వీరుడు ఖలీచ్ ఖాను యను నామాంతరముగల కమ్రుద్దీను ఖాను ఆసఫ్‌జాహ్ యుండెను. ఈ మహావ్యక్తియే నిజాముల్ ముల్కు లేక ప్రథమ ఆసఫ్ జాహ. క్రీ.శ. ౧౭౨౪ నందు ఔరంగజేబు మరణానంతరము జరిగిన అరాజకస్థితిలో ప్రథమ ఆసఫ్‌జాహ స్వతంత్ర పరిపాలనమును స్థాపించెను.

బ్రిటిషు వారి తో స్నేహము

ఆసఫ్‌జాహ నాల్గవ కుమారుడైన నిజామలీఖాను పట్టాభిషేక సందర్భమున ఫ్రెంచియులు స్వాతంత్ర్యము కలిగించుచుండిరి. ఇంగ్లీషు వారికిని (ఈస్టిండియా కంపెని) నైజాం గారికిని క్రీ.శ. ౧౭౬౬ నందు ప్రథమసంధి జరిగెను. ఈ సంధికి క్రీ. ౧౭౯౮ నుండి ౧౮౦౦ వరకు జరిగిన బ్రిటిషు వారల సంగ్రామము మీ... ఈ సంగ్రామము వలన ... (ఫరాసులు) మొదలగువారి ... నశించెను.

ఎనిమిదవ ప్రభువు

...లా ప్రభువు క్రీ.శ. ౧౮౫౩ ... సంధి ప్రకారము కంపెనివారికి రాయచూరు ... వీరారు

ప్రాంతముల నొప్పగింపవలసి వచ్చెను. అప్పుడు రాష్ట్రము వ్యయములు ఆదాయమును మించియుండెను.

సర్ సాలార్‌జంగు మంత్రిపదవిని స్వీకరించి ప్రభుత్వ పరపతిని హెచ్చించెను. ఈ.డి. గ్రిబిల్ దొరగారు సాలార్‌జంగును గురించి తమ గ్రంథమునందొక చోట

"సర్ సాలార్‌జంగు ప్రకృతి సిద్ధముగా ... నాటి ప్రభువు అసఫ్‌జాహి వంశము వారి భవిష్యత్తును చక్కగా ..." నని వ్రాసియుండిరి.

సాలార్‌జంగు కాలములోనే (క్రీ.శ. ౧౮౬౯) భూమ్యాదాయ శాఖ (రెవిన్యూబోర్డు) స్థాపింపబడెను. రాష్ట్రము ౫ సూబాలు, ౧౭ జిల్లాలు ... కాలులో విభజింపబడెను.

౬. వ నవాబు మహబూబలీఖాన్ మన ప్రభువుగారి జనకులగు శ్రీ శ్రీ మహబూబలీఖాన్ గారు సర్వాధికారములతో క్రీ.శ. ౧౮౮౪ నుండి రాజ్యభారమును తమపై వహించిరి. వారి పట్టాభిషేక సందర్భమున గావింపబడిన ప్రకటన వలన ఈ రాష్ట్రపు ప్రజలపై ప్రభువుల కెంతటి క్షేమ కలదో విశదమగుచున్నది.

"నా ప్రజలు శాంతి సమృద్ధులతోను తమ జ్ఞానమును, శాస్త్రమును, వర్తకమును, కళలను అభివృద్ధి పొందుచుండుట... నా కోరిక...

విద్యయు పరిశ్రమయు కొనరాదు ఏలనన ప్రజా ప్రయత్నముతే రాష్ట్రాభివృద్ధి. నాకు తమ స్థాన కాలములు ... ప్రజలకు సహాయము గావించవలె ... నా యధికారమును పొందిన మంత్రియు, ఇతర అధికారులును, ఆత్మయుక్తిని, సర్వాభివృద్ధి గావించుచు విశ్వాసులై ప్రజా క్షేమమునకై ప్రజల సౌఖ్యమును కాపాడుటకు ప్రయత్నించుచుండవలయుననియే నా కోరిక."

నవాబు సర్ ఉస్మానలీ ఖాన్ గారు

క్రీ. శే. మహబూబలీఖాన్ గారి పుత్రులు మన ప్రభువులగు సర్ మీర్ ఉస్మానలీఖాను గారు ... ౧ ... జన్మించిరి. క్రీ.శ. ౧౯౧౧ ... అనగా అప్పటికి మన ప్రభువుగారి వయస్సు సుమారు ... సంవత్సరముల ప్రాయము. ౧౮౯౬ నందు ... గారి ... సంస్కృతము ... ఇంగ్లీషు, ఉర్దూ, ..., అరబీ భాషలయందు పండితులు ... గొప్ప ప్రవక్తలను నియమించిరి.

నిజాము ప్రభువుగారి పుత్రులు ... నవాబు మీర్ హిమాయత్ అలీఖాను అజంజాహ బహద్దూర్ (యువరాజు) క్రీ.శ. ౧౯౦౭ నందు జన్మించిరి. యువరాజుయొక్క సోదరులగు

మేజర్ జనరల్ నవాబు మీర్ షుజాఅత్ అలీఖాన్ మొఅజంజాహ బహద్దూర్ గారు క్రీ.శ. ౧౯౦౭ (నవంబరు) నందు జన్మించిరి. వీరిద్దరు ౧౯౩౧ నందు వీరల వివాహము నైస్ పట్టణమందు జరిగెను. యువరాజుకు "ప్రిన్స్ ఆఫ్ బెరారు" ... మూడు సంవత్సరముల క్రిందట (౧౯౩౪ ఫసలి)నందు పుత్రుడు కలిగెను. వీరు నవాబు మీర్ బరకతలీ ఖాన్ ముకర్రంజాహ బహద్దూర్.

రాష్ట్ర వైశాల్యము

నైజాం రాష్ట్రపు వైశాల్యము ౮౨,౬౯౮ చదరపు మైళ్లు. తెలంగాణా (ఆంధ్ర ప్రాంతము) వైశాల్యము ౪౧,౫౪౧ చ.మై. మరియు మహారాష్ట్ర ప్రాంతము ౪౧,౧౫౭ మైళ్లు. ఈ రాష్ట్రమున కుత్తరమున తూర్పు ఖాందేశు, బీరారు, మధ్య పరగణాలును, తూర్పున గోదావరి, వరదా నదులును, దక్షిణమున కృష్ణా తుంగభద్రా నదులును పశ్చిమమున షోలాపూరము, ధార్వాడు, అహ్మదునగరు జిల్లాలుగలవు.

రాష్ట్రము, తత్వమునుబట్టి, రెండు భాగములుగా గలదు. ఆంధ్రభాషను వ్యవహరించువారు నివసించుభాగము తెలంగాణాయనియు (తిలింగ), మహారాష్ట్ర భాష వాడబడు ప్రాంతము మరాఠ్వాడయనియు వ్యవహరించ బడుచున్నది.

భాషా ప్రయుక్త విభజనను వదలి ప్రభుత్వ విభజన ప్రకారము చూచినచో నిజాం రాష్ట్రము నాలుగు సూబాలుగను ౧౬ జిల్లాలుగాను విభాగింప బడినది. మొత్తము జిల్లాలందు వరంగల్లు (ఓరుగల్లు) జిల్లా గొప్పది. ఈ ... ప్రాంతము ఆంధ్ర సామ్రాజ్యమునకు ... యుండెనని ఈ ప్రదేశపు ప్రాముఖ్యత తెలియగలదు.

ప్రభుత్వ విధానము

రాష్ట్ర ప్రభుత్వము ప్రధాన మంత్రి ద్వారా నెరవేరుచుండెడిది. ప్రభువుగారు రాజ్యాధికారము వహించి నప్పటినుండి సుమారు పది, పదునొకండు సంవత్సరములు మహారాజా సర్ కృష్ణప్రసాదు గారు ప్రధానామాత్యులుగా నుండిరి. తదనంతరము సాలార్‌జంగు ౩ వ గారు ప్రధానామాత్యులైరి. క్రీ. శ. ౧౯౧౪ నందు అనగా యూరోపు మహా సంగ్రామ సమయమున సాలార్‌జంగు తన పదవికి రాజీనామా నొసంగిరి. అప్పుడు పరిస్థితులను గమనించి ప్రభువుగారు స్వయముగా ప్రధానమంత్రి లేక ... పరిపాలనా విధానమును సాగించిరి.

ప్రభువుగా రొసంగించిన సహాయమునకు జార్జి(అయిదవ) సార్వభౌముడు ౧౯౧౮ నందు **హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్** యను బిరుదమును ప్రసాదించిరి.

మాంటుఫోర్డు సంస్కరణలు

బ్రిటిషిండియాయందు సంస్కరణములు ప్రవేశ పెట్టబడుటకు బ్రిటిషు ప్రభుత్వము వారు ఐరోపా సంగ్రామానంతరము నొక చట్టమును ప్రవేశపెట్టిరి. అట్టి సందర్భమున ఈరాష్ట్రీ ప్రభుత్వ విధానమందు మార్పులు చేయుటకు తగిన సమయము ఆసన్నమగుట వలన ౧౯౧౯ నందు నొకమాత్ర ప్రభుత్వ విధానమము లులోనికి తేబడెను. ఆ సందర్భమున మ.ఘ.వ. ప్రభువుగారిట్లు నుడివిరి.—

కాలములోని మార్పు, ఆధునిక జీవితములోని చిక్కులు, భారత దేశపు రాజనీతిలో గలిగిన మార్పు, నా రాష్ట్రీమందును, వెలుపలనుగల వ్యవహారము మెండగు కారణములచే, నాకు స్వయముగా పరిపాలించుట మిక్కిలి భారముగా

వ్యయస్థానమునకు చార్టరు

సైన్యము


[illegible] సైన్యము ౧౯౧౪ [illegible] సంగ్రామము నందు బ్రిటిషు ప్రభుత్వము వారి ప్రశంసను పాల్గొని పొగడ్తల గాంచెను. అందువలన ౧౯౨౦ - ౨౧ లో సైనికుల భృత్యులు హెచ్చింపబడెను. మరియు సైన్యశాఖయందు ఎన్నియో మార్పులు గావింపబడెను.

పోలీసు

సైన్యశాఖయందేగాక మన ప్రభువుగారు పోలీసు శాఖలందును మార్పుల గావించిరి. ప్రస్తుతము నగరపోలీసు శాఖయును, జిల్లాపోలీసు శాఖయును పలు సంస్కరణములతో దినదినాభివృద్ధిగాంచుచున్నవి. ప్రథమసంస్కరణములు ౧౯౨౦ నందు గావింపబడెను.

ఇతర శాఖలు

భూవ్యాపాయ శాఖ, ఆబ్కారీ శాఖలందు క్రమేణసంస్కరణములుజరు



బరారుయువరాజు

శాఖయు [illegible] పెండ్లలో సూచింపబడిన మొత్తమునే వ్యయపరచునట్లు విధించును. [illegible] రాష్ట్రీ యార్థికాభివృద్ధి ౧౯౨[illegible] పిదపనే యభివృద్ధి చెందజొచ్చెను.

జ్ఞానజ్యోతి

భారతదేశము ఇతర దేశములకన్న విద్యయందు వెనుకబడియున్న సంగతి సకల లోకమునకు తెలిసినదే. అయినను కొంతవరకు రాష్ట్రీమునందు విద్యా శాఖపై బహుళ ధనము వ్యయపరచబడుచున్నది.

"ప్రస్తుత విధానమందలి సహాయలోపములు కాని, దాని దుష్ఫలితములుకాని లేని విశ్వవిద్యాలయ మొకటి మనకు కావలసియున్నది........అది ప్రజల యొక్క ముఖ్యమైన యవసరములను జాతీయ లక్షణములను గుర్తింపవలెను" అని సెలవిచ్చుచు ప్రభువుగారికి ప్రభుత్వ పక్షమున నొక విజ్ఞాపన ఉస్మానియా విశ్వవిద్యాలయ స్థాపనకుగాను పంపబడెను. ౧౯౧౮నందు (౧౩౩౬ హిజ్రీ) నందు విశ్వవిద్యాలయము స్థాపింపబడెను.

నిర్బంధ ప్రారంభవిద్యను రాష్ట్రీమునందు ప్రవేశ పెట్టుటకు ప్రస్తుతము ప్రభుత్వము వారాలోచించు చున్నారు. త్వరలో మహబూబు నగరమునందు నిర్బంధ ప్రారంభవిద్య ప్రవేశపెట్టు సూచనలు గలవు.



నవాబు మొయిను ద్దౌలా [illegible]

నున్నది........ఎంత మేజారిటీయైనను ప్రభుత్వాధికారము ఒక్కని మాత్రమే ఇవ్వబడుటకంటె నొక యాలోచనా సంఘము (కౌన్సిలు)న కివ్వబడుటయే శ్రేయస్కరమనుట అనుభవైక వేద్యము. అట్టి శ్రేయమును, నాప్రజాక్షేమమునే యభిలషించుట నాకు సహజము. ఈ యభిప్రాయమును కలిగియే, ఒక అధ్యక్షుడు యెనుగురు మంత్రులు, ఒక అనధికారమంత్రి (without portfolio) గల నొక కార్యకారిణీ సంఘమును నెలకొల్పుటకై నేనే ప్రచురింపబడిన నొక ఫర్మానాద్వారా ఆజ్ఞాపించి యున్నాను."

సంస్కరణతోబాటు నైజాము [illegible] నరించిన మరొకసంస్కరణము [illegible] స్థాపన. న్యాయ పరిపాలన [illegible] ంచుటకుగాను స్వతంత్ర

గుచు నేయున్నవి. వ్యవసాయ వాణిజ్య [illegible] శాఖలు నెలకొల్ప బడుటయేగాక ఈశాఖలు ప్రజోపకారకములగు పెక్కు ఉద్యమములను లేవనెత్తెను. ప్రజలకు ముఖ్యముగా కృషీకులకు ఈ శాఖలవలన పలుయ సహాయము చేయబడుచున్నది. ఆబ్కారీశాఖ, వైద్యశాఖలును మన ప్రభువుగారి హయాములోనే వృద్ధి గాంచగలిగెను.

ఆర్థిక శాఖ

ఈశాఖ సర్ అక్బరు హైదరీగారి యాజమాన్యమున గొప్ప యభివృద్ధి పొందెను. వీరు ఈ శాఖ మంత్రులుగా నున్న సమయముననే శాఖవారి ధన వ్యయపద్ధతి యేర్పడెను. ఈపద్ధతి ప్రతి



నవాబు బసాలత్ జా బహాదురు

ముగింపు

ఇక్కడ మన రాష్ట్రీమందు ప్రయాణారహాదారి సౌకర్యములు, తపాల టెలిఫోను సౌకర్యములు, యెనగూర్చబడినవి. వేయేల, త్వరలో ఇదివరకు లేని నూతన సంస్కరణములు రాష్ట్రీములో సత్వరమున ప్రవేశపెట్టబడు సూచనలు గలవని తెలుపుటనంతో షావహము.

నన్నయభట్టు మహాభారతము నాంధ్రీకరించెనా?

ఆచార్య రాయప్రోలు సుబ్బారావు

బహుశః పీఠికలింగము పంతులుగారే ఈ విషయమును మొట్ట మొదట ఉద్యమించి యుందురు. గతానుగతికముగా తరువాత సూత్ర ప్రాయమైనది. పలువురు చరిత్రకారులు, విమర్శకులు దీనిని సిద్ధాంతముగాఁగొని ఉత్తరోత్తర వ్యాఖ్యానములు సాగించిరి, సాగించు చున్నారు. కాన ఈ సూత్రమునకు ఆధారధేయములు విచారించుట అప్రస్తుతము కాదనుకొందును.

నన్నయభట్టు తన గ్రంథముఖమున నను ఘటించిన ప్రస్తావనలో నేమున్నదో మున్ముందు పరిశీలింతము.

తొలుదొలుత మంగళశ్లోకములో శ్రేయోవాంఛను దెలిపెను. తరువాత "సకల భువన రత్న ప్రభువు" లైన త్రిమూర్తులను వారి అర్ధాంగులను స్తుతించెను. వెంటనే తన కృతిపతియైన రాజరాజ నరేంద్రుని పేర్కొనెను, రాజవర్ణనమున, ఆతని స్వభావ స్వరూప దిక్ప్రదర్శనము జరిపెను. అనంతరము అభిజనమైన వేంగీదేశమును, దేశావతంసమని నాయకమణివంటి రాజమహేంద్ర పురము అభివర్ణించెను. రాజరాజ నరేంద్రుని నిండోలగమును చిత్రించెను. అపైన తన యాహ్వానమును, భారతర చనా ప్రసంగమును తెలిపెను. రాజనరేంద్రుని కొలువులో రాజకీయ ప్రసక్తి గల దండనాథాది అధికారు లున్నారు. కాని వారికంటె వైయాకరణులు, పౌరాణికులు, మహాకవులు, తార్కికులు, ఇంకను విద్వజ్జనులు అధికము గాఁగాన్పించు చున్నారు. ఈవర్ణనమువలన గలుగు శతాబ్దినాటి వేంగీ సభ్యతయు, గోదావరీ మండల విద్యావికాసమును మనము గుర్తింపనగును. నన్నయ భట్టారకుని స్వీయ చరిత్రను 3 శాఖలుగా విభాగింపవచ్చును.

౧. వంశాదికము.

౨. అనుష్ఠాన విద్యా విజ్ఞానములు.

3. శీలాదికము.

ఇందు ప్రథమ శ్రేణిక్రింద

౧. ఆపస్తంబ సూత్రుఁడు.

౨. ముద్గల గోత్ర జాతుఁడు.

3. రాజ నరేంద్రుని కుల బ్రాహ్మణుఁడు.

రెండవ శ్రేణిక్రింద

౧. నిత్య జప హోమ తత్పరుఁడు.

౨. సంహితాభ్యాసుఁడు.

3. నానాపురాణ విజ్ఞాన నిరతుఁడు

౪. విపుల శబ్ద శాసనుఁడు.

౫. ఉభయ భాషా కావ్య రచనాభిశోభితుఁడు.

మూడవ శ్రేణిక్రింద

౧. విశుద్ధ చరిత్రుఁడు.

౨. సత్య వచస్వి,

3. లోకజ్ఞుఁడు,

౪. ప్రతిభాభి యోగ్యుఁడు,

౫. బృహస్పతి వంటి మతి కలవాఁడు.

ఇందు విచారణీయములు లేక పోలేదు. నన్నయ తల్లి దండ్రుల పేరు చెప్పుకొనలేదు. పైగా తన "కుల బ్రాహ్మణుఁడు" అని చెప్పెను. ఈ పదమే భిన్నాభి ప్రాయములకు ఎడ మిచ్చినది. జరిగిన చర్చయంతయు ఇచట అనవసరము. కాని నన్నయ బ్రాహ్మణత్వమున శంకింప నవకాశము కానరాదు. బ్రాహ్మణులు సామాన్యముగా నిత్య సంధ్యా వంద నానంతరము తమ నామాదికము నుచ్చరింతురు. అప్పుడు గోత్ర ప్రవరను, ఆత్మీయ నామమును మాత్రమే యుచ్చరింతురు. ఇది సనాతనాచారము. "తమ తల్లి దండ్రుల పేరు సంకీర్తించరు. ఈ సంప్రదాయమును దృష్టి యందుంచు కొన్నచో పూర్వశంకకు ఆకర మండదు.

బ్రాహ్మణ ప్రభావము స్థిరపడుటయేగాక విస్తరిల్లుచున్న కాలము అది. జైన బౌద్ధములు అడుగంటినవి. వేదాధ్యయనము అతిశయించినది. పురాణప్రీతి పెరిగినది. సంస్కృత భాషా శిక్షణము వ్యాపించినది. ఇట్లు ఆర్యప్రభ వెలుగుచున్న కాలములో దేశభాషా, వ్యవసాయము "అనార్య జుష్టము"గా దోచుటలో వింతలేదు కదా! అందు బ్రాహ్మణ పండితుల కిది విపరీతముగాఁ గానవచ్చినది. ఏలయన భారత గర్భమందు భగవద్గీతాదు లున్నవి. అవి దేశభాషలలోనికి వచ్చిన అత్యావిర్భ్యముస్థలవమగునను విశ్వాసము, రెండవది తెలుగులు అప్పటికి అనిబద్ధ వ్యాకరణములుగా నున్నవి. శబ్దచ్యుతికి ప్రాయశ్చిత్తము లంగీకరించిన బ్రాహ్మణులకు శాసనమే లేని భాషా శబ్దజాలమును ఛందోబద్ధము గావించు టెట్లు? వేయి సంవత్సరముల తరువాత నున్న మన కిప్పుడిదియంతయు "బుద్ధి జాడ్య జనితోన్మాదము"గా స్ఫురించును, కాని నన్నయ భట్టారకునికి పూర్వమందున్న భాషాస్థితిని లిపిక్రమమును పరిశీలించినప్పుడు మనకీ ప్రతిఘటనకు హేతువులు పొడకట్ట గలవు: అయితే! పండితకోటిలో గూడ కొందరు దూరదర్శులు లేకపోలేదు. జైన బౌద్ధ మతములు అచిరకాలమున అపార వ్యాప్తి నొందుటకుఁ గారణము లేమని యోచించిరి. సనాతనమైన వైదికమతము ఎందువలన హాని యొద్ధతికి తలవాల్చెనని చర్చించిరి. సంఘము సముద్రమువంటిది. ధర్మము అందులోని నావవంటిది. నావ యెంత ఉత్తమమైనదైనను, నావికులెంత నిపుణులైనను అపరిచిత జలములలో యాత్ర సురక్షితము కాదని తెలిసికొనిరి. ఎన్ని యుగాలు సాగినా సంస్కృతము శిష్ట భాషగానే నిలిచిపోయినది. అట్లు నిలువ పెట్టినారు కూడా! కావున దేశభాషా సముద్రములు సుపరిచితములు కావలెనని భావించిరి.

రెండవది రాజాజ్ఞ. ప్రతిదిన పరిపాలనాభారము రాజుది. ప్రజా కష్ట నిష్ఠురములను సవరించవలసిన బాధ్యత అతనిది. అంతే కాదు, సంఘ వికాసమున కాధారములగు విద్యా బుద్ధులను, నాగరక నడవడులను దిద్దవలసిన శిక్షకుఁడతఁడు; కాని రాజునకు బ్రాహ్మణులు మేధస్సువంటివారు. వారినిక్కూడగట్టుకొనక ఏకార్యమును కొనసాగదు. ఏ సంస్కారమును సాంగము కాదు. అందువలన రాజ నరేంద్రుఁడు విద్వన్మండలమును త్రిప్పవలసి వచ్చెను. ఈపనికి నన్నయ భట్టారకునికంటె సమరు లెవరుందురు? అతఁడు అనురక్తుఁడు, తన కుల బ్రాహ్మణుఁడు కూడా! ఉద్యమించినది అత్యుర రమ్యమైన కార్యము. అందుకు వలసిన సామగ్రియంతయు నన్నయ భట్టారకునికిఁగలదు. విపుల శబ్దశాసనుఁడనగా వ్యాకరణ శాస్త్ర పారంగతుడని చెప్ప నక్కరలేదు. ఉభయ భాషలయందును కావ్యరచన సలుపగలవాడు. పైగా, లోకజ్ఞానమును, ప్రతిభయును పూర్ణముగాఁ గలవు. అందుచే భట్టారకు నాహ్వానించెను. తన మనోభీష్టము నెఱిగించెను. రాజ నరేంద్రుఁడు సామాన్య ప్రభువు కాఁడు. పురాణములు వినెను. ధర్మార్థ సంబంధములగు శాస్త్రములనెఱుగును. ఉదాత్తములును రసాన్వితములు నగు కావ్య నాటకములను చూచెను. కాని తనకు పూజ్యములైన ఈశ్వర వాచక వేదములయందే బుద్ధి నిలిపెను; కాని అతని వంశమునఁ బ్రసిద్ధులైన పాండవోత్తముల చరిత్రయందు మాత్రము రక్తి తగ్గినది కాదు. దానిని తెలుగులో వికసింపఁజేయవలెనని సంకల్పము. రాజరాజ నరేంద్రుని వాక్యములివి.

క॥ జననుత కృష్ణ ద్వైపా
యన ముని వృషభాభిహిత
మహా భారత బ
ద్ధ నిరూపితార్థ మేర్పడఁ
దెనుఁగున రచియింపు మధిక
ధీయుక్తి మెయిన్.

సంస్కృత మహాభారతమునందు బద్ధమై యున్న నిరూపితార్థము (ఏర్పడ) తేటయగునట్లు తెనుఁగుభాషలో రచియింపుమని దీని యర్థము. నిరూపితార్థ మనుటచే సంస్కృత భారతమును, అనుశ్లోకముగాఁగాని యథాపదముగాఁ గాని తెనుఁగులో ననువదింపుమను అర్థము సుసంగతము కాదు. రాజాజ్ఞలోనే నిరూపితార్థ గ్రహణ దృష్టితో మూలమునకు సంకోచ వ్యాకోచములు గల్పించవచ్చునను భావము ధ్వనించు చున్నది. బహుభాషలలో బహువిధముల విన నగుచున్న భారతము పరమార్థ ప్రద మను తన ఆత్మ వృత్తిని వివరించెను. అనగా మహాభారతము ౧౧వ శతాబ్దికి వెనుకనే బహుభాషలలో నవతరించినదని స్ఫురణ. ఈ బహుభాషలను గుర్తించుట సులభముగా నగపడుటలేదు. ఏలయన హిందీ మహారాష్ట్రీ వంగభాషలయందు భారతానువాదము ౧౧వ శతాబ్దము తరువాత జరిగెను. ద్రావిడ భాషలలో కన్నడమందు మాత్రము విక్రమార్జున విజయమను పేరితో భారతకథ ఛందోబద్ధ మయ్యెను. అయితే భాష కన్నడమయినా రచించిన మహాకవి పంపఁడు ఆంధ్రుఁడే. పంప మహాకవికి గూడ వేంగీమండలమె జన్మభూమి. పండితవంశము. తల్లి దేశమును మాతృభాషను త్యజించి మైసూరు మూలలకు వలసపోయెను. అచట కన్నడమును నుద్ధరించెను. ఛందోబాంధవ యోగ్యముగా ఆ భాషను దిద్దెను. అతఁడు తీవ్రమయిన జైన మతస్థుఁడు మొట్టమొదట ఆదిపురాణమను జైనాచార్య చరితావళిని రచించెను. పిదప భారతము ననువదించెను. కాని విక్రమార్జున విజయము సంస్కృత భారతమునండి ప్రధానాంశములలో నే భేదము నున్నది. ద్రౌపది పాండవుల కందఱకును భార్య కాదు. అర్జునునికి మాత్రమే ధర్మపత్ని. భారత కథకు అర్జునుఁడే నాయకుఁడు సుయోధన యుధిష్ఠిరులు కారు. సుభద్రార్జున పట్టాభిషేకముతో కథ కంచికిపోవును. కథానాయకుఁడైన అర్జునునకును తన రాజయిన అరికేసరికిని నరప భూపాలీయాదులలో వలె అభేద మభివర్ణింపఁ బడెను. ఈ పంపమహాకవి కాలం కన్నడ భారతమును బ్రాసెను. ఈ కవి గూడ తన గ్రంథావతారికలో "బహుభాషల బహువిధముల" వరికలకే భారత కథావ్యాప్తి ఉండెనని సూచించెను. ఇక నీ బహుభాషలేవై యుండును? బహువిధముల ప్రవర్తిల్లినట్లు కానవచ్చుచునే యున్నది. బౌద్ధ జాతకాదులలో భారతకథ బహుముఖ దర్శనముతో నున్నది. జైనుల భారత విజ్ఞానమును పంపమహాకవి భారతి చెప్పిన దెలుగుదుము. ఆంధ్రుడును విద్యాంసుఁడును, ప్రతిభా భాసితుఁడును, మహాకవియునైన పంపఁడు కేవల వాఙ్మయ ధురంధరుఁడే కాక ఆనాటి కర్ణాటక రాజ్య చక్రమును గూడ త్రిప్పెను. చాళుక్యుఁడగు అరికేసరి రాజ్య పాలనమందు ప్రధానామాత్యుడుగానో దండనాథుడుగానో గూడ నుండెనని కర్ణాట చరిత్రకారులు విశ్వసించిరి. అతఁడు తన భారతమును ఒక సంవత్సరములో సమాప్తము చేసెను. అప్పటికి వయస్సు ౩౯ సంవత్సరములు నిండలేదట.

నే నీ విషయమును నిచట ప్రస్తావించుటకు కారణము కలదు. నన్నయ భట్టారకునకు పూర్వము అనేకాంధ్ర విద్వత్కుటుంబములు మాతృదేశమును మాతృభాషను పరిత్యజించి ప్రవాసము పోయిరని ఈ విషయము నిర్ధారణించు చున్నది. ఈ మరవస్థకు కారణము లేవియై యుండును? బలవత్తరములగు పరిస్థితులు లేక ఇట్టి ఘోరము వేయి సంవత్సరములకు వెనుక జరుగియుండదు కదా! ఆంధ్ర దేశమునందలి సంఘ సభ్యతా సంస్కృతులే అప్పటి ఈదుస్థితినాపమును తెచ్చియుండును. ఆంధ్ర దేశమందు సంస్కృత భాషావ్యాప్తి అధికముగా నుండెను. బ్రాహ్మణ మత విజృంభణమును బలపడియుండును. అందువలననే దేశభాషా వ్యవసాయమునకు తీవ్ర విరోధము అనివార్యమయ్యెను. ఈనిరోధమునే "భట్టారకుఁడు" భారత పురోరణములోఁ బోల్చెను. వాగనుశాసనుని వంటి సర్వతోముఖ మత్యుదారాచార్యుఁడు ఈ ఘోర రణంబునందు బ్రతిఘటించి నిలువగలిగెను. కాని పలువురు పండితులు కవులు బ్రాహ్మణ పండిత వైరుధ్యమునకు అగత్యప్రవాసమునో అజ్ఞాతవాసమునో చేసియుందురు. ఇట్టివారిలో పంప పొన్న మహాకవుల వంశాదులు ఇతర భాషాగర్భములో నిలిచియుండి యెఱుకపడినవి. ఎన్ని విస్మృత గహనము పాలైనవో ఆంధ్రభారతియే యెఱుగును. అయితే వేయి సంవత్సరముల నాటి ఈ దేశ చిత్రమునకు రెండవవైపు ఎట్లున్నదో చూతము. కన్నడ దేశస్థితి మనకు కావలసినది. క్రీస్తు శకమునకు ముందే జైనులు దక్షిణా పథమునకు వచ్చిరి. ఇచట కన్నడభాషను వారే ఆదియందు అభిమానించిరి, గ్రంథ రచనయందుఁ బ్రయోగించిరి సంస్కృత పరిచయముకూడ వారి వశమైయున్నట్లు తోచుచున్నది. వీరి కన్నడ భాషాకృషికి నిరోధము కలిగినట్లు కానరా

శైవ మత ప్రచారమునకుకూడ అడ్డుతగిలినట్లు లేదు. నిరాటంకముగా వారి యుద్యమము కన్నడమండలమున విస్తరించుటకు అన్నివిధముల సామర్థ్యముకలె యుండి యుండవలెను. అనగా బ్రాహ్మణ మత ప్రశస్తి పరిమితము గానో అభావముగానో యుండవలెను. కన్నడ దేశము లలో సంస్కృత వ్యాప్తికూడ అల్పము గానే సంభవించియుండును. ఏలయన దేశభాషా వ్యవహారమునకు అడియాలు ఊరిండే ప్రబల ప్రాతికూల్యములుగ నుపకరించినవనుట సమంజసము. ఆ౨మువలననే ఆంధ్ర దేశమందు బ్రాహ్మణుల దాడి కొనసాగించని శైవ ప్రవిష్టులు, సంస్కృత పండితులకు బ్రతిఘటింప బోపని దేశ భాషాకవీంద్రులును, కన్నడ రాజ్యమందు అభీష్టానుసారము ప్రవర్తించి, తమ నిసా ధారణ ప్రజ్ఞా ప్రతిభలను అన్యభాషలలో వైతము ప్రజ్వలింప జేయగలిగిరి. కావున నన్నయ భట్టారకునికిం బూర్వము విశిష్టమయిన ఆపార వాఙ్మయమునందు వరించినదనుటకేం లేదు దేశభాషా వ్యవహారమునకు తగిన పరిస్థితులు లేమిని పామరభుక్తమగు పాటల తెనుగులును మాత్రిప్రవాకొని రచనయుమాత్రమేయుండెనని యూహించుట యుచితము. కొ·గా, ఇతర, భారత రచనాపద్ధతినిగూర్చి కవి చాపల్యమతమే మా మాతము.

భట్టారకుని సంవిధానము

భారతమందలి నిరూపితార్థమును తెనుంగున రచియింపుమని రాజాజ్ఞ యందుకొని నన్నయ యిట్లు చెప్పెను.

> మక్కలను లెక్కపెట్టుట
> వేద శాస్త్రముల గట్టికట్టుట
> భారత మహాసముద్రమును ఈదుట
> బ్రహ్మకైనను సాధ్యముగునా?

వినను "నీ యభిమతంబునను, విద్వజ్జనంబుల యనుగ్రహంబునను జేసి, నాచేర్పు విధంబున నీకావ్యంబు రచియించెద." అని తన వైదగ్ధ్య విశ్వాసమును పరోక్షముగాం బ్రకటించెను. ఈ వాక్యమందు కావ్యశబ్దము ముఖ్యమైనది. ఏలయన మహాభారతము ఇతిహాసము. రామాయణము కావ్యము. ఇవి అన్వర్థములే కాక శాస్త్ర మర్యాదనుబట్టి ఇతిహాస కావ్య ములకున్నట్టి స్పుటమైన భేదముకూడకలదు. అకాలము నాడు పండితకోటి ఈ ఇతిహాస కావ్యభేదను ను దృఢముగా గుర్తించి పాటించుచుండిరని భావించుట హేతువిరుద్ధము కాబోదు. కావున భట్టారకుడు భారతమును తెనుంగున కావ్యముగా రచింతునని చెప్పినప్పుడు కావ్య ప్రయోజనమైన రసమునే లక్షించి, తదనుగుణముగా నిరూపితార్థమును సవరించుకొన సుద్దేశించి నాడని విశ్వసింతుము.

శ్రోత్ర పాచనము

నన్నయ ముమ్ముందు "గురుపద్యవిద్యకు పాద్యుడై" న మహర్షి వాల్మీకిని తలపునధరించెను. పిదప వ్యాసుని మహాపార గొలిచెను. తరు వాత "సత్ సభాంతరు" లను గొనియాడెను. కావ్యరచనకు దొడగిన కవి అదికవికి నమో వాకము చెప్పుట శ్రేయోదాయకము. తన్మూలకి మాతృక సంస్కృత మహాభారతము. ఆ మహా గ్రంథకర్తయగు వ్యాసుని ప్రసంతించుటయు సహజము. కాని సద్వత్సవుల ప్రశంస యేల చేయ వలసివచ్చెను. కేవల వినయ వాచకముగా పాటించెనా! మరియు పర్యాసుక్రమణికలో ·ష్టసభ ప్రశంసకలదు. విక్రమార్క పర్వ ముల కొక్కొక్క పద్యముచొప్పున తన్యోత్తము ముమ సూచించును గనుకపర్వములకు ౧౮ పద్య ములు కలవు. ౧౬, ౧౭, ౧౮ పర్వముల విష యములను మాత్రము ఒక వచనమునం దెలిపి, యూవద్భారత మాహాత్మ్యము నొక పద్యమున నుపసంహరించి ఈ ప్రస్తావన ముగించెను. పర్వ స్వరూపసూచకములగు ౧౮ పద్యములలో నా పద్య ములందును ఈపద్యల ప్రసక్తికలదు. రెండింటి విలుధ్యశేణి మతంబనియు, నమపతి సుకవున మాత్రమునియు వక్కాణించెను. ఈపద్యధోరణి పరిశీలించినప్పుడు ఆకాలమందేవో విద్వత్పరిషత్తులు సభలనాచేర సుప్రతిష్ఠితములై యుండె ననియు, అసభల అనురంజనాంగీకారములు పడసిన గాని కవులకీర్తి స్థిరపడునది కాదనియు ధ్వనించకపోదు. ఈసభలను దృష్టియందుంచు కొనియే బహుశః కవీంద్రులు ప్రసన్నకథాకథ దృష్టితోడాచి సంతసింతురనియు ఇతరులు అక్షరరమ్యతను గుర్తించియేని ఆదరింతురనియు నన్నయ అదేశించియుండును.

కావ్య మీమాంస

నన్నయ భట్టారకుడు మహాభారతము తెనుగు కావ్యముగా రచింతుననికదా తెలిపెను. ఆయన ౧౧వ శతాబ్దియందుండెను. అప్పటికి సంస్కృతభాషయందు జరిగిన సాహిత్యచర్చను ఇంచుక తెలిసికొనుట అవసరము. మమ్మటా చార్యులుకూడ ౧౧వ శతాబ్ది చరమార్థ మందుండెను. కావున కావ్యప్రకాశానుసారము నన్నయ నాటికి ప్రచారమునకు వచ్చియుండదు. గంధముద్రాది సాధనములులేని యేయు సంవత్స రములనాటి పరిస్థితులనుగదా మనము విచారిం చుచున్నాము. ఇక సాహిత్యచరిత్రముకూడ మన వారు వేదాదులతో ముడిపెట్టిరి. కాని వాల్మీ కిని ఆదికవియనియు రామాయణమును ఆదికా వ్యమనియు నంగీకరించుటలో భేదాభిప్రాయ ములు కానరావు, కావ్యరచన సాగినతరువాతనే కావ్యమీమాంస కొనసాగినదనుట సమంజ సము. అందువలన కావ్యాలాపాంశ్చ వర్జయేత్ అను నిషేధమాత్రము రామాయణమునకు నొక కటి వాఙ్మయ శిష్టుల దృష్టిచే మాపునదని భావించుకొందము. అనగా కావ్య శ్రవణమున కును, కావ్యరచనకును ఉండిన నిషేధమును వాల్మీకియే తొలగించెనని మనము విశ్వసించ వచ్చును. ఇక నన్నయ భట్టారకునకుం బూర్వముండిన సాహిత్య మీమాంసకు లెవరో వారి సిద్ధాంతము లెట్టివో సింహావలోకనము చేయుదము.

సాహిత్యాచార్యులు

భరతముని నాట్యశాస్త్రమే కావ్యమీమాం సకు ప్రధాన లక్షణమనకారణము పాపాననుని పలు వురు విద్వాంసుల విశ్వాసము. భరతాచార్యులు క్రీస్తు శకారంభమం దుండెనని కూడ బహు జనాభిప్రాయము. అనగా ఆంధ్ర రాజగు హాలుడు సప్తశతిని గ్రంథితముచేసిన కాలము, ప్రాస్తావికముగా పతంజలి మహాభాష్యము ప్రచారమునకు వచ్చిన దినములు. భరతా చార్యులు కావ్య విషయమును నాటకాంతర వ్యాఖ్యానముగా ప్రసంగించెననుట తెల్ల. "విభావానుభావ వ్యభిచారి సంయోగాత్ రస నిష్పత్తిః" అను వాక్యము భరతునిదే. దీనివలననే కావ్య మీమాంసయందు "రస" విచారణకుం బ్రథమాచార్యత్వము భరతమునికి దక్కినది. ఆచార్య భరతుని తరువాత భామహ దండి వామనులు గణనీయులు. వీరుగాక పలువురు సాహిత్య లాక్షణికులుకలరు; కొందరొక్కొక్క విశిష్టమార్గమునకు స్థాపకులవదగినవారిలో వీరు ఆధికారికులని సంప్రదాయము అంగీకరించినట్లు న్నది. వీరందరును క్రీస్తుశకము ౬ వ శతాబ్ది లోపలివారు. ఇందు భామహుడు అలంకార శాఖను దండి గుణరీతిని వామనుడు రీతి సర ణిని ప్రతిపాదించి కావ్యరచనయందు వాని ప్రాశస్త్యము నుపలక్షించి హేతు సహితముగా తెల్పిరి, సుబోధకముగా లక్ష్య సమన్విత ముచర్చి ఏకస్వరూపమునకు బ్రయత్నించిరి. తరువాత ఆనందవర్ధనుడు ధ్వనియను నవ్య సిద్ధాంతము నవలోకించి నిరూపించి, కావ్య మీమాంసకు మహత్తరమైన దర్శనముగా మార్చెను. ధ్వన్యాచార్యులు క్రీ.శ. ౮౫౦ లో నుండెను. భరతాచార్యుడు మొదలు వేయి సంవత్సరములు ప్రవర్తిల్లిన ఈ సాహిత్య శాస్త్ర మును మమ్మటాచార్యులు ౧౧వ శతాబ్ది చరమ దశయందు క్రోడీకరించెను. కావున నన్నయ భట్టారకునికి బూర్వమందున్న సాహిత్యాచా ర్యుల నిర్వచనములను తెలిసికొనుట అవస రము.

1. శబ్దార్థౌ సహితౌ కావ్యమ్.
2. ఇష్టార్థవ్యవచ్ఛిన్నా పదావళీ కావ్యమ్.
3. రీతిరాత్మా కావ్యస్య

సవిస్తరమైన కావ్యచర్చ కిచట తావీయరాదు. కాని కావ్యరచనా స్వరూపమును, దాని పర మాదర్శమును, తదుత్కర్షాపకర్షక హేతువు లను లాక్షణికులు చర్చించి తేల్చిన సారాంశ ము నిందు కొరకతకపని మాత్రము. శబ్దమునందు నాగర్థములను రెండు మూలతత్త్వ విభాగము లను అంగీకరించినట్లే శబ్దము నుమయిన కావ్యము నందును ద్వంద్వ విన్యాసమును ఒప్పికొనిరి. వానిని అంగాంగి వ్యవహారముతోనో శరీరాత్మ సంకేతముతోనో పరిభాషించిరి. కావ్యశరీరము యొక్క స్వరూపమును, కావ్యాత్మయొక్క స్వభావమును నిబంధించిన తరువాత శోభయను అనిర్వచనీయ మాధుర్యమును, పిదప గుణములు, అలంకారములు మున్నగు ఉపాదాన ఉత్కర్ష సామగ్రిని తర్కించిరి: ఈ గుణాలంకారముల లో అపకర్ష హేతువులుగా దోషములను గూర్చి చర్చించిరి. సూత్రముమీద స్ఫురించునదేమన భరతాచార్యుని రసనిష్పత్తి సూత్రమును ప్రత్యక్షముగా బ్రతిఘటింపక పోయినను భామహాదండి వామనులు కావ్యశరీర సౌష్ఠవ మును పరామర్శించినంత రసనిష్పత్తిని గూర్చి లోతయిన విచారణ సలిపినట్లు తోచదు. మరి యు దోషములమీద ఎక్కువ దృష్టి ప్రసరించి నది సహజమేగదా! ౬-౭ శతాబ్దముల నాటికి వాఙ్మయము చాల పెరిగినది. అదికాక భరతుని కాలమునకున్న వాఙ్మయము నాటకాగము లక్ష్య మును తత్పరమును. దండ్యాదుల నాటి వాఙ్మ యము మహాప్రౌఢ ముక్తకము లౌకికమును, తత్సామ్యమును. అందువలన నానువకవి రచనల యందు గుణదోష విచారణ సలుపుట సహజ మును సులభముకూడ నగును.

ఇతద్ధ్వని. అనందవర్ధనుడు తొమ్మిదవ శతాబ్ది చరమార్థమునందు ఈ సూత్రమును ప్రతిపాదించెను. కాని వెంటనే సాహిత్య లోకమునందు వ్యవహరించిన లాక్షణికులు ధ్వనిసిద్ధాంతమును విరోధించినట్లే కానవచ్చును. ఆనందవర్ధనునికి వెంటనే వచ్చిన లాక్షణికులలో ప్రతీహారేందురాజ, భట్టనాయక, ధనంజయ, ధని కులు సుప్రసిద్ధ లాక్షణికులు. ఇందుం బ్రతీహా రేందురాజు కావ్యాలంకార సారమునకు వ్యా ఖ్యాత. ౯౫౦ ప్రాంతమందుండెను, భామహో దుల అలంకారవాదము బాదరించి, ఆనందవర్ధ నుని ధ్వని సిద్ధాంతమును ఖండించెను. భట్ట నాయకుడు హృదయదర్పణమను వ్యాఖ్యాన కర్త. "దర్పణో హృదయ దర్పణాఖ్యః ధ్వనిధ్వంస గ్రంథోపి" యని ప్రసిద్ధము గా నెను. అయితే ఇతడు అలంకారకోటి గాక, రసప్రాధాన్య వాదులలో చేరును. రూపకర్తయగు ధనంజయుడు ధ్వనికారుని వ్యతిరేకుడే కాని అనుయాయుడు కాడు, మును, భట్టనాయకు త్రోవనే త్రొక్కి రసము నంగీకరించెను. ధ్వనిసూత్రమును ఖం డించెను. శబ్దనిష్టమయిన తాత్పర్యశక్తియం ధ్వని ఇమిడియున్నదని భావించెను. ఆనందవ ర్ధనుని ప్రధానసూత్రమును ఖండించుటయే కా కాంతము కావ్య ప్రయోజనార్థమైన రసవ కొదవనిగూడ వాదించెను. దశరూపకముల్లో ఈపద్యము వ్యాఖ్యను చూడుడు.

> నయత్ర దుఃఖమ్ నసుఖమ్ నచింతా
> నద్వేష రాగౌ నచ కాచిదిచ్ఛా
> రసస్తుశాంతః కథితో మునీంద్రైః
> సర్వేషు భావేషు శమప్రధానః

> ఇత్యేవం లక్షణః, తదాతస్యమోక్షావస్థా యామేవ, ఆత్మస్వరూపాపత్తిలక్షణా యామ్ ప్రాదుర్భావాత్ తస్యచ స్వరూపేణ అనిర్వచనీయతా, తథాహి శ్రుతిః, స ఏష నేతి నేతి ఇత్యన్యాపోహ రూపేణాహ, నచ తథా భూతస్యశాంత రసస్య సహృదయాః స్వాదయితారః సన్తి.

కావ్యమునందలి ప్రధాన లక్షణ్యమును నిరూపించుటలో ఈపంక్తులొక అపూర్వవ్యా యమ మాత్రమున్నందున ఇచట ఉల్లేఖించితిని. సుఖదుఃఖములను, రాగద్వేషములను తుదకు ఇచ్ఛయూలేని నిర్వికల్ప స్థ యం ద స్థాయిభావమైనశమమయుయను, పిదపశాంతిరసో దయముగునని తాత్పర్యము. ఇక కావ్యరసమో విభావానుభావ సంచారీ వ్యభిచార సంయోగము వలన నిష్పన్నమగును. ఉక్తములయిన రాగద్వే షాదులు విభావాదికములోనే చేరును: శాంతి రసమునందు వీనికి తావులేదు. కావున సహృ దయులు ఆస్వాదించుట కవకాశము లేదు. అందుచే శాంతరసమును కావ్యసిద్ధము అగు రసములలో చేర్చుటకు వీలులేదని ఖండన మునను విచారించవలసిన విషయమేమన, సహృ దయాస్వాదనకు అందని విషయోపపత్తి యెంత ఉదాత్తమయినదయినను కావ్యరసీయముగా నంగీకరింపని సాహిత్య దార్శనికు లున్నారని; అయితే దశరూపకము దృశ్యకావ్య పరామర్శ ప్రధానలక్షణముగా గలదని మరచిపోరాదు. ఇంతవరకును తెలిపినవిషయము ధ్వనిసిద్ధాంత ప్రతిపాదనము నన్నయకాలమునాటికి ఇంకను చర్చనీయాంశముగానే యున్నదని. ముద్రణాది సౌకర్యములు లేని వేయి సంవత్సరములకిం దట వివాదగ్రస్తమైయున్న గ్రంథప్రచారము అంత త్వరగా జరిగియుండదు. అందుచే నన్నయ కావ్యరచన, తద్విమర్శన విధాన ములను పరిశీలించునప్పుడు భామహదండి వామనాచార్యుల నిర్వచనముల నాధారముగా గ్రహింపవలెను. అనగా గుణాలంకార సిద్ధాంతముల రచనాపద్ధతుల మనుము [illegible] ప్రధాన సూత్రములుగా [illegible] వలెను.

నన్నయకు ప్రతిపక్షకోటి

నన్నయ వాగను శాసనము గాని, తెనుగు భారత రచన కాని విష్ణుకోధముగా జరుగ లేదని ఊహించుటకు ఆధారము లున్నవి. భట్టారకుని ఔపధ్యమును తిలకింపుము,

హాయుకి పాకశాసని

భారత ఘోర రణంబు సేరు నా రాయణు నట్లు తోనును

ధరామర వంశ విభూషణుండు నా రాయణభట్టు వాఙ్మయ

ధురంధరుడు [illegible] సహా ధ్యాయుడు నైన వాఁ డభిమ

తంబున తోడయి నిర్వహింపగన్.

[illegible] ప్రతిపదమును అర్థవిచారముచే [illegible] ...

౧. భారత భాగోతము [illegible] ... భారత రచనా [illegible] ... నన్నయకును [illegible] ... ప్రతిపక్షులు [illegible] ... నన్నయ [illegible] ... ఇంతేకాదు. [illegible] ... [illegible] ... తెనుగునందు భారత [illegible] ... [illegible] ... వేసిన [illegible] ... ఆశించెను?

హాయునకు నదింద్రులు

ప్రసన్నకథా కలితార్థ యుక్తిలో నారసి మేలునా, నిగుడు

లక్షర రమ్యతలో నాదరించన నా నారుచిగార్థసూక్తి నిధి

నన్నయభట్టు తెనుగున మహా భారత సంహితా రచన

బంధురుండయ్యె జగద్ధితంబుగన్.

[illegible] ... భారతమును తెనుగునందు [illegible] ... [illegible] ... [illegible] ... ఆంధ్ర దే శము [illegible] ...

[illegible] స్వతంత్రతలక్షణ కలదైన [illegible] పండిత రాజ (1620-1660) [illegible] "[illegible]" [illegible] ... మహాభారత [illegible] ... [illegible] ... [illegible] ... వ్యాయము.



గోదావరీ - విజయోత్సవ శ్రీవ

కవి

కవికొండల వేంకటరావు

రాజమండ్రి

దసరా తగ్గింపు ధరలు

సగానికి సగం తగ్గింపు—త్వరపడుడు

	అసలు	తగ్గింపు
1. [illegible]	0-8-0	0-4-0
2. [illegible]	1-0-0	0-8-0
3. [illegible]	0-8-0	0-4-0
4. [illegible]	0-8-0	0-4-0
5. [illegible]	0-6-0	0-3-0
6. [illegible]	0-4-0	0-2-0
7. [illegible]	0-4-0	0-2-0
8. కుమార [illegible]	0-4-0	0-2-0
9. [illegible]	0-4-0	0-2-0
	3-14-0	1-15-0

[illegible] ... రూ. 1-8-0 మాత్రమే.

[illegible] తపాలా [illegible].

వలసినవారు:—

కవికొండల వేంకటరావుగారు
బి. ఏ., బి.ఎల్.
రాజమండ్రి
అని వ్రాయ వలెను.

పాపాయి

బొడ్డుపాటి రాజా

చిన్ని గులాబి మొగ్గలకు చెల్వము
చేయు లిచ్చుచున్న మా
చిన్నికి కన్నె మోవి కొన చిందులు
ద్రొక్కెడి లేతనవ్వు పూ
దోన్నెల జారు తేనియల తోడ
నిమాపము [illegible] మొదండకన్
మన్ననల మున్న లేక మయినన్
నరిదే, పనిలేదు [illegible]!

*

ఆ చిటినవ్వు కోటి పరవాలకు
[illegible] మాకన్న జన్మలన్
నోచిన నోముఫలే కలిసి నో [illegible]
[illegible] ముద్దుగా
పూచిన [illegible] నును బుగ్గల
ముద్దులు నవ్వు [illegible]
[illegible] బలిపించెనే
[illegible]!

*

[illegible] మొత్తనైన [illegible], [illegible]
[illegible], మొం
[illegible], [illegible]
తొయ్యారము చాలు మా మన
మ్ము కరగి పోంగి పొర్లి వలపుం
జెను వాకలు గట్టు: చిట్టి బొ
ట్టికు చిరుచెమ్మటల్ పొడముచు
తడ ప్రౌఢిగ [illegible] చిత్రముల్.

*

కలికి నిగారపుం గలుకు [illegible]
కన్నులు నీలికా కళ
మ్ములు జడివింపు, కెంజపురు మోవి
మనో హర రాగ పాళికిం
[illegible] దర్పు, నున్నితపు చేతులు
[illegible] చిత్ర లక్ష్మి కిం
గులుకులు నూపు, మొత్తమునకుం
బళి పాప కళా స్వరూపమే!

*

చిటి మొద వంపులో సాగను సిగ్గుల
ముచ్చటు, గజ్జ ముద్దలం
గులుకున [illegible] వినువు గొల్పుచు
చేయు మా [illegible], ఆట గు
మ్మటమున కోటి [illegible] మచ్చులు
నూపు చలాకి మా సర
స్వతికిని సాటిరా తోడవు: నా దెసు
తేను కోనంగ వచ్చు బో!

*

ఆ [illegible] సనసిధి శ్రీ కియన్న
మాటయేగాదు, స్వర్గసామ్రాజ్యము నకు
గాని యూహింపబోము యీ కన్న బిడ్డ
వలపు తొణికేటి పాలపు నవ్వులకు దప్ప.

అయిదు నిమిషాలు

ఉమాదేవి బియస్. సి. (లఖ్నో)

"అంతే. అయిదు నిమిషాలే!" అడవి మృగం మల్లే వారిని బోనులో పెట్టారు. కాళ్లు చేతులు సంకెళ్లతో కట్టివేశారు. కదలటానికైన వీల్లేని స్థితిలో వుంచారు. యెందుకో? పారిపోతాడా? మనుష్యులని కొందు న్యాయమంటూ పాలించేఅధికారాలతో వూగుతూవున్న ప్రభుత్వాన్ని తింటాడా? ఎందుకువొచ్చింది యింత కర్కశత్వం? నా మొగుణ్ణి చూడాలంటే నాకు ఈ పోలీసు కాపలాయెందుకు? యినుప కడ్డీల్లోంచి పెండ్లాం మొగుణ్ణి మాయం చేయగల్గిందా? మరెందుకు? ఆ గొడవ అంతా అలా వుంచేయాలి. మనుష్యత్వం, దయా, ఆర్ద్ర హృదయం వున్నవారు ఆలోచించాలి.

* * * *

నా అదృష్టాన్ని నేను యేమనాలి? అదివ్య మూర్తి దర్శనంతో నా కాళ్లూ చేతులే గాదు; వొళ్లు అంతా హడలింది; వణికింది. ఎంత దురవస్థ! యెంత నిస్సహాయత్వం! అంతే. అయిదు నిమిషాల చూపే!! రెప్పవాల్చక చూస్తూ వుండేనే సమయం అయింది అనేశారు.

* * * *

నా కథ; నా స్థితి యెవరికి కావాలి? నావంటి వాళ్లు యేమైతే నేం? మావంటి మనుష్యులకి, దరిద్రులకి ఈ ప్రపంచంలో, ఈ "నాగరక యుగం"లో, తావు వుండేనా? మనుష్యులు మనుష్యులని చీమల్లాగా నలిపివేయటమే న్యాయంకదూ?

* * * *

ఆ విషయాలు జ్ఞాపకానికివస్తే గుండె అదరిపోతూవుంది. అస్త్రాల్లాగా హృదయాన్ని చించేస్తూవున్నాయి. మా గోలి వినేవాళ్లెవరు? ఎవరికి కావాలి? ప్రపంచాన్ని మరమ్మతు చేసేవాండ్లమని డంభాలు కొట్టేవాళ్లు అందరూ, మావంటివాళ్ల కష్ట నిష్ఠూరాలు మహాజాలితో వింటూవున్నట్లు నటించి వూరుకున్నా బావుండును. అంతటిలో ఆగివుండక మహా పరోపకారుల మాదిరి వింటూ "అమ్మా! అది అంతా నీ అదృష్టం. ఏంచేయగలవావు. దైవాన్ని నమ్ముకో. వాడు దరిచేరుస్తాడు, రక్షిస్తాడు" అంటారు. అయ్యో మావంటి దౌర్భాగ్యులకి, అభాగ్యులకి "దైవం" అనేవాడు వొకడు యెన్నడైన న్యాయంచేశాడా? మణిగే వాణ్ణి లేవదీశాడా? ఏ దేవాళ్లని వోదార్చాడా? అన్నంలేక అల్లాడేవాళ్లకి అన్నం పెట్టిన పాపానపోయాడా? వాడికి యెందుకీ ఘోష? వాడికి కావాలిసింది దేవలోకం, నందనవనం: అందమైన పెళ్ళాం. అంతే. మావంటి దరిద్రుల్తో వాడికి ఏం సంబంధం? ఉన్నాడు మావంటివారికి కులదేవత—మా దౌర్భాగ్యం. మీదైవం మీకు మాటలందిస్తె మాదేవత మాపై కురిపిస్తూ వుంటాడు కష్టాల కొనక్కలు. పెండ్లాన్ని నెత్తిని యెక్కించుకొని కీలు బొమ్మలాగా తైతక్కలాడ్తాడు మీదైవం. మావాడు స్వతంత్రుడు. దౌర్భాగ్యంతో పెంపొందే, దురదృష్టానికి ముద్దు బిడ్డలమైన మేము మీ దైవాన్ని యెందుకు పిలవాలి? మా ప్రత్యేక దైవం లేదూ మాకు? మావాణ్ణే పిలుస్తా. తప్పక వచ్చేస్తాడు సంకోచించక.

చెప్పవొద్దు, వొకసారి ధ్యానించా. వెంటనే ప్రత్యక్షం అయ్యాడు మహానుభావుడు. నిరుద్యోగుణ్ణి—అష్టదరిద్రాల్తో అరి తేరుతున్న వొక గ్రాజ్యుయేటుతో నా రెట్ట పట్టించాడు. మా గొడవగడుపుతూ యిద్దరం మరొకమారు అయిన్ని పిలువాలనుకొన్నాం మనుస్సుల్లో వొకరితో వొకరము అనుకొనక. యిద్దరి పిల్లలని వొళ్లోపడేశాడు. ఇప్పుడు యేమనాలి? నన్ను—నా బ్రతుకుని, నా అంతను మనక్కుండా యీడుస్తూవున్న నా పరమపాయాన్ని మనుష్యుణ్ణి చంపాడని నేరంమోపి—కావాలనే చంపాడట!—అమాంతం జేల్లో పెట్టేశారు. అంతే ఐతే మరీ బావుండేది. చావుకు చావు కావాల్సిందని వారికి వురిశిక్ష విధించారు. ఏముంది? పూర్తి అయింది. మరొకమారెందుకు మాదేవతను పిలువాలి? శ్రమ ఎందుకు ఇవ్వాలి?

దరిద్రమే అపరాధాలకి, నేరాలకి, తప్పులకి కారణం అని మీరూ, మీపెద్దలూ, న్యాయం కలిగించేవారూ, అన్యాయమని నిశ్చయించేవారూ నిర్ణయిస్తే దాన్ని పూరితీయండి, తగలెట్టండి; బుగ్గిచేయండి; కాకుంటే యే కుక్కలతోనో, నక్కలతోనో పీకించండి; వొప్పుకుంటా. కాని మావారిని యెందుకు, మీరు చంపాలి? వారు యేమనుష్యుణ్ణి కావాలని చంపలా. వారు హంతకులుకారు. వారికి హృదయం వుంది. కాని దరిద్రుల్లు. తప్పుయెరుగరు: అపరాధం చేయలేదు. చంపలేదు. కాని స్వయంగా మాతో ఆకలివలన చచ్చేవారు విపద్గ్రస్తులు. వారిని, అపవిత్ర హృదయులని పాపి అనకండి. కడుపుకు లేక కాలేవారు అనండి.

అయినా యేంచేశారువారు? ఏ ఘోర పాపం సలిపారు? యేమీలేదూ. యేముందీ! ఈ పాపిష్టిపొట్టకు, మాంసకూపానికి, ఈ దరిద్ర పరివారానికి, దిక్కు దారిలేని యీపతులకి కూటికని ప్రయత్నించారు. అంతే. మీ పెద్దల న్యాయం ఈ ప్రయత్నాన్ని "అపరాధం", "నేరం"అని అంది, వురిశిక్ష తప్పదు అంది—వారు చచ్చిశామానే. నేను మాత్రం వున్నది వున్నట్టు అనకమానను—నాకుయింకా అధైర్యం, అసాహసం వుంది—వారిని వురిదీయండి; ప్రాణాలు పీకేయండి. ఫరవాలేదు—నాకు ఆనందమే. వారుమాత్రం తప్పు చేసి యెరుగరు. పాపానికి మీమాదిరి వొడిగట్టలా. వొకసారిగాదు, వెయ్యిసార్లు అంటా, మరీ అంటా, అంటూవుంటా, వారు మాత్రం పాపిష్ఠులుగారు; హంతకులుగారు; దరిద్రులు. కడుపుమంటతో చచ్చేవారు. అభాగ్యులు. అయినా మీవొంటి మనుష్యులు, అంతే.

ఆకలితో వుండలేకపోయారు. యెంతకాలమని! కడుపుమంట చల్లార్పాలెనని కష్టం మొదలుపెట్టారు. దొంగతనాలు చేశారు; డాకాలుకొట్టారు; దోచారు. అన్నీ అనిపించారు యీ జానెడు పొట్టకు. మీ "నైతిక"దృష్టికి వారు అపరాధులు, పాపులు, దొంగలు, హంతకులు, యింకా యేమైన కల్పిస్తే అవికూడ. అయినా యేదీ వొకమారు నా హృదయంతో-అవును మనుష్య హృదయంతో—ఆలోచించండి—ప్రపంచంలో మీ "నీతి"అంతా మావంటి దరిద్రులకేనా తగలబడింది? మీకు అక్కరలా? వెంకటరావుధార పూల్లో వున్నవారి అందరికీ అప్పులు యిచ్చీ యిచ్చీ వంశపరంగా వారికి వున్న భూమీపుట్రాఅంతా మింగేస్తు వున్నాడు-అనేక మంది పసికూనలు ప్రాణాలు వదుల్తున్నారు వారికి మిత్తీలు కట్టలేక. ఇదంత పాపంగాదుగామాలి.

(౨)

నిన్న వొక వుత్తరం వచ్చింది--సర్కారువారు పంపారట. నా మొగుడు నాకు కలవాలెఅని, నన్ను చూడాలెఅని, నాతో మాటలాడాలెఅని వారితో కోరాడట--యిది తుదిచూపుగామాలుమ. యెల్లుండి వురిదీస్తారు. ప్రాణంతో వుండేఅప్పుడు కోరాలిసింది వురి యేముందీ? పిల్లలినిచూట్టం; ముద్దెట్టుకోటం; నన్ను చూట్టం నాతో మాట్లాట్టం..................... వొళ్లంతా కళ్లుచేసుకొని మావారిని చూచి ఆనందింతామని వెళ్లా—కొన ప్రాణాలతో శరీరాని ఆడిస్తు వున్న నా మొగణి శవాన్ని చూడాలని. యెవరిని దర్శింతామని వుత్సాహంతో వెళ్లానో, యెవరిని తనివితీర చూద్దామని ప్రయాణం సాగించానో నాకు తెలును, బాగా తెలుసు, నాపాలిటి మృత్యుదేవత తన చల్లని వొళ్లో లాలింతామని నిరీక్షిస్తూవుంది. వారికి వురితీశే తాళ్లు పేనేశారు; కట్టెబట్ట వారి ఖర్మానికి అప్పుడే సిద్ధంచేశారు—కా వారింకా బ్రతికే వున్నారుగా! మీరనకు, నారకు వున్నారుగదూ. యిది మహాచిత్రం.

అయినా యేదీ ఆలోచించండీ—మీ ప్రాణాలకి ప్రాణంగా వున్నవారిని కాలం కొస్త కాకేయాలని కనిపెట్టుకో వుంది. మీరు చూట్టానికి వెళ్తారు. యిప్పుడు మీరు చూసే వారి పీనిగే మీకు అప్పగిస్తారు రేపు. వారి ప్రాణాలు పీకబడి వుంటాయి. నేను మీ న్యాయాన్ని నిందించను; ధర్మాన్ని యేమనను; శాసనాన్ని అంతకూ అనను, కాని నావంటి మనుష్యుల్ని, హృదయంలో మానవత్వం కలవారిని, "యేదీ అనండి. వొకమారు అనండి: అంతేచాలు. విని సంతోషిస్తా" న్యాయం మూకం అని; శత్రువుఅని, పక్షపాతిఅని, గుడ్డిది అని. వొడి జారినవారిని పరీక్షిస్తుంది అని దానికి లేకున్నా మీకుందిగా నావంటి హృదయం. అనరు? వొకమారుఅంటె చాలు, నోరకైనా అనేయండి. వింటా! చెవులార విని తృప్తిపడతా!

చెప్పవొద్దు; నేను బయలుదేరా. నా "నా" త్వాన్ని వదిలేశి. వొకమారు అలా వారి పవిత్రమైన పాదాలపై పడిపోవాలెఅని, ప్రేమపార్తి పోయే ఆవొళ్లో తలయిమిడ్చి మనసార యేడ్వాలెఅని నిశ్చయించా. ఇంతే-"కాదు. వారు నాకై కాచుకొని వుంటారుకదూ! నన్ను మరువరు కదూ! మీ యవ్వనాన్ని రగులుకొలిపి, మండించిన యీ అభాగినే కదూ! మీ అందమైన జీవితాన్ని విషప్రాయంగా పరిణమింపజేసింది కూడా యిదే! అంతా క్షమించాలి. పూర్తిగా మరచిపోవాలి. పీడు మీ కుర్రవాడు. ముద్దెట్టుకోండీ! వొకమారు అలా పితృప్రేమ పవిత్ర

జలంతో యీ సౌందర్యమూర్తికి అభిషేకం చేయరూ? యీ కండ్లతో చూచి ఆనందిస్తా, మీ వంశానికి పీడేమిగిలింది యిక?'' లేలు వైపు కొర్లు వచుస్తూ వున్నాయి. నోళ్ళనుండి నా నా భొలుఅన్ని తిలకిస్తూ వున్నట్టువుండిన తిలకం. ''అమ్మా యెక్కడికి వెళ్లటం?'' అడిగాడు. యేం చెప్పాలి? యేమవాలి? చెప్పలేదుపోని అని పూరక వుంటాడా?''నాన్నన్ని చూట్టానికి నా తిలకం. విన్న ముద్దెట్టుకోవాలని తీసుక వచ్చున్నారు.

పట్టరాని సంతోసంతో ''నాన్న యింతవరకు నా దెగ్గరికి యెందుకురాలా? నేను నాన్నతో బొమ్మలు కావాలంటూ; పైస కావాలంటూ; లేదంటే గోలపెట్టా. నుకే యేమి యివ్వా. నా నాన్న, దానికేం? నుకెకి యెందుకివ్వాలి?'' నా హృదయం పగిలిపోయింది. ముక్కలై పోయింది. అయ్యో కార్మాగ్యుడా! నీ నాన్న నీ కిహ వుండడని తెలియదు గామాలి. నిమిషాలు లెక్కెట్టు వున్నారు. ''తిలకం. యిహ నువకు అన్నీ వస్తాయి. ఫరవాలేదు.''

కొంగు లాగేస్తు అన్నాడు ''యెప్పుడు వొస్తాడునాన్న? నాకెంట రమ్మనిఅంటా. లాక్కెస్తా. వదలా. అమ్మాయి నన్ను అప వద్దు. యేం? నాన్న నాకు చిన్న బైస్కోలు యిస్తాడు రామునికి వున్నట్టు. అమ్మాయి చూశావా వాడువన్ను బైస్కోలు తాకనివ్వ డే! చెడిపోతుంది అని గోలపెట్టాడు. తాకితేనే చెడిపోతుందా? పోకిరి. నా బైస్కోలును వాణ్ణి ముట్టనివ్వ. బావుండదూ! నాన్న నాకు యిప్పిస్తాడుగదూ నీవు చెప్పాలి. నుకిని తాకవద్దంటా. అది నాపలుక పగిలేశింది. వొద్దంటే కొడుతుంది. ఇదంతా నాన్నకు చెప్పేస్తా.''

(౩)

జేలరుఅన్నాడు ''తీసికెళ్లు''

వొహానసాయి తన వెంబడించు మన్నాడు నన్నూ నా పిల్లవాణ్ణి. లోపలికి వెళ్తూవుంటే రెండువేపులా గదులే! బలమైన నీకుల్లో, కోల్లోట బంధింపబడి యున్నారు ఆ పరమ పితామహుని సృష్టి నైపుణ్యాలు, వుత్తమ కళా మూర్తులు—మనుష్యులు. వొహరు, యిద్దరు, ముగ్గురు, నలుగురు, కొదు వందలు, వేలు. ఈ ప్రపంచంలో ఆభాగిని నేను వొహతె నేగాను—వేలువున్నారు; లక్షలు వున్నారు నావంటి వారలు

వొహ చీకటికొట్టుకు యెదురుగా నిలబడమని అన్నాడు సిపాయి. నిలిచాం. తిలకం భయంతో నాకొళ్లల్లో దాక్కున్నాడు. వడుకుతున్నాడు. వొళ్లంతా ముదిరేస్తువున్నాడు.

సిపాయీ పిల్చాడు ''ప్రకాశం.''

నేను నాలుగువేపుల దిగాలుపడి చూచా. యిది వురి తీశెయిల్లు. జీవించి వుండాల్సిన నిం సాలు లెక్కెస్తు వున్నారు అందరూ అక్కడ. ఆ కొంపకే నాలుకవుంటేనా ప్రపంచంలో వొహకొత్త సాహిత్యం పుట్టి తీరాల్సిందే! యిదివరకు వున్న సాహిత్యాలు అన్ని వుండి పోవాల్సిందే దీనిముందర. ఆ మహాకొంపకు పెట్టిన యిటుకలన్నీ యీ హాహా కారాలతోనే తగులుబడ్డాయి. వాముకు పెట్టిన నిప్పు నా మశానికే!! ఈ ప్రదేశాన యెంత కన్నీరు యినికిందో!అదంతా కూడితేప్రపంచంలోవున్న నాగరకతాభిమానుల్లో సహం మునిగిపోతారు సందేహంలేక! మృత్యుదేవతకు యీ గృహాలు క్రీడా రంగాలు. పవలుఅనక, రాత్రిఅనక హాయిగా విధి విరామంలేక నగ్నంగా నాట్యమాడుతూ వుంటూవుండి. అయ్యో! కొట్లల్లోంచి

అరుణంకారం మోగుతూనే వుంది. వొహా ఆస్తిపంజరం, అలిసి, హతాశతో సహించచ్చినమూర్తి నాకిట్లో ప్రత్యక్షమయ్యాడు. అంధకూపంలో మునిగి దరిగానక తన్నుకొంటూవున్న ఆ ప్రకాశం—నా అంధకార జీవితంలో అస్తమింపనున్న ప్రకాశం—ఆ తిలకం ప్రకాశం, యేమీ తెలియక ప్రపంచం అంటే ఆరోగ్యము యంగా వుండి నా వొళ్ళో అతుక్కున్న నా చిట్టి ప్రకాశం—..............

సిపాయి వచ్చా, నా స్థితి చూస్తూ అన్నాడు ''అయిదు నిమిషాలు యిచ్చారు. మాట్లాడుకొండి. ఆలస్యం వొద్దు.''

దూరంగా వచ్చి నిలుచుమని అన్నాడు. వారికి నేను యేమైనా యిస్తానని, అందిస్తానని భయం గామాలి. నింపాదిగా చూచా. మొహమంతా వెంట్రుకల్లో వుంది. అంతటా వాల్లు వున్నయి ఆ తెలవెంట్రుకలు, పెరిగిన గడ్డం; మీసాలు కండ్లు లొంతలు పడ్డాయి. యీడ్చుకపోయాయి. శరీరమంతా యెండిన కట్టెలాగు అయింది. ''తిలకం! నాన్నను చూడమ్మా.'' అన్నాను. భయంతో వణుకుతూ చిం గుల్లోంచి తొంగిచూశాడు. నేను కిందపడి కాళ్లకు మొక్కా. చీకట్లో ఆదివ్యమూర్తి నిశ్చలంగా నిలబడివుంది.

భక్తికి మెచ్చిన దేవత అన్నాడు ''సరే. మంచిది. యేదీ వొహమారు నా మల్లె బాబును ముద్దెట్టుకో—చూస్తా. దైవం నీకు ధైర్యం యియ్యనీ! మల్లీ...జ...న్మం...లో...యి...ద్దు...రం...క...లు...సు...కొం...దాం..''

సిపాయి కళ్లెర్రచేసి అన్నాడు ''అయిపోయింది సమయం. వీల్లేదు. వెళ్ళాలి.''

రెడ్డిసామ్రాజ్య వర్ధంతి సంచిక


అంధ్రేతిహాస పరిశోధక మండలి, రాజమహేంద్రవరము, వ్యవస్థాపకు లిట్లు వ్రాయుచున్నారు.

ఇతీవరలో చాళుక్య- కళింగ. కాకతీయ రాజ్య వర్ధంతులును జరిపి, వారల చరిత్రమును సంచికలుగా మండలివారు ప్రకటించిన సంగతి సువిదితము. ఇపుడు వారు రాబోవు డిసెంబరు నెలలో రెడ్డి సామ్రాజ్య వర్ధంతిని జరిపి రెడ్డి సంచికను ప్రకటింపబోవుచున్నారు. ఇందుకు రెడ్డి సంఘమువారును, చారిత్రిక పరిశోధకులును, ఉదారులును, ధనికుల సహాయమును, మండలివారు కోరుచున్నారు. వ్యాసములును, 'వడ్డాది అప్పారావు బి.ఎ.బి.,ఎల్. రెడ్డిసంచికా సంపాదకులు, రాజమహేంద్రవరము' పేర పంపవచ్చును.

గ్రామ పునర్నిర్మాణము

* కోదాటి వేంకటేశ్వరరావు *

దేశచరిత్ర పఠించినచో, మన భారత దేశము, పూర్వము నుండియు ''నావిష్ణుఃపృథివీపతిః'' యను న్యాయమున, వ్యక్తిగత మనోరథములకొస్పదమగు రాజాలపాలన కధీనమై, ఆంగ్లేయుల పరిపాలనా పర్యవసానమున, పాశ్చాత్య విజ్ఞాన ప్రసారణచే నూతనభావము అంకురించి ''ప్రజాపరిపాలనా దర్శము'' దేశీయుల మనఃఫలకమందు చిత్రింపబడినది. నిరంకుశ పరిపాలనవలనగలుగు దుష్ఫలితములకు ప్రస్తుత భారతదేశపరిస్థితులే నిదర్శనములు. పన్నుల భారముచే రైతులును, నిరుద్యోగ సమస్యచే విద్యాధికులును, వివిధ వాణిజ్య సుంకములచే వ్యాపారులును, పీడింపబడి దిక్కుతోచని వారైనను, కట్టుటకు బట్టయైనను లేక నల్లాడుచున్నారు. ఇట్టి నికృష్టస్థితినుండి విమోచన గలుగుటకు దేశీయులెందరో తమ సర్వస్వము త్యాగమొనరించి ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వము స్థాపించుటకై ప్రయత్నమొనర్చుచున్నారు. కాని స్వార్థపరాయణులగు విదేశ ప్రభుత్వాధికారులు, నామమాత్రావశిష్టమగు బాధ్యతాయుత ప్రభుత్వము, రాష్ట్రీయ పరిపాల నాంతర్యాభిమగు ఫెడరేషన్ మొదలగు నూతనవిధానములను కల్పించి, దేశీయులానవ్వు అందోళనా ఫలితముగ, ప్రజలను తృప్తిపఱుప సమకట్టియున్నారు. ఇట్టితటి భారత దేశ స్వాతంత్ర్యారాధకుండగు మహాత్మాగాంధి దేశీయపరిస్థితుల సింహావలోకన మొనర్చి, శాంతియుత మార్గమగు ''గ్రామ పునరుద్ధరణ'' తత్వము నుపదేశించుచున్నాడు ''గ్రామములకు పొండు'' అని విద్యావంతులను పురికొల్పుచున్నాడు. ఈ సూత్రరాజమే మన భావ్యభివృద్ధికి అదర్శనీయమైన శరణ్యము.



జూబిలి హాల్

గ్రామము

శీర్షకుటీరములు గలిగి, కృషి జీవనాధారముగల, ప్రకృతి వైభవమును జూఱగొని యానందించు అమాయిక ప్రజలచే నలరారునదే గ్రామము.

మనదేశము, ఆర్థిక, సైతిక, రాజకీయముగ నభివృద్ధి చెందవలయునన్న మన దృక్పథము మూలకందములగు గ్రామములపై బఱపి, గ్రామ పునరుద్ధరణ కావశ్యకమగు సమస్యలు కార్యరంగమున బ్రవేశ పెట్టవలయును. విద్యాధికులు గ్రామజీవన మాధారముజేసికొని జన సామాన్యమును నూతనోద్యమ తత్వములను గ్రహించునట్లు జేయవలయును. కేవల విషయచర్చచే తృప్తి జెందక, అనుభవైక విషయముల సమన్వయింపజేసి గ్రామీయులకు తమునద్యమములం దభివివేశము గలిగించి గ్రామసౌభాగ్యము పెంపొందు భావ ముదయింప జేయవలయును. ఇట్టి ప్రచారమున గ్రామీయులందు నూతన సంచలనము గలిగి, అవశ్యనీయమగు సమస్యలచే సమిష్టివికాసము సామరస్యము, శాంతియు నెలకొనును. ఇట్టిసమస్యలలో ముఖ్యమైనవి.

విద్యా ప్రచారము

గ్రామీయుల యజ్ఞానము బారదోలుటకు విద్యాసమస్య ముఖ్యమైనది. మన ప్రభుత్వము వారు జనసంఖ్యనుబట్టి కొన్నికొన్ని గ్రామము లందు పాఠశాలలను స్థాపించి యున్నారు. కాని రైతుల ఆర్థికపరిస్థితి చక్కగా లేమిచే తమబాలురను విద్యాభ్యాసమున కంపుటలేదు. విద్యావంతులు గ్రామములలో బ్రవేశించి రైతులనుప్రోత్సాహపఱచి తమబిడ్డలను పాఠశాలలకు బంప యత్నించవలయును.

రాత్రిపాఠశాలల నెలకొల్పి, ఉపయోగకరమగు విషయములను ప్రబో

భించవలయును. నయును చెప్పినవారు యున్నా దశ తొలగించుటకు హరికథలు ఉపన్యాసములు, ప్రదర్శనములద్వారా ప్రయత్నించవలయును. ప్రతిగ్రామములో జనసంఖ్య ననుసరించి చిన్న పుస్తక భాండాగారములనుస్థాపించి వార్తాపత్రికలద్వారా లోకజ్ఞాన మభివృద్ధి చేయవలయును.

సహకారోద్యమము

సహకారభావము గ్రామీయులకు నూతనము గాకున్నను ఈయుద్యమము మనదేశమునకు క్రొత్తగా పరిణమించినది. రైతులు ఋణభారముచే క్రుంగకుండ, సమిష్టిబాధ్యతచే ఉత్పత్తి చేయువారు, కొనుగోలువారి మధ్య అపోహలు గలిగించెడి స్వార్థపరులు మధ్యవర్తుల దౌర్జన్యము


ములు ప్రచారము జరుగుచున్నవి. కాని రైతుల యా ... ములు గమనింపబడుట లేదు. వ్యవసాయకులీ ప్రదర్శనశాలలను, ... దర్శనశాలలుగా నెంచురే కాని, తమకృషి కుపయోగకరమగు విషయములని భావించరు. రైతు ఆర్థికపరిస్థితి ననుసరించి, అనుభవపూర్వకముగా లాభించు నూతన పరికరముల నుపయోగించు విధానముచే ప్రచారము చేయవలయును.

సినిమా, మాజిక్‌లాంతరులద్వారా, ఇతర దేశముల వ్యవసాయ పద్ధతులను ప్రబోధించవలయును. మంచి యెరువులు ప్రోగుజేయుట, మంచివిత్తనముల సంపాదించుట, పశు పోషకత్వము, కీటకబాధ నివృత్తిజేయు విధానము

వలయును, యెచటికి పంపవలయునో తెలుపు మార్కెటింగు ఆఫీసర్లద్వారా ప్రబోధము జరుపవలయును. దానివలన మార్కెటింగు రహస్యములు సుబోధకములై యెట్టిమోసము లేకుండ పదార్థముల నుపయోగించి రైతు ఆర్థిక సంపద నభివృద్ధిజేయుటకు సదవకాశము లభించగలదు. మన ప్రభుత్వము మార్కెటింగు ఆఫీసరులను నిర్ణయించినది. కాని రైతు అందుబాటులో నున్నటుల గానుపించదు.

గృహపరిశ్రమలు

“సాధుజీవనము, ఉన్నత భావము” యను ఆదర్శ జీవిత విధానమున కవసరములగు నుపపత్తులన్నియు గ్రామమందే లభించుచున్నవి. ఇతరదేశముల సహాయములేకుండ, గ్రామీయు



ఉస్మానియా హాస్పిటల్

సహాయసూత్ర ప్రదమనదగు గ్రామజీవనము విశ్వాసవంతము కాగలదు.

పంచాయితీ సంఘము

గ్రామీయులలో పరస్పరవివాదము గలిగినేని, వైషమ్యములను, ఆక్రోశములను పెంచుకొనక, గ్రామమందలి పెద్ద మనుష్యులలో, వివాదగ్రస్త విషయములను జెప్పుకొని న్యాయముగా, శాంతముగా పరిష్కరించుకొనుటయే ఉత్తమమార్గము. ఈపద్ధతి యిప్పుడుకూడ నచ్చటచ్చట అవలంబింపబడుచున్నది. కాని సరియైన కట్టుబాటుల కఠినముగాక వివాదము పరిష్కరించు పెద్దమనుష్యుల గౌరవము నశించుచున్నది. పంచాయితీద్వారా పరిష్కరించు విధాన గౌరవ మంతరించుటచే గ్రామస్థులు కోర్టుఫీర్యాదులవలన, ద్రవ్యమును వెచ్చించుచున్నారు. వైషమ్యములవలన పరస్పరానురాగ విదూరులై అశాంతిగా జీవనము గడపుచున్నారు.

కోర్టులు, సాక్షుల ద్వారా విషయమును తెలిసికొన్న దానికన్న గ్రామములో నుండు పెద్దమనుష్యులకు, పార్టీల స్వభావములు తెలిసియుండుటయేగాక వివాదగ్రస్త విషయ స్వభావముగూడ తెలిసియుండును. దీనివలన న్యాయరీతిగా విషయము పరిష్కరింపవీలగును. మన సివిల్ చట్టములోగూడ సాలసీ తీర్పునకు ఉచితస్థాన మిచ్చియున్నారు. ఇట్టి తీర్పులు ప్రవేశపెట్టు విధానము చర్యను గురించి, చట్టములో నొక ప్రత్యేక ప్రకరణముగలదు, తమ కష్టార్జిత ద్రవ్యమును, నిర్హేతుకముగా వ్యయింపకుండ, గ్రామ పంచాయితీల నెలకొల్పి సరియగు కట్టుబాటులచే నడిపినచో వివాదగ్రస్త విషయములు చక్కగా, న్యాయముతో పరిష్కరింపబడి, అనవసర కలహములచే శాంతి గోల్పోయిన, గ్రామసమిష్టి జీవనము పెంపొందుటకు అవకాశము లభించగలదు.

ఆరోగ్యము

ప్రస్తుతగ్రామములు, మురికికాల్వలచే, పెంటదిబ్బలచే, చూచుటకసహ్యముగ, నివసించుటకనారోగ్యముగానున్నవి. ఈకారణమువలన విషూచి, కలరా మొదలగు విషజాడ్యములు ప్రవేశించి అశేష జనమారణమునకు హేతువగుచున్నది. మనప్రభుత్వము ఆరోగ్యశాఖను స్థాపించి గ్రామములఆపరిశుభ్రతతొలగించి, ఆరోగ్యవిధానముల బోధించుటకు, అనారోగ్యపరిస్థితులనుండి రక్షణజేయుటకు ప్రయత్నించుచున్నది. కాని సరియైన తృప్తికరమార్గ మవలంబింపబడుటలేదు. సినిమా, మాజిక్‌లాంతరులద్వారా, ఆరోగ్యమనసేమో, వారి ఉల్లాసజీవనము; వారి బలసంపద. ఉత్సాహశక్తి రైతులకవ్వయింప జేయవలయును. అనారోగ్యారిష్టములు మాపించవలయును, శిశుసంరక్షణ, ఘటిల్లెడు విధానము బోధించవలయును.

మత్తుపదార్థ నిరోధము

మనరాష్ట్రమునందు, నిషాకృషిశాచము విరివిగా వ్యాపించియున్నది. కూలీలు మొదలు సంఘమునందలి పెద్దలీదురభ్యాసములకు లోలురైయున్నారు. అనేకకుటుంబములు దీనిచేనశించినవి. నశించుచున్నవి. ఈ మత్తుపదార్థములు సేవించుటవలన గలుగు దుష్ఫలితములు తెలిసియుండియు, అభ్యాసదాస్యమునకు లోలురై విడువక సేవించుచున్నారు. 'కృషికులు, తామనుదినము జేయుకష్టమునుండి విశ్రాంతినొందుటకు, కల్లు; సారాయి మొదలగు పదార్థములు సేవించు టత్యవసరమని యభిప్రాయము. కాని నైతికముగను, శారీరకముగను నష్టదాయకము

నుండి విముక్తినిజేసి రైతు “పరపతిని” గాపాడు క్షేమంకరమార్గ మిది యొకటియైయున్నది. బ్రిటిషు ఇండియాయందీ యుద్యమము కొన్నికొన్ని ప్రాంతములందు చక్కగా నభివృద్ధిజెందుచున్నది, కాని మనరాష్ట్రమునందీ యుద్యమతత్త్వము విరివిగా గ్రామీయులకు, సుబోధకరమగునటుల, ప్రచారము జేయు విధానము ప్రవేశపెట్టబడలేదు. పెట్టినను స్వార్థపరుల హస్తగతమై ఉద్యమగౌరవము క్రమేణ నశించుచున్నది.

ఇట్టి సంఘములయందు విద్యావంతులు జేరి సక్రమపద్ధతులపై నడిపినచో ఉద్యమతత్త్వము గ్రామీయులకు బోధపడగలదు.

వ్యవసాయము

మనదేశములో నూటికి తొంబదిమంది వృత్తి వ్యవసాయమై యున్నది నిజాము రాష్ట్రమున వ్యవసాయకృషి కేవల పురాతనపద్ధతుల ననుసరించి నడుపబడుచున్నది. ప్రస్తుత కాలమున ప్రకృతిశాస్త్ర పరిజ్ఞానముచే వ్యవసాయానుకూలమగు నూతనపరికరములు కనిపెట్టబడినవి. కాని మనదేశీయుల దృక్పథము వానియందు ప్రసరించియుండలేదు. రైతులదృష్టి నాకర్షించుటకు, అచ్చటచ్చట వ్యవసాయ ప్రదర్శనశాలలు ప్రభుత్వపక్షమున స్థాపింపబడి డిమాన్‌స్ట్రేటరుల ద్వారా వ్యవసాయోపకరములగు నూతనవిషయ

మొదలగు ముఖ్యవిషయములను గ్రామీయులయందు ప్రచార మొనరించు టత్యావశ్యకము.

మనదేశములో సమిష్టి వ్యవసాయపద్ధతి నవలంబింపబడుటలేదు. ఒకరైతునకు భిన్న భిన్న ప్రదేశములలో ఖండఖండములుగా సేద్యభూమియుండుటచే, భూసంరక్షణ ఫల సాయ రక్షణ తగువిధముగా గాకనష్టపడుచున్నాడు. వీలునననుసరించి, భూముల మార్పుకొనుపద్ధతి ప్రవేశపెట్టబడవలయును. బీదరైతునకుతగులాభము చేకూరగలదు.

ఉద్యానకృషి, గోసంరక్షణ, పాలును వెన్నను సిద్ధము చేయు డైరీ ఫారము మొదలగు నూతనవిషయములు రైతుల దృష్టి నాకర్షించవలసియున్నది. విద్యావిహీనతచే, తానుజేయు కృషి, ఆచార దాస్యముగా జేయును కాని, లాభాలాభములు గమనించి,చేయుటలేదు. వ్యవసాయకుల నిట్టి ప్రాచీనపద్ధతులనుండి మరల్చి దేశమునకు, గ్రామమునకు అనుకూలమగు నవీన సాధనములు, ఆర్థికలోపము గలుగకుండ.విద్యావంతులు విధిగా ప్రయత్నించుట కర్తవ్యమై యున్నది.

మార్కెటింగు

రైతునకు ముడి పదార్థముల పండించుటయె తెలియునుగాని వాణిజ్య రహస్యములు తెలియవు. ముడిపదార్థము లెటుల నుపయోగించ

లు తమకవసరములగు పదార్థముల నుత్పత్తి జేయుచున్నారు.వడ్ల, కంసలి, కుమ్మరి,చాకల సాలె మొదలైనవారు తమవృత్తులచే గ్రామీయులకు తగుసహాయము చేయుచున్నారు.కాని వారి కర్హమైన గౌరవము, ప్రోత్సాహము నవకాశము లభించుటలేదు. ఏవృత్తియందున్నను వారివారి కుచితస్థానమిచ్చుట మనవిధియై యున్నది. యంత్రనిర్మాణమన నేమో తెలియని పూర్వకాలమున, దేవాలయములు, దుర్గములు, భవనములు, తటాకములు నిర్మింపబడి వాని కళాకౌశల ప్రాశస్త్యము విదేశీయులచే పొగడ్తగాంచినవి. అట్టి ప్రాచీనపద్ధతుల ప్రతిభ, యంత్రవస్తు సముదాయపు పోటీచే, పోషించు కర్తలు లేమి, నశించినది. ప్రస్తుతముకూడ వస్త్ర నేతయందద్భుతముగా పనిచేయుసాలీలు, నిర్మాణ స్వాతంత్ర్యమున్నచో నాశ్చర్య చకితులుగా జేయు శిల్పులు, నిర్జీవపదార్థమునందు చైతన్యము నుత్పత్తిజేయు సమర్థతగల కళావంతు లచ్చటచ్చట గ్రామములయందు పనిలేమి, జీవచ్ఛవ ము ల వ లె అ స్వా ర స్య జీ వ న ము గడపుచున్నారు. తమకు పండిన ప్రత్తితో, రాటముద్వారా నూలు తీయు నభ్యాస మడుగంటలేదు. ఈయుదమున విద్యావంతులు, గ్రామములయందు ప్రవేశించి, మూలలయందున్న వారిని తగుప్రోత్సాహ మొనర్చినచో, వారియందణగియున్న ప్రతిభ బహిర్గతమై స్వయం

పదార్థ సేవనముకన్న, టీ, కాఫీ, మొదలైనవిరసా యనము సేవనచే విశ్రాంతి బడయవచ్చును. మన ము ప్రభుత్వమువారు మద్రాసు శిక్షణమున్ప్రవే శపెట్టి నిషారసుప్రచారముపయోగకర మైన మార్గ ముల ప్రకటించి యున్నారు. హైదరాబాదునందు మద్యపాన నిరోధక సంఘ ము స్థాపింపబడి, ప్రభుత్వ సహాయము పొందు చున్నది. ఇటీవల సోషల్ సర్వీసు సంఘ మొక [illegible] ప్రకటింపబడినది. విద్యావంతులిట్టి మార్గములనుండి గ్రామీయులను తొలగించు టకు ప్రయత్నము చేయుట కర్తవ్యమై యున్నది.

మతసామరస్యము

మనదేశమున భిన్నభిన్న మతములు వ్యాప్తము చెందియున్నవి. వానివాని గ్రామస్థాన [illegible] ఆచారములు, మతప్రచారకుల యాదేశాను సారము భిన్నభిన్నరీతుల ప్రచారమున్నవి. [illegible]

ఇతరములు

ఈవిషయములేగాక మరి యనేక విషయములు గ్రామోద్ధరణ కార్యక్రమములుగా నున్నవి. కా ని ముఖ్యమైన విషయములిందుదహరింప బడి యున్నవి. గ్రామపరిపాలనా విధానమునందు ఎన్నికలద్వారా మున్సిపలు మెంబర్లను యేర్పర చి మున్సిపలుబోర్డుద్వారా ఆరోగ్య, విద్యావి షయ పరిపాలనలేకాక ఇతరము [illegible] కలదు. [illegible] అత్తిహార్యముల ప్రణాళికలు [illegible] సంపాదనము గలుగలేదు. మనప్రభుత్వముకూడ గ్రామీయులకిట్టి అధికారములు వసంగించుటకై శక్తివేదని [illegible] ఇటీవల హైదరాబాదున కే నిట్టి స్వాతంత్ర్య [illegible] ప్రభుత్వమువారి మునిసిపల్ స్వా తంత్ర్యము [illegible] విద్యావంతులు [illegible] గ్రామీ యులకు [illegible]

ముగింపు

[illegible]

ఆని నివాసయోగ్యముగ గ్రామపరిస్థితి నల్పం చియున్నారు. అప్పుడప్పుడనగ సహకారాభా వ్యమునని, ఐక్యము, ఆరోగ్యభాగ్యము, ఎవరి కెక్కవారుచేయు, స్వపరాయుమన కొఖాలమును తీరనది, క్షామము, విజ్ఞానములేసిన విద్యాభ్యా యని సమన్వయించినచో మనవూర్వుల యొక్క జీవితవిధానము, గ్రామ పునర్నిర్మాణము నద బిమెడియున్నదని తెలియుచున్నది

సర్వమానవ సౌభ్రాతృత్వ మహాశింపు, గ్రామీయులు తమస్వప్నమందు జీవనము సోం పాయి, నిష్కామై, జీవ భాగమచే గ్రుం గియున్నారు. [illegible] గ్రామపీడ్య [illegible] ఆవలాయ కలగు గ్రామీయుల [illegible] [illegible] మహాభాగ్యము [illegible] యుదురని ప్రార్థించు చున్నాను.



మహిళా మహా విద్యాలయంలో
బూర్గుల అనంతలక్ష్మీదేవిగారు

కుళ్ళు ప్రపంచం

—కొప్పరపు కృష్ణారావు

కుళ్ళు ప్రపంచపు
కపట మనుష్యులు
స్వార్థులు, క్రూరులు
నరసత హీనులు:
ప్రణయ జీవనుల
సుఖ సౌభాగ్యాలను
చూచి భరించని
చీదర జీవులు:
నీచులు, హీనులు
నిజం సుమీ,
నిజం, నిజం
ముమ్మాటికి నిజం.

*

వలదీ జీవం
వలదీ లోకం
వలదీ నాగరం
వలదీ దాస్యం
[illegible], [illegible]
స్వేహం వలదూ:
స్వార్థులు, [illegible]
స్మృతి వలదూ?
వలదీ లోకం
వలదీ జీవం
వలదు, వలదు
ముమ్మాటికి వలదు.

*

ప్రేమ జీవనము
చూచి భరించని
కుళ్ళు ప్రపంచపు
కటిక దరిద్రాలు,
[illegible] [illegible]
సోకి [illegible],
అప్పుడు నాకూ
సుఖం సుమీ.
సుఖం, సుఖం.
ముమ్మాటికి సుఖం.

సాంఘి కాష్టకము!

—రేమిడిచర్ల వేంకటకృష్ణారావు

•

౧. జాతి భేదములన్ని
నమసి పోవాలి
అందరము గలవాలి
అంటు మాయాలి.

౨. నీతి విద్యను స్త్రీలు
నేర్చుకోవాలి
ఔన్నత్య మొందాలి
యశము వడయాలి.

౩. బాల్య పరిణయములను
వదలి వేయాలి
ఆరోగ్య మొందాలి
హాయి నొందాలి.

౪. ఘోషాను విడనాడు
కో తలంచాలి
వరదాల నత్తాలి
బాగు కలగాలి.

౫. స్త్రీలకును స్వాతంత్ర్య
తేజ మొసగాలి
ముందంజ వేయాలి
ముదము సూపాలి.

౬. మాతృభాషను ప్రజలు
మమత నేర్వాలి
అభిమాన ముంచాలి
అదియె పలుకాలి.

౭. భారతీయుల పేరు
వసుధ నిలపాలి
కోర్కెలను పొందాలి
కులుకు చుండాలి.

౮. ముల్లోకములు శాంతి
మూర్తి గొలపాలి
అల్లరులు మానాలి
చల్లగుండాలి.



కావ్యాళి

—కె. వి. నందూరి

నీకేమి కొరత?

కవుల గానంబులకు నేమి ఖడ్గధాటి
కొక్కపోయిననాటితో మోసమయ్యె
ప్రబల సామ్రాజ్యమేలిన భరతమాత
కాత్మ రక్షణ కేని లేదాయుధంబు.
యువకు లున్నారుగా తల్లి కొదలినగల
పరుల కర్పించి కూటికై పద్దు వ్రాయ!
సైన్య మున్నది దేశ దాస్యంబు మాన్ప
జరుగు యత్నంబులకు నెల్ల స్వస్తి చెప్ప!
పెద్ద లున్నారు బుద్ధులు మొద్దువార
దాస్య బంధాలు తెగునని తల్లడిల్ల!
భరతమాతరో నీకేమి కొరత గలదు?

కాంక్ష

స్వర్గ సౌఖ్యముల వాంఛింపను నే
ఘోర నరకమన భయంబు నొందను
నిత్యము నాదగు జన్మభూమిపై
ప్రేమయున్న చాలు
లోకములోని యితర జాతులును
స్వేచ్ఛాగతి నేరీతి నుండిరో
ఆ రీతిగ నేనుండ గోరుట
అదియొక దోషంబె?
గరిళము, ఖడ్గము, కఠిన వరకషాలు
ఉరికంబంబులు, మర ఫిరంగులును
చంపజాలునే యువకులలో గల
స్వాతంత్ర్యా కాంక్ష?

● త్రిపుటి ●

ఆచార్య రాయప్రోలు సుబ్బారావు

*

సృష్టి సుందరమైన
ఈ దేహ దేవళం
బందమై యమలమై
యమృతమై యలరార;
కర్మ చక్రము త్రిప్ప
గల ఈ మనోయంత్ర
మధ్యాన పడవిలో
అల్లాడి తెగకుండ
పరమాణు వయిన ఈ
బలవ దాత్మజ్యోతి
ఆనంద మయవీధి
కరుగు మార్గము జూవ
సాహసోదయశక్తి సాధింపరా!
ప్రభు కలా తంత్రంబు భావింపరా!
ఉత్సాహ యోగంబు నూహింపరా!

* * * *

రెడ్డియుగము:

సంస్కృత సాహిత్య కళలు

మల్లంపల్లి సోమశేఖర శర్మ

ఆంధ్రుల చారిత్రమున రెడ్డియుగ మొక విస్మరణీయమయినదిగ్వ్యూహము. ఆంధ్ర సంస్కృతి పరిణామ వికాసముల కీ యుగము రెడ్డియుగము ఒక నూతన పథము నను దారితీసి, ఒక క్రొత్త శకమునకు ఆరంభకాలమై తనరారుచున్నది. దానిని రెడ్డియుగ మనుటకంటెను దక్షిణ హిందూదేశమున ఆంధ్రులు ప్రాధాన్యమును వహించి నడుములుకట్టి పదకముపన్ని సాధించిన హిందూవిజయ యుగమనుట ఎక్కువ సముంజసము. మహమ్మదీ యాధికార తమోనిద్రాముద్రితమయిన దక్షిణాపథమును తట్టి మేలుకొలిపి జాగ్రదవస్థకు గొనివచ్చినవా రాంధ్రులు. ఆంధ్రులు పూనికవహించి స్వాతంత్ర్య సంపాదన ప్రయత్నములు చేసినపిదపనే దక్షిణాపథమును బంధించియుంచిన మహమ్మదీయ అధికారపాశములు పెటిలు, పెటిల్లుమని విరిగిముక్కలయి పోయినవి. తమపదకము పారి ఫలించి వారి ప్రయత్నములు కోటలలో పాగావేయుటతో ఆంధ్రజాతి చంద్రోదయమునకు పాలసంద్రమువలె పొంగిపోయినది. దాని యానందము త్రుళ్లితూగాడి వెల్లికలు కట్టినది. ఆంధ్రుల యా మానసికానందము రూపాంతరమును పొంది ముఖ్యముగ లలితకళలుగ జాలువారినది. ఈకారణమున హిందూ రాజ్యపునస్సంస్థాపనమును గాంచిన రెడ్డియుగమునకు సంగీతసాహిత్యకళల పునరుజ్జీవనమును గాంచగల భాగ్యముకూడ చేపడినది.

నిర్మాణవాస్తు, చిత్రకళలు తక్క మిగిలిన కళలన్నియు రెడ్డి మన్నీల యాదర ప్రాపకముల నభివృద్ధిగాంచినవి. ప్రాచీనకాలమున దేవాలయములు సాధారణముగ చిత్రకళా భవనములుగ గూడ వాసికెక్కినవి. ప్రస్తుతము సౌకర్యార్థము దేవహర్మ్యవాస్తువునే ఆరెండు కళలను దెలుపుట కుపయోగించినను అంత ప్రమాదము లేదు. ప్రాచీనకాలమున హిందూ జాతీయ జీవనమున ప్రధానస్థానము నాక్రమించి ప్రధాన పాత్రమును వినిపించిన దేవ హర్మ్య వాస్తువునకు రెడ్డిరాట్కులజు లెట్టి ప్రోత్సాహము నొసంగిరో, దాని నెంతవరకు పోషించిరో మనకు దెలియరాదు. రెడ్డిరాజులు నిర్మించినవని ప్రసిద్ధముగ చెప్పుకొనదగిన దేవాలయము లేవియు ఇంతవరకు గానరావు. ఒకవేళ వారు నిర్మించియే యుండినచో మహమ్మదీయుల విగ్రహ విధ్వంస కాభిరుచివలన నేలమట్టమయి నాశమో యెరుగము. రెడ్లు అట్టిదేవాలయములనే నిర్మింప లేదన్నచో, దేవహర్మ్య వాస్తువున కంతటి ప్రోత్సాహము నొసంగిన కాకతీయ చక్రవర్తుల గొప్ప సంస్కృతి కొకవిధముగ వారసులై నిలిచిన రెడ్డి మన్నీల కళాభిరుచికే కళంకము ఏర్పడగలదు.

ఈ నడుమను ఓరుగంటికోటలో నైజాము పురాతత్త్వ శాఖవారు జరుపుచున్న త్రవ్వు పనికి ఫలితముగ కాకతీయులనాటి అప్రతిమానమైన, అనుకరణమున్సాధ్యమైన కళా నిధానములు, శిల్ప ఫలకములు అనేకములు బయట పడుచున్నవి. పాలంపేట మొదలగు కొన్ని స్థలములలో కాకతీయయుగమున నిర్మితములయినవని చెప్పుకొనదగిన గొప్ప దేవాలయము లున్నను ఈ శిల్పఫలకములను జూచినప్పుడు కాని కాకతీయులు కళకుచేసిన సేవ హృదయమునకు తట్టదు. ఓహో! ఏమి యా శిల్పసౌందర్యము! ఏమి యా శిల్ప కళాకౌశలము! బౌద్ధయుగము నాటి శిల్పుల సిద్ధహస్తముల అమరావతీ క్షీర శిలకరగి మైనముకాగా, అవల్లరాయి కాకతీయ శిల్పుల శివహస్తములయందు తన కర్కశత్వము నంతయు జారవిడిచి గజ్జెకట్టి నాట్యము చేసినది. ప్రతి అంగుళమునందలి పాతికవ వంతుస్థలమును బరికించినను మనస గానవచ్చునవి నాట్యచిత్రము లే. శివదీక్షా ముగ్ధమయిన నాటి యాంధ్ర జగతి అణు వణువునను శివుని తాండవనాట్యమును పొంగరింపజేసినది. ఆ శిల్పసంపదను జూచినచో కళావిషయమున కళ్యాణి చాళుక్యులకు వారసులు కాకతీయులా, హోయిసలులా యని సంశయము కలుగకమానదు. బేలూరు చెన్నకేశవస్వామి యాలయ శిలాఫలకములమీది పోగరపనియు, నగిషీపనియుకూడ ఓరుగంటి కోటలో బయటపడిన శిలాఫలకపు పనివానితనమునకు దీటురాజాలవు. అట్టి కళాభిజ్ఞులును, కళాపోషకులును అయిన కాకతీయ సామ్రాట్టులు భద్రముగ కాపాడి యొసంగిన సంస్కృతి సంపదకు కావలికాండ్రయిన రెడ్డి మన్నీలు దేవాలయములను నిర్మింపనే లేదన్నది సమంజసమయిన మాటగ దోచదు. అట్టివి కానరాకపోయినచో అందుకు తగిన కారణమేదయిన నుండవలెను. ఎట్లయిననేమి, గృహరాజ సౌధ గాథ సందర్భమున దక్క రెడ్లపేరిట దేవహర్మ్య వాస్తువు విషయమున నెచ్చటను వినరాదు. ఆ గాథ యిది.

హరి హర రాయల సందర్శనము చేయవలెనను కుతూహలముతో శ్రీనాథ మహాకవి యొకానొకప్పుడు విద్యానగరమునకు వెళ్లెనట. అతడచ్చట నున్నకాలమున ఇతరుల కెవ్వరికి గాని నిర్మింప దుస్సాధమగు రీతిని ఒంటిస్తంభము మీదయొకటి కట్టింప దలంపు కలదని హరిహర రాయలు వెల్లడించెనట. వెంటనే యచ్చట నుండిన శ్రీనాథు డది యందికొని, తిన్నపోషించుచుండిన రెడ్డిప్రభువునకు గౌరవము నాపాదించు తలంపుతో ఆదివరకే యట్టి ఒంటిస్తంభము మీద తన ప్రభువు రాజధానియైన కొండవీట గలదని వక్కాణించెనట. హరిహరరాయలాశ్చర్యచకితుడై వెంటనే యందలి సత్యాసత్యముల నరసి రావలసినదని కొండవీడు నగరమునకు చారుల నంపెనట. కుడిచి కూర్చుండి తెచ్చుకొన్న కొరవి కదాయిదియని విచారించి శ్రీనాథుడు తన మాటబోటుపోకుండ, తన ప్రభువున కప్రతిష్ఠ రాకుండ తన యిష్టదైవము నుపాసించి తన్మాహాత్మ్యమున అట్టి సౌధరాజమును కొండవీట వెలియింపజేసెనట! చారులు కొండవీడు నగరమున కరుదెంచి మిన్నంటి మెరయుచుండిన గృహరాజసౌధమును గాంచి యబ్బురపాటు నొందిరట. అట్టిది కొండవీట నుండుట సత్యమని తెలిసినవెనుక హరిహర రాయలు శ్రీనాథుని ఇమ్ముడిగ ముమ్మడిగ సత్కరించి పంపివేసెనట. ఇదిగాథ. ఈగాథ సత్యమని నమ్మినను, నమ్మకపోయినను మనకు పోయిన నేడియు లేదుకాని శ్రీనాథునికాలము వారు మాత్రము నమ్మినారు. రాజభటు లనుజ్ఞ నిచ్చినచో కొంతసేపా గృహరాజ సౌధప్రాంగణమున నొంతతడవు విశ్రమించి నారేమోకూడ. రెడ్డి రాజశాసనములయం దీగృహరాజసౌధ ప్రస్తావమే కాదు, ప్రశస్తియుగలదు. మరియీ గాథభావ మేమో విజయనగర దేవహర్మ్య వాస్తువు ననుసరించి రెడ్డి మన్నీలు—తమకు గూడ నట్టి వాస్తుసంప్రదాయ మేదయిన నున్నచో—దానిని సరిదిద్దుకొని రనియో, దాని ప్రాబల్యము దీనిపై గలదనియో మరి ఈకళకిచ్చిన ప్రోత్సాహము మాట యెటులున్నను రెడ్డిరాజుల వితరణౌదార్యములు సంగీత సాహిత్యములకు మాత్రము తీర్పులు దిద్దిన వన్నది వాస్తవము.

ఇదివరలో నడిచినట్లు రాజకీయ రంగమునందలి విజయ సంపాదనమున ఆంధ్రుల యానందజలధి పొంగి సంగీత సాహిత్యములుగ జాలువారినది. సంగీతమన్న పదమువలన సంగీతాభినయముల విగ్రహింప దగును. ఈ యాటలును, పాటలును కష్టపడి సంపాదించిన విజయోత్సవవేళ కాక యితర సమయముల నుండునా? ప్రజలు యీ సంగీతాభినయములు విద్వద్వరుల హృదయములను గూడ ఉద్రేకింప జేయునంతగా ప్రబలుటచేత ఆంధ్రదేశమున నెల్లెడల ఈకళలను బునరుజ్జీవింపజేయ కాకతృష్ణ కలిగినది. ఏతత్ఫలముగ నీరెండు కళలకు నేదోయొక విధమున సంబంధించు గ్రంథము లనేకములు ఈ రెడ్డియుగమున పూచి పెంపెసలారినవి. ఇంతేందుకు? సంస్కృత సాహిత్య చతురులై ఈకళలనుగురించి వ్రాసిన రెడ్డిమన్నీలే కొంద రున్నారు.

అనపోతారెడ్డి కుమారుడయిన కుమారగిరిరెడ్డి రాచతికమున రెడ్డిరాజ్యము శ్రేష్ఠ్యము నొందగా నాట్య వాఙ్మయరంగము ప్రవర్ధము గాంచినది. అతడు తనపేర "వసంతరాజీయ ము"ను నాట్యసంబంధి గ్రంథమును నిబంధించినాడట. నాట్యకళావిశారదులైన భరతాది మహామునులును, భోజాది మహారాజులును రచియించిన నాట్యశాస్త్రగ్రంథముల నన్నిటిని అవలోకనము చేసి కుమారగిరిరెడ్డి యాగ్రంథమును వ్రాసెనట. అటులేకాని యీగ్రంథ మింతవరకు ఆంధ్రుల దురదృష్టవశమున దొరకినదికాదు. కుమారగిరిరెడ్డి రసికుడు, రసజ్ఞుడు. శతసహస్రవిధముల అభినయింపనేర్పుగల లకుమాదేవి యను నాట్యసుందరి అతని యాస్థానము నలంకరించి కళాహృదయుల కానందమును గూర్చుచుండెడిదట.

కుమారగిరిరెడ్డి యనంతరమున కొండవీటిరెడ్డి సింహాసనము నధిష్ఠించిన పెదకోమటి వేమభూపాలుడు గానకళాకుశలుడు. ఈతడు "సంగీత చింతామణి" యనుపేర వ్రాసినగ్రంథమున నాట్యమునకు సంబంధించిన విషయముల నెన్నిటినో విశదీకరించి యున్నాడు. గొప్ప ప్రతిభ కలవాడని, మేధాసంపన్నుడని పేరుగాంచిన వాడితడు. కొండవీటి రెడ్డి వంశమునువదలి యితరవంశముల నన్వేషించినచో రాచకొండ దుర్గాధిపతియైన రేచెర్ల వంశీయుడు సింగభూపాలు డొకడున్నాడు. ఇతడు శార్ఙ్గపాణిదేవుని నాట్యసంగీత నిబంధన గ్రంథమయిన "సంగీత రత్నాకరము"నకు వ్యాఖ్య రచియించెనని ప్రతీతి. మంటకొండవంశజుడును, కోరుకొండ రాజధానిగ నేలిన ముమ్మడినాయకుని సోదరుడును అయిన శింగయనాయకుడు లలితకళా పోషకుడు. ఇతడెప్పుడును సంగీతాభినయ విద్యల యందు ప్రవీణలయిన యువతీ జనముచే పరివేష్టితుడై కాలము గడుపుచుండెడు వీణావాదనమున నిపుణుడు నైయుండెను.

ఇక సంస్కృత సాహిత్యవిషయము నాలోచింతము. మాతృభాషయైన తెలుగుతో పాటె నిర్బంధముగను విధిగను నాటి భూపతులు సంస్కృతము నభ్యసించుచుండువారు సంస్కృత విద్యావిశారదులైన పండిత ప్రకాండులకు ఆలవాలములయిన నాటి యాంధ్ర రాజాస్థానముల జనపాలురకు సంస్కృత విద్యాగంధము లేనిచో తలవంపుల కాక మరేమి? గొప్ప సాహిత్యము మాట యెటులున్నను నాటి రాజ సామంతులకు సంస్కృతమున తగినంత పరిచయమైన యుండక తప్పని సరియైనకాలమది. సంస్కృతమున పరిచయమేకాదు తత్సాహిత్యమున దేవగురునికి కూడ నేమో చక్కట్లు దిద్దగలవారు కూడ రెడ్లలో నుండిరి. కుమారగిరిరెడ్డి బావమరిదియు, అమాత్యుడును అయిన కాటయ వేమారెడ్డి అట్టివారిలో చెప్పవలసినవాడు. ఈతడు తన యనుగు బావయు,ప్రభువు నయిన కుమారగిరిరెడ్డి రచియించిన "వసంతరాజీయము"నందలి నాట్యపద్ధతి కనుగుణముగ కాళిదాస మహాకవి విరచితమైన నాటకత్రయము "అభిజ్ఞాన శాకుంతలము""విక్రమోర్వశీయము""మాళవికాగ్నిమిత్రము"లకు వ్యాఖ్య వ్రాసియున్నాడు. ఇది యీ నాటకములమీది యుత్తమ వ్యాఖ్యానములలో నొకటియని పేరుగాంచినది. అధునిక డయిన యొకానొక పండితుడు ఈ వ్యాఖ్యానమును గురించి నిట్లు వ్రాసియున్నాడు.

"గ్రంథకర్త మంచిపండితుడు. సమర్థుడగు భాష్యకారుడని వ్యాఖ్యానము సూచించుచున్నది. పదముయొక్క వ్యంగార్థము కనుగొనుటయందు సమర్థుడు. కవిత్వ మాధుర్యము గ్రోలుటయం దతనికి సహజ శక్తిగలదు. ఈ వ్యాఖ్యానము అమూల్యమనుటనిస్సందేహము"

ప్రోలయ వేముని అన్న గారయిన మాచారెడ్డి మనుమడయిన పెదకోమటి వేముడు నాటి గణింపదగిన సంస్కృత సాహితీ సంపన్నులలో నొకడు. ఈతడు గొప్ప వ్యాఖ్యాత,అలంకారికుడు. నాటిక కర్త: గాయకుడు— అమరుక కవి రచించిన "శృంగార శ్లోకశతము"నకితడు"శృంగారదీపిక"యనుపేర రచియించిన వ్యాఖ్యానమున అశ్వాసాంతగద్యమున తాను వీరనారాయణుడనని,సకల విద్యావిశారదుడనని చెప్పుకొనియున్నాడు. ఇదిసత్యముగ సహజోక్తియే. ఆ శృంగారశ్లోకముల కీ శృంగారదీపిక బంగారమునకు తావి యబ్బినట్లు పరస్పరమును పరస్పరాశ్రయమున శోభిల్లినవి. సంస్కృత విద్వాంసులు నేటికిని శృంగారదీపికా వ్యాఖ్యానము నాదరించి ప్రశంసింతురు. అమరుక కవి శృంగార శ్లోకములకెట్లో యట్లే శాతవాహన కులజుడయిన హాలుడేర్చి కూర్చిన ప్రాకృత గాథా"సప్తశతి"నుండి నూరుగాథల నేర్చినదానికిని వ్యాఖ్యానము వ్రాసియున్నాడు. ఈరెండును శృంగారగ్రంథ వ్యాఖ్యలే. ప్రాయికముగ యౌవన వసంతము వింత రుచులతో నుద్దీపించిన నాడు రచియించెనేమో యాత డీవ్యాఖ్యలను. "వీరనారాయణచరిత"మన్నది నాటిక భేదములలో నొక్కటియైన భాణము. ఇందలి యితివృత్తము—పేరు ననుసరించి చూడగా—ఆ రాజపుంగవుని స్వీయ చారిత్రకే ఘటిల్లెనేమో! ఈగ్రంథము పేరు వినబడుటయే కాని గ్రంథమిపుడు కనబడదు.

ఈతడు వ్రాసిన మతియొక గ్రంథము "సంగీత చింతామణి"—సంగీతాభినయవిషయకమైనది. ఇది యిప్పుడు తిరువనంతపురము మహారాజా వారి సౌధగ్రంథ భాండాగారమున కలదని వినుకలి. "సాహిత్య చింతామణి" యను పేర ఈతడు రచియించిన దింకొక అపూర్వమయిన యలంకార గ్రంథము. పెదకోమటి వేమారెడ్డి విద్యాపాటవము, దీని విశేషము నిందు బాగుగ వ్యక్తమయినవి. అతనికి గొప్ప పండితులలో గొప్పపండితుడని పేరు తెచ్చిన దీ యుద్గ్రంథమే. ఇన్ని గ్రంథములను అన్నిటికన్నమిన్నగ నిట్టి యుద్గ్రంథమును రచియించిన పెదకోమటివేముడు "సర్వజ్ఞచక్రవర్తి" బిరుదమును దాల్చిన తప్పేమి! నిక్కముగ అతడు సర్వజ్ఞచక్రవర్తియే. ప్రోలయవేమారెడ్డి కడగొట్టుతమ్ముడు, మల్లారెడ్డి మనుమడు, మాచారెడ్డి. ఇతని మనుమడగు శివలింగరెడ్డి —అతడు మాత్రము సామాన్యుడా! హరదత్తాచార్యులవారు రచియించినవేదాంతగ్రంథము "గిరీశ శృతిసూక్తిమాల" యను చతుర్వేద తాత్పర్యసంగ్రహమను గ్రంథమునకు "గూఢార్థదీపిక" యను పేర నొక వ్యాఖ్యానము వ్రాసియున్నాడు. వ్యాఖ్యానముల కాలమది. వ్యాఖ్యానాపేక్ష లేకయే యుద్గ్రంథములను చదివి యర్థము చేసికొనగల బుద్ధి పాటవము తగ్గిపోయినది. అంతంతటి యుద్గ్రంథములను స్వతంత్రముగ చదివి యర్థము చేసికొనగల యంతటి శక్తి కలుగునంతవఱకు అధ్యయనము చేయుటకు విద్యార్థిబృందమునకు ఓపికయు లేకపోయినది, తీరికయు లేకపోయినది. ఆ కాలమట్టిది. రాజులకు అన్యకార్యాసక్తి హెచ్చినది, సంస్కృత విద్యాభ్యుదయాసక్తి తగ్గినది. సంస్కృతమునకిది యింక తిరుగుమొగము పట్టినకాలమే—రెడ్డియుగము సంధికాలము.

రాచకొండ దుర్గాధిపతులయిన రేచర్లవారు కూడ విద్వత్పోషకులు. ఎఱదాచానాయని మునిమనుమడును మొదటి సింగమనాయకుని మనుమడును అగు రెండవసింగభూపతి "రసార్ణవ సుధాకరము" ను "చమత్కారచంద్రిక" యు వ్రాసెను. అయితే ఈసందర్భమున ఒక్క విషయమును మాత్రము చెప్పవలెను. "ఆముక్తమాల్యద" విషయమున శ్రీకృష్ణరాయల కట్లో యట్లే ఈతనికిని "చమత్కారచంద్రిక" యీతని యాస్థానకవియే కాని యీతడు రచింపలేదను దురపవాదము కలదు—ఉన్నది చెప్పకొనిన మనదేమి పోయినది. కాని యిందులకు ఆగ్రంథమునవే కొంత యాధారము లేకపోలేదందురు.

> సర్వజ్ఞ నామధేయము
> శర్వునకే రావు సింగ జనపాలునకే
> యుర్విం జెల్లును దక్కరు
> సర్వజ్ఞండనుట కుక్క సామజమనుటే.

అను చాటువొకటి యాంధ్రదేశమున ప్రచారమునం దున్నది. రెడ్లపంపున సందికంత పోతురాజుకటారియని ప్రసిద్ధమైన పరంపరగ వచ్చుచుండిన ఖడ్గము నొకమారెప్పుడో రాచకొండ దుర్గాధిపతులైన రేచర్లవీరులు కొండవీటిపై దండెత్తివచ్చినప్పుడు రెడ్లనోడించుకొనిపోగా, దానిని, శ్రీనాథుడు తన నేర్పరితనమును జూపిమరలగొనిరా రాచకొండకరిగినప్పుడు దీనిని చెప్పెనని ప్రతీతి. ఈసర్వజ్ఞబిరుదమునందిన సింగభూపాలు డెవ్వడను విషయము చరిత్రపరిశోధకులలో పరిశోధకులకు ఒక వివాదము కలదు. ఈ చిక్కును వెలుగోటివారి వంశచరిత్ర కర్తలు మరింత సంద్రగోళము సేసి గడ్డుకావించిరి. ఇంతవరకు దొరికిన శాసనముల ననుసరించి యు, వాఙ్మయము ననుసరించియు చూడగా రెండవసింగభూపాలుని మనుమడయిన మూడవ సింగభూపాలుడే శ్రీనాథుడు దర్శించిన సర్వజ్ఞసింగభూపాలుడని స్పష్టమగుచున్నది. శ్రీనాథకవి కవితాచాతుర్యమునకు మెచ్చి సర్వజ్ఞుడా ఖడ్గము నిచ్చివేసెననియు, శ్రీనాథుడు కొండవీటికి మరలివచ్చిన పిదప అతని పోషకుడయిన పెదకోమటి వేమారెడ్డికి పూర్వోదాహృతపద్యము తెలియరాగా కుపితుడై బట్టి పొగడ్తనట్లు పొగడితివేల యని చురకుచూపున జూచెననియు, శ్రీనాథుడంతట నా పద్యమును మరొక రీతి విరుపులతో జదివి తన ప్రభువును సంతసింప జేసెననియు చెప్పుదురు.

ఈవిధమున రెడ్డియుగము సంస్కృతవాఙ్మయారామమునకు వసంతప్రాయమైనది. ఆ కాలమున కొందఱు గొప్పకవులును, గొప్పవ్యాఖ్యాతలును జనించియున్నారు. అట్టి కాలమున పండితకవులు కొందఱు రెడ్డి రాజాస్థానమును ఆశ్రయించుకొనియుండిరన్న ఆశ్చర్యమేమున్నది. విద్వత్తును పరీక్షించి సత్కరింపగల ప్రభువులున్నారు. సరియైన సత్కారాశ్రయములారాపులను వెదకికొనుచు, తొక్కిన యాస్థానమును త్రొక్కక, మెట్టిన రాజ్యమును మెట్టక తిరిగినవారు పండితకవులు. వామన భట్టబాణుడు, శ్రీనాథుడు, వరసింహకవి మొదలయినవారు పేర్కొనదగినవారు. పెదకోమటి వేమభూపాలుని యాస్థానకవి వామనభట్టు బాణుడు బహుగ్రంథరచయిత. "రఘునాథాభ్యుదయ" "నలాభ్యుదయము" ల వంటి కావ్యములను, "పార్వతీపరిణయ" "శృంగారభూషణము" లవంటి నాటకములను "శబ్దరత్నాకర" "శబ్దచంద్రిక" ల వంటినిఘంటువులను, ఇంక నితరగ్రంథములను రచియించిన విద్యాదయితుడు వామన భట్టబాణుడు. ఈతడు భట్టబాణుడు రచియించిన "హర్షచరితము" ను వరవడిగా బెట్టుకొని తన కాశ్రయుడయిన పెదకోమటి వేమభూపాలుని చారిత్రమును "వేమభూపాల చారిత్రము" ను పేర రచియించెను. ఈ గ్రంథమునకు "వీర నారాయణ చరిత" మనియు పేరు. ప్రాయికముగ ఈతని అసలుపేరు వామనుడనియు, ఈ వీర నారాయణ చరిత్ర రచనానంతరము కోమటి వేమభూపాలుడు ప్రసాదించుటచేత గాబోలు వామన భట్టబాణు డయ్యెననియు కొందరూహించుచున్నారు. ఇది వాస్తవమే కావచ్చును. వేమభూపాల చరిత్రము చరిత్ర గ్రంథమయినను పరిశోధకుని కుపకరించు సామగ్రియందు తక్కువయే. గ్రంథ మంతయు వర్ణనాలంకార భూయిష్ఠమై దీర్ఘసమాసాదులతో నలరారుచుండును. శ్రీనాథుడు పెదకోమటి వేమారెడ్డి యాస్థానమున విద్యాధికారిగా నుండెను కవియు, పండితుడునై కోమటి వేముని యాశ్రయ సత్కారములనుగోరివచ్చు కవిపండితులను విద్యా పరీక్ష కావించువాడు. పెదకోమటి వేమారెడ్డి దాన శాసన కావ్యములను వ్రాసినయత డితడే. వరసింహకవి కాదంబరియను నాటకమును రచియించి పేరుగన్నవాడు. నాటకభేదములయిన వీధి, నాటిక, ప్రహసనములాకాలమున బహుజనరంజకములుగ నుండనోపును చాలమంది యిట్టి నాటక కర్తలానాటివారు వినబడుదురు. మదనవిలాసమను భాణమును పశుపతి నాగనాథుడు రచియించి తన ప్రభువయిన అనపోతనాయకునికి (రాచకొండ దుర్గాధిపతి) కృతి యిచ్చెను. ఇప్పుడు కానరాకపోయినను పెదకోమటి వేమభూపాలుడే ఒకటి రెండు భాణములను రచియించినట్లు చెప్పుదురు. అనపోతనాయకీయమను అభిరామ రాఘవము మొదలైన కొన్ని నాటకము లీయుగమున విరచింపబడినవికాని కాలగర్భమున బడి పూడిపోయినవి. రాజాస్థానములయందలి విద్యామండపములు పండితప్రకాండుల శాస్త్రచర్యలతోను, కవిపుంగవుల సరస కవితా గోష్ఠితోను మారు మ్రోగుచుండిన కాలమది.

హిందూధర్మమునకు పునరాలంబము దొరకినీ యాయుగమున రెడ్డివంశము వారును, ఇతర రాజ వంశముల వారును గూడ వేద వేదాంగ విదులయిన బ్రాహ్మణులకు భూదాన, అగ్రహారదానములను చేయువారు. అందు ముఖ్యముగ కొండవీటి భూనాథులైన రెడ్లు భూదాన, అగ్రహార దానములను చేయుటయే కాక నిర్వ్యాజముగను నిరంతరాయముగను బ్రాహ్మణ క్రతువులు కూడ సాగించినవారు. కొండవీటిని పరిపాలించిన మొదటి రెడ్డి ప్రభువు ప్రోలయ వేమారెడ్డి ధరించిన "అనవరతదత్తానేకాగ్రహార", "భూదేవకారిత సోమపాన" బిరుదములు గమనింపదగినవి. ఆకాలమున వర్ధిల్లిన యితరరాజవంశములవారందరికంటెను రెడ్లు అపరిమిత భూదానము కావించి "నిస్సీమభూదాన" విఖ్యాతి నార్జించియున్నారు రెడ్డిమన్నీలలో ఉత్తముడయిన వేమారెడ్డి యొక్కడే—మూడు వేగినాటి బ్రాహ్మణులకు, ౫ ద్రావిడబ్రాహ్మణులకు, ౩౬ వెలనాటి బ్రాహ్మణులకు – మొత్తము నలువది నాలుగు అగ్రహారములను దానముచేసినాడట–మరి మిగిలినవారొకరొకరు ఎన్నిటి నిచ్చిరో! అగ్రహార దానములను బడసినవార లెల్లరును గొప్ప విద్యాంసులు. వీరిలో ఆయుర్వేదవైద్యశాస్త్ర పారంగతులు, జ్యోతిశ్శాస్త్ర పారంగతులు మొదలైనవారలెందరో కలరు.

ఆయుర్వేద వైద్యము పేరెత్తినపుడీకాలమున వర్ధిల్లిన పరహితవంశమును విస్మరింపరాదు. పరహితవంశమువారు తరతరముల నుండి ఆయుర్వేదము నభ్యసించి పేరుకెక్కినవారు. "పరహిత"యన్నది. ఈ వంశమునందలివారు కొందఱు పేరుగ గ్రహించినను నిజమునకు బిరుదనామమే. కప్ప యొకటి కంఠమున గ్రుచ్చుకొనగా మరణవేదన పడుచుండిన ఒక పామును ఆరెడ్డి నాడ బెటికి సంరక్షించినందువలన గలిగిన బిరుదమది ఈవంశము వారికి. మొట్టమొదటిమాట్ట పరహితవంశజులు సింగయనాయకుని అక్కలపూడి శాసనమున ఉదాహృతులైరి. వైద్యాగ్రగణ్యుడు రఘునాథుని తనయుడయిన పరహితాచార్యునికి సింగయనాయకుడు ౧౩౬౯లో అక్కలపూడి గ్రామము దానము చేసినాడు. అందీపరహిత పండితుడు ఆయుర్వేద, యజుర్వేదములయందు ఆందెవేసిన చేయని పరికీర్తితుడయినాడు. సింగయనాయకుని కాతడు ప్రాణాచార్యుడట–ఇప్పటి "రాయల్ ఫిజిష"న్నమాట. ఆకాలమున ఒక్కొక్క రాజునకు ఒక్కొక్క ప్రాణాచార్యుడుండినట్లూహింప నవకాశము కలదు. విజయనగరాధీశులకుగల ప్రాణాచార్యులు కొందఱు తెలియవచ్చెదరు. పెదకోమటి వేమారెడ్డివలన నుండి భాన్నుపల్లిని ౧౪౧౪లో అగ్రహారముగ బడసిన పరహితవంశజుడొకడు కలడు. ఇతనిపేరు భాస్కరాచార్యుడు. రాజమహేంద్రవర రాజ్యమును బరిపాలించిన వీరభద్రారెడ్డి భార్య అతని తల్లి కాలనాథభట్టు కుమారుడయిన పరహితనామధేయునికి ౧౪౩౬లో కలువచేరు గ్రామ ఈ కాలనాథభట్టు సంతతివారే కాలనాథభట్లవారైనారు. చెన్నపురి ప్రాచ్య లిఖిత పుస్తక భాండారమున ఈ పరహితవంశజులు రచియించిన "పరహిత సంహిత" యను ఆయుర్వేదగ్రంథమొకటి కలదు. ఇదికాక తంజావూరు గ్రంథభాండారమున "పరహిత"మను పేరుగల యొక యసంపూర్ణగ్రంథమును, "పరహితమానస" మను పేరుగల–కర్తపేరు తెలియని గ్రంథమొకటియు గలవు. ఈరెండును జ్యోతిశ్శాస్త్రమునకు సంబంధించిన గ్రంథములు. అందు "పరహితమానస" మన్నది మంజాలాచార్యులవారు రచియించిన "లఘుమానస" మను గ్రంథముమీది వ్యాఖ్యానము. ఈగ్రంథములకును పరహితవంశజులకు నేదైన సంబంధము కలదేమో యింకను శోధింపవలసియున్నది. కోమటి వేమారెడ్డి యొసంగిన యగ్రహారములను గైకొన్నవారిలో నొకడగు పెద్దియజ్వ ఆకాలపు దైవజ్ఞ శిఖామణులలో నొక్కడు. పెదకోమటి వేమారెడ్డి అమాత్యుడును, శ్రీనాథుని శృంగార నైషధమునకు కృతికర్తయునగు మామిడి సింగనామాత్యుడు గొప్ప సంస్కృత పండితుడగుటయే గాక గొప్ప జ్యోతిర్విదుడు; సిద్ధాంతభాగమున చాలగట్టివాడు, ౧౪౧౯ వ సంవత్సరమున నతడు "సోమసిద్ధాంతము"నకు "గూఢార్థదీపిక" యనుపేర నొక వ్యాఖ్యానము వ్రాసినాడు. అది యింకను అముద్రితము.

ఆకాలమున తామాశ్రయించుకొని యుండిన యాస్థానమునకు పేరు ప్రతిష్ఠలను దెచ్చు కవులును పండితులును గలరు, ఎవరెవరికే శక్తి యెంతటిదో పరీక్షించి తదనుగుణముగ సత్కరించిన ప్రభువులును గలరు. ఈవిధమున రెడ్డియుగము సంస్కృత వాఙ్మయమున కిదివలలో నుడివినట్లు పూలకారు; ఏమాత్రము పాండిత్యమున్నను, ఏరెండు శ్లోకము లల్లగలిగినను అట్టివాడు–ఒకమాఱు రాజదర్శనమునకు వచ్చెనా–రిక్తహస్తములతో వెనుకకు బోవువాడు కాడు. అట్టిది రెడ్డిమన్నీల వదాన్యత; అట్టిది రెడ్డి భూపతుల కావ్యగీతిప్రియత. రెడ్డిమన్నీలరాజ్య మంతరించినను, వైభవభాగ్యములు కరగిపోయినను వారు విద్వద్వరేణ్యుల కిచ్చిన యగ్రహారములును, వారి కీర్తియు ఇంకను గొంతవఱకైన నిలిచియేయున్నవి.



[ఈ భాగము మహాభారతమునకు సంబంధించు ప్రబంధమేమో. భారతీయుల ఘట్టమును రచింపబోవు తిక్కన కవీంద్రుని మనోజనిత భావములకు తోడగినవనిను. యూనో ప్రసిద్ధుని పౌత్రుడైన కొడుకు గురునకు ... తిక్కన కర్తవ్యమునకు ... తిక్కన కోరినది. ఈ సంగ్రహముగ కవి బ్రహ్మ యజ్వ ... ప్రతికలో ఉన్నదేమో యని సందేహము తీరకపోయెను.]

తిక్కన్న

ఖండవల్లి లక్ష్మీనిరంజనము బి.ఏ.

రెండవ్వై రాజ మహాప్రవృత్తి జలధి
సుస్నాతుడై హంసమో,
రుచిమన్నందన పారిజాత సుమమో
కట్రాట్టు హారంబులో
రిచి ఇబ్బందుగ సత్కవూలు విని
క్షోంపించిరో నాగ బ్ర
గుడియుండమ్మెను హోద భోగవుల ద
గ్ధో కంధపు మాగాణిపై.

కుప్పకూలెను రాజుల సుమాలయిత్రిక
చేతుల శేషాలు విడిద్దాగార,
... మీ లోన్పడాలగాం
అద్దెనా పట్టములు గోడవాలు,
... విద్యాకలా! ...
సస్తాలు ఘూపించు సంకుగారా,
... కేదకే ... !
తుంగ ... ధూళిగాని,
కౌశలములు కురియాడి ... త్యనుంచు
... కోవములు నాని
కేరి ... కాయలు వ్రేచ నలుపు
నీ కెంపులో ... మూలగారి.

అటుముట ... ...
గణాశ్యోనీ ... ...
... విరిదబ్బలి,
దినాంతర్ష్లు తేలును ది
... ... విడిచి,
... ... , ను
... ... నగలు
గాలించి విశ్రాంతిస్థ.

చెడగై కేలును గెల్పు నాటు మొలసి
విమ్మాంద్ర తోళా గుమురే
ముడుగా లేవా యుంత, తల్లి దొండలో
ముద్దాగ నిద్రించు తా
లుకు వోరా కేయియుండె గాక
తిప్పని స్థానాంగమా ఖడ్గముం
గడకూ బుట్టిన యుంటికింపు మల్లిపై
కన్నీళ్ళు తెల్లబ్బగా.

పొమ్మిక పుత్రకా! తెగమూండక
విక్రమ సింహాకేతనం

విమ్ములారా బాల్య పురము
వృటి కెన్నడో బూరిలీ స్వతి
యమ్మగు శీతర ప్రియవిహారము
బాంబి సోదవార్చికే
విస్మయు ఘూళీ బుంగి పొద
యుం దమక లేకయ బ్రగ్గుబెట్లాకో.

ఆనయ స్మృతినలంద్రి కొమ్మయ నుతుం
దన్నమ్మకుం గొంగు బం
గరు, నాదా పరమేష్టి కల్పమును,
పశ్చాన్నాను సంధాన బం
ధుర తంత్రజ్ఞుడు, లోకు చిక్కని
సముద్రము చిక్కగారాని మం
దర్శ్లై తెంద్ర కుమారగాము గద
యుద్ధా ల్లాయుధా లీసులై.

చేగోని పాండుపుత్రకుల
చేసి కథలు పఠించు బ్రాన్ని
ప్రక్రా, నామూ ప్ర మమమా
పుంకలు ప్రక్కి గాని, తా
ప్రుక్ శక్తి కంచిలేదూ
నవకన్న విశాలహాం కే
శ కనుకియ దర్శనము
గాసి ప్రేరణ యుద్ధనాలకే.

విజ్ఞనం బది తిక్కయ్యా కవిత
స్మాయ్యంబు నాటించి నా
నా వాక్యానలి విన్పి, పోరి తెరగు
న్మాపాటు విన్పించి నై
నా స్మృతాంతర సీమ ప్రాణు నను
మీ "యస్థోడకస్మా" ను
గ్యానాసంబు నియమమున నమరి
ట్లించన్న హా నోమెదిరా.

ఒయ్యన కత్తి బట్టుటకు
నోర్పిన నాటమునాడె తిక్క మా
యయ్య కపించి మెలియని
యుండను నిక్కమయింతెగాక, యూ
లియ్యని సెల్కై యసుల
తీరు విదల్చి దివంబు కేగ ది
క్కయ్యది, నాకి శౌర్యరస
మమ్ముల సిండవె కావ్యకన్యకల్

తెలుచో క్రొత్తన్ని బాలుల్, గరక సం
తానంబు వర్షింప ది
ట్టరి నాగేంద్రముకోత జొచ్చినపు
కుంజాలంబులం జెంపు గం
దర గండంపు, మృణాళతంతు మృదువుల్
రాకేందు శైత్యంబులో
మముల్ విరుల బాడిగొన్నవియు
ధమ్మిల్ ... యుద్ధాంగ

ఇది ఘర్మం బిది క్రోధయుంము తేజా
యుద్ధాత్మ నీకెందు చే
... నిపు వమనల
చేకొస్సి కింగింది కి
యుదనా ... ... పంపి గొంతుమున
... ...
గద గాండీవములందు విప్పు తెనుగా
శిస్తింపు క్రొవ్వాదుల.

మనసారు మన్న యూ తెనుగు
మాన్యము సందేశుచు పోటు బంటుల
మనసుకు మన్న యూ తెలుగు
మట్టిగజంబుల శుద్ధ వాజుల
మనసుకు మన్న యూ తెనుగు
మందలసంగర నేమి ఘూమ కే
మనకు మటన్న యూ తెలుగు
మాకయిగంధన తిష్ఠ గంధముల్.

అని మొప్పించుము పాల్యం
బలు కేసుకచే నదిలను మొత్తించి విదం
కలు కేగా నా దినగోని
జన తిక్కన మంత్రిసన్ను సన్నిధకేస్థ.

బలిసి పోలునున వంశమాగధ వృంద
మూజిమ వరాలు మచ్చరింప,
వెలయు సితచ్ఛత్ర వింజామరంబులు
పగలింటి వెన్నెల వంతుగాయ,
ఖిసిసి జోడులు రాజ వీథిని నైసేయ
వదతాకాల్సి వెన్నెరుసు ఉరల,
మొలయు ఘంటాపథ ప్రాంతల క్రిక్కిరి
సి పుర జనంబులు ప్రేమ నిలువ
మాంసుస్వరములుబాలి నోక
మొదలి దినముకు

ఉద్భవించుదు రోదసి పిప్పలింప
భువి సహస్రరవిములు బ్రుంగువడగ
కొమ్మతిక్క వెడ్డెడ గెలుపునేయు.

చదువనా సీప్రోల సందరకనూర
కథల తెనుగునంచు కదలనోకడు,
వినిపింతునా నీకు విమల మార్కండేయ
మాంధ్రమందంచు తెన్నంటునొకడు
మొదలీడ వా భీష్మముఖ్యులకయ్యంపు
కోల్పుల కేడంచు కొసరునొకడు
వచియింతె కారతి నవిపురికే జేని
సందేశ మొకడంచు సాగునొకడు.
మొలక చిరునవ్వు నొకనికి చిలుకరించు
హాసిత నేత్రములొక్కని నాదరించు
ఎలమి చేసన్న నొక్కని నిలుపరించు
ఇదె గొనుమటంచొకని వచియించగడగు

వడద చతుష్పథంబు కడ
వేడికి నైష్ణవ శైవ సంఘముల్
దొడరి మొకోద్యోతిష్య ఘన
తోమర ఖడ్గ విఖండితాంగులై
మనువులు బాసి తెత్తురుల
మట్టి విక్రూర వివాదమెత్తిరా
యడయగ తిక్కమంత్రి మును
ప్రాలి వచించి మదగ్రకోపులై.

ఖలు లీ బూడిద పూతవారు పెను
కంకాళముల్ దూరి నా
గులమై భూమంలాల్సి దయ్యమట, వీ
కూరాకుగా విష్ణు ముం
గల నన్నేగ్, కెజిగొల్లజంటలకు వీ
నిల్ల మాహాత్మ్యము
ద్దలకించంగను మూత్ర వెన్నుడు గదుం
నైనంచె దుష్టాత్ముకుల్

అనుచుం జేతులు కాళ్లు ముక్కు చెవి
నానాంగబుం లందున్న కే
శ్కైన శ్రీకంఠ రమా మనోహరుల
సాక్షీ భూభ్రో...
దిన చింతా భరనాయమానములు
నిక్షేపమ్మందు తిక్కయ్య జా
దన నాలించి ఘటించి యంజలిపూర్వ
ప్రార్థించె నేకత్వమున్.

భుజములు పేరు వాల్చెదవా
ప్రభ్యుసుధానిధి కౌస్తుభంబు నీ
మనసున కొక్క భూషణము
మక్కువ పెట్టి ధరించి యుప్పొంగో
అనయము చేసుమేత చవు
లానుట కుప్పిరు లూరుచుయ్యానం

౧౬వ పేజి నాలుగవ కాలంమందు



అయోధ్యలో రాచనగరు. భరతాది సోదరుల ప్రత్యేక సౌధాలు. ప్రతిసౌధమునుండు ప్రకృతిశోభ విరిసిపోతూంది. శుద్ధాంత దాసీజనమంతా ఆందోళనగా అటునిటు తిరుగుతున్నారు. ఉదయారుణకాంతి కిరణాల ప్రసారానికి సీత రాణివాస మందిరం ఒక విహ్వలమైన చైతన్యంతో కనపడుతుంది దూరంగా.

సభా విసర్జనానంతరం, ఏకాంతంగా— రామచంద్రులు సింహాసనంపైన ఉపవిష్టులై యున్నారు. ప్రభువువారికి వ్యజనం వీస్తున్న సేవకుడు— ద్వారరక్షకులు తప్ప ఎవ్వరులేరు. ఏదో, రాముని భావవీథిలో పెద్ద తుఫానుపట్టి నట్లునిట్టూరుస్తున్నారు

రాముడు

కలిగినదానితో సుఖముగా,
ఎటులోగతి తెల్లవార్చి, ఏ
యలుకయు లేక కాపురము
లారడినొందని జీవితమ్ములే
గల పతిదీనులై మనెడు
కార్మిక కర్షకులందు—రాజుకే
తలపయి భార మంత్యమున
తప్పని నారక తీవ్రయాతనల్.

ఇట్టిదేకదా రాచపదవి. ఔను! అది బంగారు నీడుతీసిన ఇనుప సంకెల! విశ్వపూర్ణమగు సువర్ణ కలశము! ఈ గౌరవము హృదయహీనము, వ్యర్థము, పైకి పుణ్యాకవచమును తొడుగుకున్న ఘోర పాపమూర్తి———

విహంగము, బంగారు పంజరమున నివసించుట కంటెది. ఈ విలాపము కడువింధ్యము.

ఈ మహాపదవిని కాంక్షించిరేమో, లోకములోని మనుష్యులు నిత్యము, హత్యలు—అసత్యములు—మానవులు వైరములు; ఒక్కటేమి, నానావిధ కల్పితములను పాలై పోవుచున్నారు. ఒకరిసేవకత్వము చేయుటకేనా ఇంత సంరంభము. ఆహా! భరతునకు తాళ్ళంఖలము తగిలించుటకేనా, మాతల్లి కైకేయి ఇంత కాళత్యము చూపినది.

ఉన్నతమైన పర్వతరాజమునుదూరమునుండి చూచి, దాని ఔన్నత్యమునకై అసూయ పడుచుందురు. కాని, అది నిస్సహాయయై ఒంటరిగా పడియుండుటను గుర్తింపజాలరు. దానిపై, కర్కశ కఠిన పాషాణముల భార మెంతయో పడియుండును. గ్రీష్మమున అది తప్తమైపోవును. శీతమున మంచు క్రమ్మికొనియుండును— వర్షా సమయమున ఉపాను ప్రహారము తగులుచున్నది. దాని ఏకాంత ప్రశాంత హృదయమునుండి, ఎండలు పగుల్చుకొని ఎట్టి ఆవేదనము బయల్వడుచున్నదో ఒక్కడును వినుటలేదు. అది అచటనే తలనూపి, అటనే లీనమైపోవుచున్నది.

ఈ జీవితమే— బాధ, చింత, ఆలయికలతో నిండియున్నది. మనుష్య జీవితములో ఈ ఆశాంతి అంతమే లేదు. మనుష్యము, దయ, స్నేహము, సర్వము త్యాగము చేయవలసియున్నది.

సీత

ఊటుకూరు సత్యనారాయణ రావు

చచ్చువరకు, ఔను కొందనువిషయముల కెదురొడ్డనుచునేయుండవలెను. ఈ మనుష్య జీవితములో, ఎప్పుడేవిపత్తువచ్చె, ఏమి అమంగళము కలుగునోయను భయమే ఆవరించుకొనియుండును. ఆహా! ఎంతటి కఠోరహృదయుడు, ఆభాగ్యుడీరాముడు. ఈ రాజసింహాసనమునుండి దిగిపోయి, అనంత శాంతితో ఆత్మయ పవిత్రమైన జీవితమును గడుపరాదా?

అక్కటా! రాజకర్తవ్యమెంత విస్తారమైనది!

భరతుడు (ప్రవేశము)

మహారాజా! ఈ సమాచారమేమి! యథార్థమేనా?

రాముడు

అప్పుడే ఈ విషయము నగరమంతయు ప్రాకిపోయినదా!

భరతుడు

లేదు. కేవలము రాజమందిరములో మాత్రమే. ఇది సత్యమేనా?

రాముడు

సోదరా! సత్యముకే వింటివి,

భరతుడు

రాము సంపూర్ణముగ కృతనిశ్చయులైతిరా?

రాముడు

ఔను, కృతనిశ్చయుడనైయేయున్నాను.

భరతుడు

ఇది అసంభవము. రఘుకులశ్రేష్ఠా! తాము, న్యాయనిష్ఠ—ధర్మనిష్ఠ, ధరించిన బుద్ధిమంతులు. ఈ నిష్ఠురకార్యము మీ నిర్ణయమేనా! మీవంటివారట్లు చేయుట అసంభావ్యము.

రాముడు

అసంభవమేమియు కాదు; సోదరా! ఏమి చెప్పుదును. నీవు సర్వజ్ఞుడవు. అయోధ్యావాసులు నేడు సీతాపరిత్యాగమును వాంఛించుచున్నారని నీకు తెలియదా!

భరతుడు

ప్రభూ! ఏమి— ప్రజల కేది ఇష్టమో, అదియే చేయవలసి యుండునా? ఏది కోరిన అదియే ఈయవలసి వచ్చునా—!

సరయూనదీ నిరంతర తరంగోద్ధూత
జలముల నరికట్ట వలయుననియు
కైలాస శిఖరమ్ము కదలించి శివజటా
జూటమ్ము పెరటిలో నాటుమనియు
సాకేతపుర నవ ప్రాకార హర్మ్యమ్ము
ఈక్షణమ్మున పెకలింపు మనియు
పల్లెల, పైరుల పైబడి గగ్గోలు
గొలుపగా నగ్ని తగుల్చుమనియు
ఆత్మ సోదర-బంధు భార్యాదిజనుల
తలలు తెగగొట్ట, మీ అయోధ్యా
నివాసు
లడిగి రేనియు, సర్వమ్ము నాచరింప
వలయునేమీ ప్రభూ! మారు తలపు
లేక.

పవిత్రమూర్తియగు తల్లి సీతాదేవి యెక్కడ—? నీచములగు పనులు అయోధ్యాప్రజలెక్కడ!

రాముడు

భరతా! తప్పు. అట్లనకూడదు సుమా!

భరతుడు

నీలాకాశమున సుప్రకాశితము స్వయముజ్జ్వల తారామండలపు శోభ లెక్కడ— బురదలో పొరలాడు హీన కీటకము లెక్కడ?

రాముడు

నా ప్రియసోదరా! భరతా! కొంచెము నేను చెప్పునది వినుము. ఇది... మన గురుదేవులు వసిష్ఠుని ఆజ్ఞ సుమా!

భరతుడు

ఓహో! తెలిసిపోయినది, తలనెరసి, వరిగి పోయిన జటలు గడ్డములతో, భయానక స్వరూపియై, బహుకాలపు తపో వృత్తిలో— ప్రేమ, స్నేహముల సామరస్యము తీటలువారి, ఎండిపోయిన హృదయముతో అవసిష్ఠుడొసంగిన ఆజ్ఞయా యిది.

ఆ రొండి శిథిలమైన కృశకాయుడు— దయాహీనుడు, నిర్లిప్తుడగు వశిష్ఠునకు పవిత్ర ప్రేమ సంబంధ మేమి తెలియును? ఏదో గుడ్డి అన్వేషణము సేయుచు పడియున్న వశిష్ఠునకు రమణీప్రేమ, ఎంత అనునయాత్మకమో ఏమి తెలియును? కోమలమును, గంభీరమును అగు సతి హృదయస్పందనమేమి తెలియును—?

ప్రభూ! అప్రయత్నముగా, ఈ అమూల్య స్త్రీరత్నమును, పంకమున పారవేసెదరా! ప్రభూ! సాధ్వీమణియగు స్త్రీయెడల తామే ఇట్టి అన్యాయమునకు పూనుకొన్నచో, ఇక స్త్రీల నెవ్వరు సమ్మానించువారు?

అబలయు, సహనశీలయు నగు రమణిని, ఇకమండి ప్రపంచములోని ప్రతి పురుషుడును తన క్రీడావస్తువనియే తలచుచుండును. సతుల హృదయవేదన, పతులకు పరిహాసపాత్రమైపోవును. ఇక భారతదేశమున ప్రతిఇంటియందును, స్త్రీలయెడల పురుషుల కర్తవ్యమే శిథిలమైపోవును.

రాముడు

భరతా! ఈ యుక్తివాదమంతయు వ్యర్థము. నేనే కర్తవ్యమును నిశ్చయించితినో, అది అచంచలము— సుదృఢమైనది.

భరతుడు (విశ్వసించి)

ఇదియే తమ స్థిరసంకల్పమైనచో, అయోధ్యారాజ్యమున ఇక మంచి రోజులు లేవు. అయోధ్యా మహారాజు ప్రతిజ్ఞ కృతనిశ్చయమే యైనచో......

ఏమును నిశ్చయించితి
సహింపగరాని విధాన మెచ్చటన్
పూనరో రాజు లెచ్చటను
పుణ్య సతీమణి సాధు శీలవన్
మానవతీమ తల్లి కన
మానము సేయరో—పోవుచాడ్నా

కానన భూధరమ్ములకో
కంనర సీమలకో—మహాప్రభూ!
(వెళ్ళిపోతాడు)

రాముడు

భరతా! నాభరతా—! సోదరా! నీవు కఠినాత్ముడవైతివయ్యా!

శాంత (ప్రవేశిస్తుంది)

సోదరా! నేనిప్పుడేవచ్చి, ఈ అసహ్యకార వర్తను గడంగుచున్నందులకు క్షమింపుము. అంతఃపురమంతయు కలవరపెట్టుచున్న ఈ వర్త ఎందుకలన కలిగినది. అదియంతయు సత్యమేనా?

రాముడు

సోదరీ! సత్యమే.

శాంత

సత్యమేనా? ఆశ్చర్యము. రామచంద్రా ఇట్లనుచున్నావొక్క క్షణకాలముసికంఠస్వరము గద్గదితము కాలేదా? కన్నుల కాన్నీళ్ళధారలు క్రమ్మికొనవా......

రాముడు

సోదరీ శాంతా మాలకించవలయును. రాజ్యమున శాంతి స్థాపించుటకు, సీతను విడనాడుట ఆవశ్యకము.

శాంత

రాజ్యమున శాంతి నెలకొల్పుటకు సీతా వనవాస మవసరమా? రామచంద్రా! ఇదియెంత విరుద్ధము—ఇది. ఎంతటి పరిహాసపాత్రము. ఇట్లెవ్వరనిరి. మీ చెవులలో సిరిసంప్రయోగము నెవ్వరు చేసిరి?

మహారాణియగు సీత, రాజ్యమున అశాంతి కరుల నెప్పుడొనరించె యైనది! సీత, అశాంతి కల్పనకా—

ఒంటరిగా, దూరమున ఎక్కడనో రాజశుద్ధాంతమున నేత రహస్యముగా రాజ్యవిద్రోహము చేయుచున్నదేమో అరాజనీతి నాకేమి తెలియును!

రాముడు

విరుద్ధార్థములతో తీయకుము. నేడు—అయోధ్యా ప్రజలందరును, ఏకకంఠముగా సీతానిర్వాసనము నే కోరుచున్నారు.

శాంత

ఇంతయేనా? సీత ఏమి అపరాధము చేసినదో వినగోరుచున్నాను.

రాముడు

నేను చెప్పజాలను, సోదరీ! నిరుపమమైన ఏ కళంకము పెట్టుకొని వధింపగలను. ఆ నింద నీయనుమాన ప్రకారము నీవు వినకోవలదుగాదు.

శాంత

వినినమాత్రము చేత కళంకితురాలనే కొలనిరియున్న ఆత్మ్యోదను. సోదరా! చెప్పుము.

రాముడు (తలపట్టుకొని)

జానకి పతిత్వమును కోలుపోయెనట—

శాంత (అదరిపడి

ఏమి—జానకి అపతియా! మహారాజా! ఇది సత్యమా.....ప్రజలందరట్లాడిరా? వారికి మతిలేదు, నా దుస్వప్నమును, ఇప్పుడు నే నెవ్వనరెకో, సర్వజ్ఞులైనా కూడ తెలియుటలేదు.

నేను నిద్రించుచుంటినో—లేక మేలుకొనియే యున్నానో నే నేమేని స్వప్నమును గాంచుటలేదుగదా! జానకి...... అపతియా! అట్లయినచో— మార్తాండుడు పశ్చిమమున ఉదయించి, పూర్వదిశయందు అస్తంగతుడగుటలేదుగదా! చెప్పుము. పృథ్వీగర్భమునుండి పెనుగు అవిర్భవించుచున్నదేమో వెన్నెలకాలము— అగ్నిజ్వాలలు మండెనేమో చూడుము.

వాయువు, అచలమై, పర్వతములు చంచలములై, జలము రాయియై పోవుచున్నదనుడు.

ప్రభూ! పతివ్రతయనగా సీతయే యని నా విశ్వాసము. ఉదయమున వికసించిన మల్లికాంతవలె నిర్మల—తారకలవలె పవిత్ర—సదా పతిధ్యానతత్పరయగు సీతయా కళంక చరిత!

రాఘవా! నేడు నీకిట్టి భ్రాంతి యేల కలిగినదో తెలియజాలను. నీవీ నిందారోపణములను విశ్వసించుచున్నావా—?

రాజనీతిలో స్త్రీలు జోక్యము కలిగించుకొనుట ధర్మముకాదని నాకుతెలియును. తర్కించుట— ప్రశ్నించుట, స్త్రీ జాతి కుచితమైనది కాదు.

భూదేవి వలె ఓర్పుతో— దీర భావముతో సహనశీలమును జూపుటయే నారి విధి. 'కాని' నిత్యము దానికి విరుద్ధముగనే జరుగుచున్నది' వినను వాటిని చెవిసోకనీయరాదు. విరుద్ధభావములను ఎదుర్కొని సహించుటయే స్త్రీ కర్తవ్యము. స్త్రీ కేవలము భక్తి—స్నేహ— సేవాదులను నెరపును. ప్రతిఫలము వచ్చునా, రాకయేపోవును. ఆమె మందహాసముతో తన జీవిత సౌఖ్యమును పురుషజాతి చరణములపై అర్పించివేయును. స్త్రీహృదయ మెంతయేని, ఓర్పుకొనగలదు. సందేహము లేదు. కాని ......దానికేని హద్దుకలదా! సారమున్నదా......

పతియె దైవమ్ముగా భావింప,
హృదయమ్ము,
చరణఘాతముల్ మ్రొల చదిసి
నపుడు.
ప్రణయజీవన పరత్వమునకు వనవాస
శిక్షా విధంబు శాసించినపుడు
అతిదయా గుణశీల మైనందులకు
మారు
వెన్నులో బాకు దింపించినపుడు
విశ్వాస మానస వృత్తిపై న
కృతఘ్న
పాషాణ వర్షమ్ము బరపినపుడు.
కూడ—వనితలు సహియించు
కొనగవలెను
అటులె యగునేని, స్త్రీజాతి
అంతరించి
నామ రూపమ్ములే లేక. నవిసి——
చివికి
పృథ్వి, స్త్రీ శూన్యమై నశియించు
గాక!

రాముడు

తల్లీ! శాంతా! పోనీ, ఆట్లే తలంచును, ఈమూర్ఖుడగు రాముని కంతకన్న ఏమియు తెలియదు.

(కౌసల్య ప్రవేశిస్తుంది)

కౌసల్య

కుమారా! రామచంద్రా!

రాముడు

తల్లీ! నీ విచ్చటికేల వచ్చితివమ్మా?

కౌసల్య

ఇంతటి దారుణ వృత్తాంతము వినియు, అంతఃపురమున ఎట్లు నిశ్చింతగా నుండగలను తండ్రీ? నా ప్రాణాధికుడవగు కుమారా; రామా! రాజ్యలక్ష్మియగు సీతను పరిత్యజించు చున్నారు. నిజమేనా? దానిని అడవుల పాలు జేతువటయ్యా!

రాముడు

ఊఁ. (నిశ్వసిస్తాడు)

కౌసల్య

ఇది నమ్మదగినదేనా... నాయనా! నీవు న్యాయనిష్ఠ గలవాడ వందురు గదా! సీత నిన్ను ప్రాణాధికునిగ ప్రేమించు చుండెనే!

ఒకరాజాకు కూతురు, ఒకరాజునకు కోడలు ఒకరాజునకు ధర్మ పత్ని అయ్యు, సీత ఎంతటి అభాగిని అయిపోయినదిరా! అది నా యిల్లు జొచ్చినది మొదలు, ఒక్క— నాడయిన సుఖమనుమాట ఎరుగదు. తుదకు నీవే దాని యెడల విముఖుడవైతివా తండ్రీ! నీవే సీతను త్యజించితివా? నామాట వినుము నాయనా!

రాముడు

తల్లీ నీవుకూడ......

కౌసల్య

నారామా! నామాట మన్నింపుము. నా ప్రాణముల కెత్తుగా పెంచుకున్న నా తండ్రీ! నామాట ఒక్కటి చూడుము. నీవు అవివేకివి గావు. ఈ సంకల్పమును వదలిపెట్టుము. నేను నిన్ను నిరోధించుచున్నాను.

రాముడు

తల్లీ! నీవు నన్ను నిరోధింపకుము. ఏదియైన విందును గాని, ఈమాటను మాత్రము వినజాలను.

కౌసల్య

నాకంఠమున ప్రాణము లుండగా ఇంతటి అకార్యమును చేయ నివ్వను. ఇల్లెన్నటికిని కానివ్వను.

రాముడు

ఎంత సాహసము......

కౌసల్య

నీవు, న్యాయప్రియుడ వనియు, ధర్మనిష్ఠాగరిష్ఠుడ వనియు ప్రసిద్ధమై......

రాముడు

నీకు తెలియదమ్మా. ఇది, మహర్షి వసిష్ఠుని అనుజ్ఞ తల్లీ,

కౌసల్య

ఐన నగుగాక. ఈ అజ్ఞాపాలనమునందు ధర్మలేశ మిసుమంతయును లేదు. ఈ పని చేయ తగనిది. అన్యాయపూర్ణ మైనది. నే నీఘోరమును జరుగనివ్వను.

రాముడు

నే నింతకు ముందే ప్రతిజ్ఞచేసితిని తల్లీ!

కౌసల్య

ఆత్మఘాతక మైన ఈపాపమును చేయనివ్వనని నేనును ప్రతిన బట్టితిని.

రాముడు

తల్లీ! శాంతముగ యోచించి చూడుము.

కౌసల్య

నేను విచారించితిని. ఈకార్యము మాత్రము చేయ నివ్వను. ఏ నీతి నియమానుసారము గురుదేవుని అనుజ్ఞ, తల్లిఅనుజ్ఞకన్న అధిక మానని యమగునో చెప్పుము. తండ్రీ! ఎవ్వరు నిన్ను నవమాసములు మోసిరో, యోచించుకొనుము. ఎవరు నీకు మాటలాడుటను నేర్పిరి? ఎవరు దివారాత్రములు, హృదయమున చేర్చుకొని పెంచుకున్నారు. నీగురుదేవులా—? తల్లియా?

ఒక్క—పర్యాయము తల్లి అజ్ఞాపాలనము కొరకు, గురువు ఆజ్ఞ మన్నింపకున్నను పాపము రాదు. నాజీవిత మంతటిలో, అద్యంతములలో, ఇది యొక్క—టియే భిక్షాప్రదానము. ఇంత కన్నను గుర్వాజ్ఞ అధిక మైనదా? నీతల్లిని—నేడు, సీతకొరకు భిక్షపెట్టుమని యాచించు చున్నాను. ఈయ జాలవా? ఈయ జాలవా!!

(ఏడ్కరిల్లుతుంది)

రాముడు

తల్లీ! ఇదేమి... ...ఇదేమి పని తల్లీ! నీవు నేలపై మోకరిల్లి యుంటివా? నేనొక మహారాజునై సింహాసనముపై నుంటినా? నీవు— కన్నులలో నీరునించుచు, దీనురాలవై నన్ను భిక్షాదానమును గోరుచుంచి, నేను కాదనుచుంటినా?

నాకు పూజనీయురాలవు, మాతవు, మలినదూసరవేషముతో—సజల నయనములతో—మోకరిల్లి భిక్షనడగుట "నేనివ్వజాలను" అని ప్రత్యుత్తర మీయవలసివచ్చెనా?

శాంత

అమ్మా! సోదరుని మనస్సు కలతపెట్టకుము. (వెళ్లిపోతుంది)

రాముడు

తుదకు నేనేమి చేయుచుంటిని—? సత్యమును, ప్రతిజ్ఞను త్రెంపివేసెదను, గురుసమ్ముఖమున అంగీకరించిన మాటనుండి మరలెదను. ఇప్పుడే ..ఒక్క— ముహూర్త కాలములోనే, ఈ విశ్వమందంతటను, రాముడు సత్యమును త్యజించెను— ప్రతిజ్ఞను త్రుంచివేసెను. అనియె అనుకొనును.

ఏ సత్య సంరక్షణకై, మహారాజ దశరథుడు తన జీవితమును నర్పించెనో అదే సత్యమును విడనాడు నన్ను జగత్తంతయు పరిహాసము చేయును.

ఓ స్వర్గలోకపు దేవతా మూర్తులారా! సత్యమును విడనాడువాడగు అభాగ్యుడగు రామచంద్రుని రక్షించుకొనుడు— రక్షింపుడు. (మోకరిల్లిప్రార్థన సేయు చుండును)

సీత (ప్రవేశిస్తూంది.)

ప్రాణేశ్వరా? (కౌసల్యనుచూచి) అత్తా? నమస్కరించుచున్నాను.

రాముడు

నా ప్రియతమా?

సీత

నాథా! ఇదేమి? మీ వైఖరి యిట్లు పాలిపోయినట్లున్న దేమి—? దేహము కంపించు చున్నది. మీరిట్లు నేలపై పడియున్నారేమి? ప్రాణేశ్వరా! లెండు.

రాముడు

సతీ! నన్ను తాకకుము. నీవు పుణ్యశీలవు. నేను మహాపాపిని. నా పాపమున కంతులేదు. తీరములేదు నావలన ఇక్ష్వాకు వంశమునకు కళంక కాళిమము అలముకొనినది.

సీత

స్వామీ నాకంతయు ముందే తెలసినది ప్రాణేశ్వరా! లెండు లెండు, జీవవల్లభా? నా సర్వస్వమా, లెండు!

సీతకొరకు ఊరక ఇట్టివ్యథల పాలగుచుంటిరా? లెండు. మీయశస్సు సర్వదా, అఖండము అక్షుణ్ణమునై వెలుగొందగలదు.

ప్రభూ? మీరు తండ్రి సత్యమును సంరక్షించితిరి. నేను ప్రాణపతి నిష్ఠను సంరక్షించెదను. సీతవలన మీకీర్తి కిరణములు మలిన ప్రసక్తములు కావు. లెండు యశస్వీ?

నేను మందహాసముతో ఈ హృదయమును మీసమ్ముఖమున పరచెదను. దీనిని చూర్ణము నేయుచు సుఖముగా కీర్తి మందిరమునకు వెళ్లుడు.

రాముడు

ప్రాణేశ్వరీ నాకు కీర్తియా? నాకు కీర్తి వలదు.........

సీత

నాథా? సీత, మీరు ఉద్విగ్నులై చింతించుచుండుటను చూడజాలునా? ఎన్నడును అట్లు కాదు సీత మీసౌఖ్యమున కెన్నడెన విఘ్నము నేయునా? నేనీ అయోధ్య నగరమును వీడి అరణ్యములను తప్పక పోగలను.

రాముడు

ఇంకను ఈపాపపు జీవములు హృదయ కుహరమునుండి వెలుటకి పోజాలవా? నేనెంతటి పిశాచమును, ఎంతటి పాషాణమును.

సీత

నాథా? లెండు, మీముఖము మందహాసము తొలుకాడుచుండగా ఒక్క—సారి చూడవలెనని యున్నది. అంతకన్న నామనస్సులో ఏమియు కాంక్షించుటలేదు.

రాముడు

ఇదియేమి? ఈఘోరమగు తుఫాను ఎచ్చటి నుండి? కన్నుల యెదుట నీ యంధకార మంతయు ఇట్లలముకొని వచ్చుచున్న దేమి— మనస్సులో సముద్రము వలె ఏమో పొంగు లెత్తుచున్నది.

సీతా! నిజచ్చట నున్నావు—?

నా ప్రాణసతీ సీతా! —

సీత (రాముని వక్షస్థలానికి చేర్చుకుంటుంది)

ప్రాణేశ్వర!

కౌసల్య

నాయనా? రామా! (కౌసల్య అదుర్దాతో దగ్గరకు వెళ్లుతుంది)

—తెర—

తిక్కన్న

(౧౫వ పేజీ తరువాయి)

దుని నతి నన్నపాలు బుధ
తోషణ గ్రోలుట కుత్సహించెదో.

●

చేరజనివాడు గోల్వను
గారవమున మ్రొక్కి—తొరగు కన్నీరులతో
ధీరుడు సిద్ధయ తిక్కన
పోరందెగుట సెప్పివాలు బోరననిచ్చెన్.

●

తెలి చలికొండ సానువుల
తీక్ష్ణ కరాంశుల కాగ్రితెర్చు మంచుల మెనుతిట్ట నెల్లునన
చూడ భరంబయి తిక్క—యజ్వ కన్నుల నుగిరెన్ జలౌఘముల
నూన మహాబల వాతతాడితాచలమున గాత్ర యష్టగురు సంచలనంబును బొందనిట్లనన్.

●

వగవను నేను అలమున
వ్రాలిన నీకని, దుర్నిరీక్ష్యుడై
పగతుల బిల్కుమార్చుచు
దివాకర బింబము గ్రక్కజీల్చి నీ
వెగసితి వెందుబోయితో
యే నిటు పోరికి వెల్లినై మనన్
వగతును గాక నాకనచు
వంశ విభూషణ యిద్ది పోలునే

●

పలుకంగలైను నేటి పున్నెమొ
పురా భాగ్యంబొ కయ్యంపు గాథల, పల్కింపగ వచ్చియుండెనట
మద్భ్రాతాత్మ ఖడ్గంపు రూపెలయన్ బల్కెడి నంటగా తెనుగు
మత్తేభంబు దుర్గాంత వైరుల భంగించిన మాడ్కియింత నన దే
లోకంబు మెప్పింపగన్.

కవి : విమర్శకుడు

అంబటిపూడి వేంకటరత్నము



ఊహాతీతమైన జ్ఞానగరిమ సంకల్పించిన పాలనా విధానమును దాచుకొని యున్నది పంచ భూతాత్మక పట్ట మహిషి ప్రకృతి. ఐహిక జీవితావధిలో ఖేద మోదము లందొక్క దానిని దేశకాల పరిస్థితులనుబట్టి కొద్దిగనో గొప్పగనో భరించువారు ప్రాణులు. అగోచరుడైన పరమాత్మునందు నమ్మకము కలవారు కొందరు; గోచరమైన ప్రకృతినే సర్వాధి కారిణినిగా నారాధించు వారింక కొందరు, బాహ్యము అభ్యంతరము—ఈ రెండింటికిని పరస్పరమున్న సంబంధములు దృఢమైనవి. అనుభవమువం దందరును సమానులే. ఆ అనుభూతిని వ్యక్తపరచు శక్తిగలవారే కవులు.

పుష్పము నాఘ్రాణించిన వారనేకులు. తావు లీనినది పూపడంతి అన్న వారరుదు. ఉదయించుచున్న అరుణ కాంతుల భాను బింబమును దివ్యమణి యని అవందించిన వాడున్నాడు. దానినే దావాగ్ని చక్రమని తపించిన వాడును కలడు. ఈ ఆనంద తాపములు రెండును స్వతస్సిద్ధముగ నుత్పన్నములు కావలెను. చూచి నేర్చుకొనుటకు అభ్యములు కావు. ప్రయత్నముచే ననుకరింప వచ్చును. కాని, జీవము లేని విగ్రహముల కీడగును. లోకము నందుద్భవించు చున్నారు! ఒక్కరిని సర్వ విధముల బోలినవారు మరొక్కరు పుట్టరు. ఛాయాపటము లోకదాని కెనయైన వనేకములు తయారు చేయ బడు చున్నవి.

ఈ జీవశక్తిలోని రహస్య మూహాతీతము. ప్రకృతి ఏనాడెట్లు చేయునో చెప్ప లేనివాడు కవి దీనిని వ్రాయబోవు నని కూడ నట్లే చెప్పలేడు, నియమములు లేవని నే ననను. ప్రతిదినము సూర్యు డుద్భవించు చున్నాడు. కాని, ఈ నాడు మేఘములచే నావరింపబడక సాగి పోగలడను నిరూఢి ఎవ్వరకును లేదు. లోగల ఖేద మోదముల తీవ్రతలో దాగుండి కవియును తన భావములో నట్టులే సాగి పోవును ఏ కొండ కోనలనో పుట్టిన వాగు అచ్చోటనే నిలువక అవిరళ గీతు లాలాపించి అడ్డుగానిలచిన అనంత లతా తరువులను పెళ్లగించి తన గర్భమున దాచుకొని భీష్మించుకొని నిల్చు కఠిన శిలల నొడమున నే జరిగి బహు ప్రయాసలతో చేయు ప్రయాణములో నాహ్లాదమున గని ఆ పొంగులు మునింగి వచ్చెడి వారు ధన్యులు కారన గలమా! ఆ నీరములు పంకిలములే యగు నందురా! పావనములన్న తృప్తి పారవశ్యమును గల్గింపదా! ఎన్ని మోట లెత్తి పోసినను, ఎన్ని కాలువలు త్రవ్వి తీసినను యేటి మెలుపులురావు. పొంగు పురుగులం దన్ని పోడుము లుండవు. ఏటికిని పీటికిని గల సంబంధమే కవికిని కావ్యమునకును గలదు. నదియందలి వేగమే కవిలోని ఆవేదన. అచ్చటి పంకమే ఇచ్చటి నియమ భంగము. ఆ పవిత్రతయే ఈ రసపరత. తరంగిణి పర్వత ప్రాంతముల గర్జించును. ఎడారుల చల్లగ విహరించి పాటలు పాడును. అరణ్యముల రోదనము చేయును. ఒకచోట భీకరము, ఒకచోట ప్రసన్నము, ఒకచోట కరుణావహము. ఇక్లేగి మరొక్కచో నిరువైపుల; చిగురాకు చెరగు అల్లాడ నాకు కొకల ధరించి పుష్పభూషణముల పొందికలతో తరు పురుషుల భుజస్కంధముల పై నొయ్యారముగ నిల్చి విలాసహాసముల జిలుకుచు, విహంగ కంఠముల విశ్వ మోహన గానమొనర్చుచు సుగంధ పరాగముల జాట్టును వెదజల్లు లతా లలితాంగులకు విహార వేదికల గల్పించు చున్నది. కావ్య మిట్టి దందురు. అనకట్టకు ప్రక్కగ దీసిన కాలువ లున్నవి. వాని కిరుకెలంకుల నెత్తుగ బోయబడిన కట్టలు గలవు. ఆకట్టల ప్రక్క నుద్యానవనములు పెంచబడినవి. అవి చుట్టును కంచెలను వైచుకొనినవి. కావి, తండోప తండములుగ వచ్చు హరిణ పాంథుల కాతిథ్య మీయ గలవా? చీకు చింతలు లేక ఒక్క చిలుక యిల్లాలు కడు పార విందారగించుటకు వీలున్నదా? ఆ నదిలోని వేగ మిందు కానరాదు. ఆలతా తరువులందలి ఔదార్యాదు లిందు చిక్కవు. ఆవేదన లేని కావ్యము ఔదార్య వేదికల నిర్మింప లేదు.

నదీ ప్రదక్షిణ మొనర్ప లేచిన యాత్రికుడు తీరముల నున్న సర్వ క్షేత్రముల దిలకించి నే-తిలకించి వీలయిన చోటుల విశ్రమించి, ఆ స్థానములు సమర్పించు సత్కారముల గ్రహించి యాత్రను సాగించినచే యాత్రాఫల మబ్బగలదు. లేనియెడల వృథా ప్రయాసమే యగును. ఏది ఆ నది నిర్మించిన దివ్యస్థానమో, ఏమూల నందన సౌందర్యము తాండవించునో అచ్చోటు గాంచని యాత్రికుడు గ్రుడ్డివాడన్న దోష ముండదు.

కన్నుగల యాత్రికుడు మంచి విమర్శకుడు. సూత్ర వలన ఫలము అనేకము లున్నవని నే నొప్పు కొందును. హృదయమున కాహ్లాద మిచ్చు చోటుల కొరకు వెదకులాడుకొనుట యతని విధి. నది అతని కొరకు క్రొత్త బాటను సృష్టించుకొనదు. ఎత్తులు పల్లములు చూచుకొనియే అది సాగిపోవును. పోయిన దాని తీరముల నిలచి చూచు ఓపికలేని యాత్రికునకే పూతీవయును గానరాదు. అవ్యాయత్తుడైన పాంథున కే మధుర స్వరమును జెవికెక్కదు. ఒడ్డు పంకముతో నిండి జారుచుండును. అకృతి భీకరముగనుండి భయ పెట్టును. తిట్టి తిరిగి పోయిన వానికై పాట జాలించదు. బాట నాపికొనదు. దూషణ భూషణలకు చెవియొగ్గదు. కవి జీవించినను గతించినను స్పష్టమై భువిని నిలచిన కావ్యమును మార్పుటలో అర్థములేదు. రసవంతమై ఆవేదనగల కావ్యమును గూర్చి కాని కాలువలవంటి కావ్యముల గూర్చి నేను వచించుటలేదు. కాలువను జూచి నది యని ఎవ్వడును అనడు. అటులనే నదిని జూచియును కాలువ యనుట బుద్ధిలోగల జడతకు తార్కాణము. ఎట్టి కవియును తన కావ్యమునందెల్ల యెడలను రసమును సమానముగ నిర్మించుట కానము. నిజమైన కవిత్వ మెట్టి గ్రంథమునం దైనను ఏ కొద్ది ప్రదేశమునో ఆక్రమించుకొని యుండును. ఈ విషయమున "రస్‌కిన్" చెప్పిన వాక్యముల గ్రహించుట యుక్తము.

"దయాళుత్వము, నీతితో ఒనర్చబడిన ఒక వివేకి ఏ కొలదిపాటి సారస్వత సేవనైనను మనము, అజ్ఞాని యొక్క కావ్యముగా, కళాసృష్టిగా పరిగణించ వలయును. అటువంటి సేవ యెల్లప్పుడూ కృత్రిమమైన కొన్ని అప్రస్తుత విషయములతో సమ్మిళితమై యుండును. కాని అస్పష్టిని న్యాయముగా, సహృదయముగా పఠించినయెడల పాఠకులు దానిలోని విశిష్టతను కనుగొనుట కవకాశము లేర్పడును, ఆ విశిష్టతయే ఆకవియొక్క కార్యమని నేను నిశ్చయముగా చెప్పగలను."

కవిభావమును గ్రహించుట కన్నివేళలయందును అప్రమత్తుడై యుండుమని అతడే తిరిగి ఉద్బోధించుచున్నాడు.

"రచయిత యొక్క సద్భావమును చూరగొనుటకై పాఠకుడు యెల్లవేళల సునిశితమైన మేధస్సు కలవాడై యుండవలయును. పాఠకుని మెదడును పదను పెట్టి తపింపజేసిననే కాని వానికి విషయ పరిగ్రహణమునకు అర్హత కలుగదు."

అకృతింగన్న కావ్యము తన సౌందర్యాదులచే నేమి, మాధుర్య సంపదచే నేమి, జగతీప్రమోదము నిచ్చి మెప్పుగొని, తన చెంతకు లాగుకొను శక్తికి దిరుమే బాధ్యమైనది. కవికెట్టి సంబంధము నా కావ్యమున ఉన్నదనుటకు వీలులేదు. అతని చుట్టరికము వదలిపోయినది. దిద్దితీర్చబడిన చిత్రపటమును గాంచి తన్మయ మొందువాడు చిత్రకారు డెవ్వరని యాలోచించుచుండు నంత అవకాశమును గూడ కలిగి యుండడు. అది ఒకప్పు డాతని తలపునకు సయితము స్ఫురింపదు.

నవమాసములు భరించి, ఎన్నడు కలుగునని మక్కువపడి కడు ప్రయాసమున తల్లి బిడ్డను గనును. అట్టి సుకుమార శిశువును గాంచి ముద్దుకొనుట కిరుగుపొరుగుల యిల్లాండ్రు పెక్కురటకు చేరవచ్చును. బాలకృష్ణునికొరకు గట్లు గోపికాంగనలు చేరిరి. కాని, విషము ద్రావి ప్రాణములహరించు నుద్దేశ్యమున నా బాలుని బాహువుల నందుకొన్నది పూతన. దాని కన్నులకు శ్రీకృష్ణుని శ్యామల వర్ణము వికృతముగ గన్పట్టి హృదయముల గరగింపలేక పోయినది. దేవకి కన్న కుమారుడు కృష్ణుడు. అతనియందు తన్మయమునొంది పెంచుకొన్నది యశోద. కవి దేవకి వంటివాడు. రస మెరిగిన పాఠకుడు యశోద వంటివాడు. వంకలనే చూచు విమర్శకుడు పూతనవంటి వాడు. పాఠకుడు మొదట తన్మయమునొంది పిదప విమర్శనమునకు గడంగవచ్చును. కృష్ణుని దండించినది యశోద. ముద్దు పెట్టుకొని మైమరచి నాజన్మము సార్థకమైన దనుకొనిన దెన్నిరో సారులు. అట్లే విమర్శకుడును ముద్దు లెరుగని గ్రామాలువంటివాడు కారాదని నామనవి. విరుద్ధముగ కావ్యమును సృష్టించువారున్నారు. అది మనోరంజకము కాకుండునాడు మిక్కుటముగు ధనమును వెచ్చించి తీసిన కాలువకు నీరెక్కనట్లుండును. తన గ్రంథము, వికార్ ఆఫ్ వేక్‌ఫీల్డునకు ముందు గోల్డుస్మిత్ చెప్పుకొన్న తొలిపలుకు నాలికపుడు.

"ఒక కావ్యము యెన్నియో దోషముల కూడలియైనను, మనము ఆదోషములను మన ప్రతిభా విశేషాదులవల్ల సొబగులుగా నిరూపింపవచ్చును. కాని లాభము? కొన్నివేళల బహుళ దోష భూయిష్ఠమైన కావ్యము రసానందమును పంచిపెట్టవచ్చును. కావ్యము దోషరహితమైనప్పటికీ పాఠకులు విసిగించుట కూడా సాధారణముగా మన మెరింగిన విషయమే."

జీవశక్తిగల కవికనిన కావ్యమును మూడు ముక్కలలో తేల్చుట చాలదు. వంకలుచూపుటవలన నూతన సృష్టులకు మార్గమును జూపుటయే యగును. ఆయినను మెరుగులను జూపకున్న ఆ కావ్యమునకును రసజ్ఞ లోకమునకును ద్రోహ మొనర్చినట్లే యగును. కావ్యము ముందు, విమర్శనము వెనుక. పువ్వు లసంఖ్యాకములు, ఒక వనయందు మరందముండును. లేదా, పరిమళముండును; కాదేని సౌకుమార్యముండును. అట్లును కానిచో వన్నెయేని దర్శనీయముగనుండును. ఏయంశమునందది జీవకళలను నింపుకొన్నదో దానినిజూపి తక్కంగల లోపములను దూషించినను విమర్శకుడు దోషి కానేరడు. విమర్శక శిరోమణియైన మ్యాథ్యూ ఆర్నాల్డు పలుకులను కొన్నింటి నిప్పట్టున తిలకింప గోరెదను.

కళాసృష్టి, సమీక్షాశక్తికి పై మెట్టు*

ఈతడే బైరన్ కవిని విమర్శించుచు.

బైరన్ శైలిలో ఉపేక్ష, అజాగ్రత్త పొడ సూపుచుండును. సరియైన పదమును సరియైనచోట వాడక ఈకవి రసజ్ఞునికి సహజముగా అలవడు మధురాతి మధురమైన శైలిని అజాగ్రత్తగా నశింప జేసికొనినాడు. సరియైన పదముల కూర్పు అతని శైలిలో కన్పట్టనందున, రసజ్ఞతకు తోడుగా అనాగరికత కూడా యున్నదని నేను దృఢముగా చెప్పగలను.

అని రంధ్రాన్వేషణము చేసి యీపదిం చియు,

బైరన్‌లోని వర్ణనాతీతమైన ప్రతిభ, ఉత్సాహానికి తోడుగా, ప్రకృతిని, మనస్తత్వాన్ని అర్థము చేసుకోగల గొప్ప ఉపజ్ఞత అతనిలో సర్వదా జాగరితమై యున్నటుల కన్పట్టుచున్నది. కొన్నివేళల ప్రకృతియే కవి ముఖోద్దీపనకు దోహదమిచ్చి వర్డ్సువర్తుకు వలనే బైరన్ లేఖినినికూడా నడిపించునా యని పాఠకులకు సంశయము కల్గకమానదు.

రచనలోని తరుపులను తన్మయ మొంది పలికినాడు. కృల్లి కవీంద్రుని విరచించుపట్టు సయితము అతని కావ్యములందలి మాధుర్యమునకు కృతజ్ఞతను చూపుచునే

"వాచా మగోచరమైన సుందర
దేవ మాత"

యని పొగడకుండ లేక పోయినాడు.

"కీట్సు" కవి వ్రాసిన "ఈవ్ అఫ్ సెంటు ఆగ్నెస్" ను మొత్తముపఠించినను, "మేడలైన్" ను టంగ్లస్ సైటింగేల్ "తో పోల్చినచోట విశ్ర మించి పారవశ్యమొంది అకలికి అత్మార్పీవాద ము అర్పింపని పాఠకుడు రసజ్ఞుడు కాడనుటకు సందియము లేదు. కూల్‌రిడ్జు తన "క్రిస్టాబల్" లో నొక రాత్రియందలి మసక వెన్నెలలో ఆకులు రాలిన చెట్టును వర్ణించుచున్నాడు. గాలి ఏమాత్రమును కదలుటలేదని చెప్పదలచి, చెట్టు కొనకొమ్మకేరి ఒంటరిగ నాట్యమాడుట కల వాటుపడిన పండుటాకునకు మౌనము ను గల్పిం చి చెప్పెను.

ఈ ఘట్టమున తీర్థస్నానమాడక దాటిపో యిన యాత్రికుడు వ్యర్థుడనుటకు జంకను. సమ స్త పుణ్యక్షేత్రములను జూచితినని వాడు కాశీ క్షేత్రమునుమాత్ర మెరుంగనన్న వో నుండు నంత విభ్రాంతియే ఇప్పటునను తోచును. ఆంధ్రకవులను సయితే మొక్కింతనే పారా ధించను. ముక్కుతిమ్మన్న పారిజాతాపహరణ మును జదువువాడు ఎచ్చోటను అక్కయును విల్పకుండినను ఉదకా కవితల్లజాని భావ గాంభీర్యము ॥ వెల్లడించు

"అరదమునెక్కి కేతన పటాంచల
చంచలమైన తాల్మితోఁ
దురగ జవంబు మున్గడవఁ
ద్రోచి కడంగెడు తత్తఅంబుతో
దిరిగెడు బండికండ్ల పగిదిన్
భ్రమియించు మనంబుతోడ నా
హరిసనుదెంచె సత్యసము
దంచిత కాంచన సౌధవీథికిన్"

అను పద్యతీరమువం దాగి, రథవేగాతి శయము ధ్వనించుటతో పాటు వ్యంగ్యములగు చున్న శ్రీకృష్ణుని, సత్యాదేవిపై, ధీప్రీతుల కాశ్చర్య చకితుడు కాకపోయినచో ఆకావ్య రసమును పూర్ణముగ గ్రోలలేడు. విశ్వనాథ సత్యనారాయణగారి "వేనరాజు"ను చూచి తిని. కొంత విసుగుతోడనే గ్రంథమును ద్రిప్పి వేయుచుండ—

"కలువపూవులోని పచ్చలదిమ్మచుట్టును
ముసరి తుమ్మెదగమి మోసి నట్లు
మెత్తైన యిసుకలమీద సన్ననసీటి
పొరజాలు ముర్మర పుట్టి నట్లు
తల్లి లోరెక్కలో దాగి వెచ్చగ నంచ
కూన క్రొమ్మెడ వంచి కూసినట్లు
లేవెదుళ్లపొద వాలించి పొలాలపై
నుండి వచ్చునగాలి యూదినట్లు
ఏపురాజన్మసంస్కారమో! పరిణత
మై స్వయంగ్రాహమందినయట్లు
మంచు
గొండతెల్లని కొమ్మున గూడు కట్టు
తుమ్మెదలపట్టు తేనియల్ తొణికినట్లు"

అను కేదారగౌళ రాగమందలి ధ్వనిసౌం దర్య ఘట్టమునకు చేరితిని. ఈ పద్యమునకన్న ఆంధ్రములో నింకేమున్నదో నాకవసరము లేక పోయినది. కావ్యాంగన ముఖమచ్చలు దర్శించి నట్లాయినది. అబ్బూరివారి ఊహాగానమునందు ఊరల మృప్రసన్నమైనది. అందలి కుటీరము పరిసరముల నొక్కమారు విహరించి పోదము.

పూవులు పుష్పించు పోలిక, చనువులు
విప్పిచూపెడు మురిపెము లు గలిగి
అలతి త్రోవలోన నడగిన యభినవ
సౌందర్యముల వికాసములు గలిగి
తెలిలెడు మున్నీటి కలుపుల డాగిన
యన్యోన్యముల కన్వయమ్ము గలిగి
అలజడినొందు ప్రాణుల కష్టగతులకుఁ
దాపోపశమన వృత్తములు గలిగి
లోక పరిణామగీతు లల్లుకొనియున్న
భారతీసుందర కుటీర పరిసరముల
ప్రొద్దుపుచ్చుటకన్న నే పుణ్యకృతులు
వేయుకలిగెడు విద్యాకుమారకులకు?

ఇంకను వీరి "పూర్వప్రేమ" లోనికి ప్రవేశింపుడు.

"కడ తెరుంగగ జాలని కరకు గతుల
హృదయ పారావతమ్మెగిరి చనకుండ
ఆశ్రయమొసంగు నాకులాయమవునీవు"

కులాయమా. కాదు. కవితాంగి దేవాలయ ము. పారావతములవలె పాఠకులీ భావాశ్రయ మున విశ్రమింపకుందురా. ఆచార్య రాయప్రో లువారి స్వప్నకుమారములోని "వకుల ప్రేమో దంతము" వించుక యాలింతము.

"ఎండలో మాడిపోవు లే యిగులరసి
ఏడ్చు" చున్నవి.

"పంకజము" న కున్న వాత్సల్యమును గుర్తిం చితిరా?

"దప్పిగొని చేరిన మిళింద తనయులకును
పూలపాలిచ్చి చీకట్ల బోవకుండ
కగుపులో దాచుకొనుచున్నది.

సున్నితమై సుకుమారమై ముగ్ధమై మదిసెడ బాయనట్టి వదనమెత్తిన వీరి "తృణకంకణ" నాయికను జోహారని పోదము.

తనగుణాలతలు పూచిన శోభలోయనఁ
జిలుపవ్వు వెన్నెల చెండ్లువిసరఁ
దన మనోలీలఁ గాంచిన రాగమధువనఁ
బలుకు బంతులు పూలపాలనీయఁ
దనమృదు ప్రణయమందిన విభ్రమంబన
నొలపుఁజూపు వలపుటురులు పన్నఁ
దనసీతి భావనల్ గను నూత్నకళలన
నడలు ప్రాయంపుఁ బోకడలుసూపఁ
గనులనలవాల్చి పాతితాతురములతోడ్కఁ
గాంచియును గాంచలేని శ్రీకంఠికొనలు
పెడలవాలిక లొలయనిల్చెడు, త్వదీయ
మార్గ్యమెడబాయలేదు నామదిలతాంగి

పాండిత్య దృష్టితో కావ్యమునుజూడ ని రుష్ట మనిపించుకొనుటకొక్కటియునుండదు. పిల్లలమర్రి పినవీరభద్రుడు "ఎత్తుక" అని ప్ర యోగించుట తప్పనివారు కొందరు. వారికొరి కలను బట్టి "కాని" కి "కా" దేశం అంగీకరించ వచ్చునివారు మరికొందరు. "ఝరీ" అను పద మును "ఝరిణి" అని దిద్దుకొన వలసిన దని ఆజ్ఞాపించినవారు కొందరు పండితశ్రేష్ఠులు: కాని, "ఝరీ" అని వాడిన పూర్వకవుల ప్ర యోగములను జూపి పైవారిని చిచ్చికొట్టి "వైయాకరణ పిశాచాః పలాయంతే ప్రయోగ మంత్రేణ" అని నవ్వినారు మరికొందరు ప్రాజ్ఞులు. ఈసంఘర్షణము, ఈ సమ్మర్దము, ఈ వాక్కలహము — కవిని బాగొనర్చుచున్నవా? కవికి ఉపకారమొనరింప గలవా? రాబోవు కావ్యముల కుపకారముకు కొంతవరకును చేయ గలవన వచ్చును. కాని, ఒక్కవిషయము. కవికి వాక్కుండవలెను కాలము పరిపక్వము కావ లెను. ఈరెండును తటస్థించుట మర్లభము, ఈవిషయమున అర్నాల్డు

వాఙ్మయ ప్రపంచములో యొక
అపూర్వసృష్టిని రచించుటకై
రెండు ప్రత్యేకశక్తుల సమ్మిళిత
మత్యవసరము. వానిలో ఒకటి
మానవశక్తి, రెండవది కాలపరి
పక్వత. కాలముపరిపక్వము కాని
ది మానవయత్నము వ్యర్థము
కాక తప్పదు.

అని పరీక్షించి చూచినాడు. తాను కవిత్వ మును వ్రాయజూనినాడు. కలము సాగినను కాలము పరిపక్వము కాలేదనుకొనినాడు. వర్డ్సువర్తును అనుకరించినాడు. తుదకు విరమిం చుకొని విమర్శనమునకు గడంగి కవి తనకంటె అగ్రగణ్యుడని ఒప్పుకొనినాడు.

కావ్యకుసుమములోని మరందమును గ్రోలు టకు దప్పిగొనియున్న తుమ్మెద యయ్యెనా విమర్శకుడు అతని పిపాసతీరుటకు సందియము లేదు, కాని, వాసన గిట్టవలెను, పసిపాపకు పాలు జీవశక్తి నిచ్చినట్లు శాకపాకములతోడి అన్నమీయజాలడు. అన్నముదిన నేర్చినబాలుడు కేవలము పాలతో మనలేడు. సినిమా జూడ వచ్చినవారలకు పూర్వపక్ష సిద్ధాంతములతో కూడిన వ్యాకరణోపన్యాసమునిచ్చి మరలిపొమ్మను కెట్టి సాగను. విందారగింప మడిగట్టు కొనివచ్చి కూర్చున్న బందుగులకు విడెములిచ్చి వడ్డన మానిపైచిన నెంతటి పరువు. లేజవ్వన మున వేదాంత తత్వములను పాడుట సహ జము, ఏ వయసునందేది రుచించునో అట్టి వస్తువును స్వీకరించుట యుక్తము, రఘువంశపు రాజులీ మార్గమున నడచిరి.

"శైశవేభ్యస్త విద్యానాం
యౌవనే విషయైషిణాం
వార్ధకే మునివృత్తీనాం
యోగేనాన్తే తనుత్యజాం"

ప్రకృతి నారాధింపగోరిన అర్నాల్డ్ వర్డ్సువర్తు ను మెచ్చి

వర్డ్సు వర్తు వాఙ్మయ ప్రపంచ
ములో తనను అరాధించు కొంత
శిష్య బృందముతో కూడుకొనిన
అధ్యాపకుడని మాత్రమే మన
ము నంతసించుట సమంజసము
కాదు. అతని కవిత్వపు పోకడ
లను పూర్తిగా పరిగ్రహించు
వరకు మనము సంతృప్తికూడా
జెందుటకు వలనుపడదు. అతని
కవనము ఆంగ్ల వాఙ్మయమున
కు ఒకప్రత్యేక ఈవి యని నేను
వక్కాణించి చెప్పగలను. వర్డ్సు
వర్తు మానవాశయముల పరివ్యా
ప్తికై న్యాయ యుక్తమైన
మార్గములను కనిపెట్టి జన బా
హుళ్యమునకు శాంతి, స్థిరత్వము
చేకూర్చిన మేధావి.

అని సవిమర్శముగ బల్కినాడు. కాని, కథానికలలోని సౌందర్యముచే నాకర్షింపబడి పల్కినారంభించిన మహ్యాస్‌వాకర్

"వర్డ్సువర్తు అధ్యాపకుడుగా బో
ధించుటకు ప్రయత్నముచేసి కవి
త్వమును నాశముచేసికొనినాడు"

అని ధిక్కరించుటలో మనమాశ్చర్యపడ వల సిను లేదు.

పింగళి సూరన్నను కళాపూర్ణోదయ సంద ర్భమున విమర్శించిన కట్టమంచి రామలింగా రెడ్డిగారి వాక్యములు ప్రతిభా సమన్వితములు. అందు యథార్థదృష్టి ప్రజ్వలించినది. వ్యక్తిగత మగు పక్ష స్వీకరణము పొడ కట్టదు.

చూడుడు: "మధుర లాలసా చరిత్రము మొదల
అగు భాగములలో గిల్పనా లోపములు
పెక్కుగలవు,—సంభాషణ మూలమున
కథకు నభ్యుదయము గల్పించుట మొదలగు
కవితా కష్టములన్నియు నీ ఘట్టములను వచ్చు
నరికి సూరన్నలో నుండక లేచి పోయినట్లు
న్నవి. ప్రతిభలేని పొడుకొంపలీ భాగములు
నిరర్థక పద్యపూరితములు—"అని నిరసిం
చియు "పూర్వ భాగము అమేయ ప్రభా
వము, దానింగూర్చిఎంత నుతించినను అత్యుక్తి
గలుగదు. అందలి కల్పనలు, సందర్భ
ములు మహేంద్రజాలము లట్లు ఆశ్చర్యక
రములు, శైలి ప్రావీణ్యమన్ననో వాచాతీ
తము. మౌనముగ గ్రోలి హృదయము పర
వశముగా నానందింప వలయునే కాని,
మాటల దమి యాలదు. పాత్రముల వచ
నములు మధుర సుధా ధారలు," అని తన్మ
యుడై పులకించి పలికినాడు. కాని ఏలనో
స్తుతి గీతిని పాడలేదు. మాటలు మాత్రమే
కాక పాటలనేర్చిన కవితాచార్యుడు
"పొలమును సాగదున్ని పసి మొక్కలు
నాటి ఝరీపయస్సులన్ మెలపుగ ద్రిప్పి
పెంపు గమనించి సుపర్వ విపాకమందు
కోసి, అలితపుం బరంజముల జిక్కిన
పాలకు గాచి కర్కరో పలముల దీర్చి సీ
తెనుగు నాకిలు మూరన కావ్య పుత్రికల్"

అని గొంతెత్తి పంచమ స్వరమున పారవశ్య ములో పాడినాడు.

కవిత్వము అదిమి పట్టినను ఆ విరులు తేలి పైకుబికి వచ్చును. కృష్ణ ఒడ్డున చెట్టు నీడ గూర్చుండి, ఎండ మెరుంగులకు తళతళ లాడుచు అడ్డున్న రాళ్ల నలన పైకుబికి చిందు చున్న నదిలోని నీటి తుంపురులను పరికించుచు ఒక చదువురాని రైతు తన్మయమొంది నవ్వుచు "కిష్టమ్మ తల్లి సూర్య భగవాన్లపైన

మల్లె పూలు పోసి పూజ జేస్తున్నదండీ" అనినపేళ చెంతనున్న నాకతని పాదములపై శిరసుంచ దలపు గలిగియు మనసును మాత్రమే నిలిపి కృతజ్ఞుడ నైతిని. ఔరా! కవి ఎక్కడ ఉన్నాడు? కవిత్వ మెట్టిది! నియమములకై గ్రుద్దులాడుకొని బంగారు నలుసులను ఏరుకొ నక గనులలో దూరిన పనివాండ్రు కాలమును కాయమును పాడొనర్చుకొందురు గాని లాభ మును పొందనేరరు. ఆ నలుసుల చేరినప్పుడే పృథివి రత్నగర్భయనియు కావ్యము సుధారస భాండమనియు తెలియ గలదు. అది కవిత యదృష్టము. కాక పాఠకుని అదృష్టమే అవశ్య మయునో! విమర్శకుని చరిత్రార్థ నంటి బాధ్య

లేలున్నవి. అతని పని కత్తితో సాము వంటిది. అన్య హృదయ భావములను కనుగొనుటయందు జాగ్రత్త పడవలసి పెుక్కావోని తూపులవంటి చూపులతో చూడనేర్చి యుండవలెను. ఐంద్ర జాలికునట్లు అమూల్యవస్తువు ననుపయుక్త పదార్థమునుండి ఏరి చూపెట్టవలయును.

ఇక కవియందురా! అతని నిర్బంధించుటకు హక్కెవ్వరికును లేదు. ఇట్లంటివని విశ్రాంతి నొందకూడు. అతని ప్రపంచము నించుక విలోకింతము. భౌతికానుభవమును బట్టి హృదయము స్వంతముగ నిర్మించుకొన్న లోకమున నుగ్నమైన తృణమున రసన కెవ్వన కేకవేయును. ఆకేకలో కవికిని బాధ్యతలేదు. అకలియైన పసి బిడ్డ సెంత లోలబాడి చిచ్చి కొట్టినను ఏడుపుమానదు. ఆ కేక అట్టిది. అది ఒకరి కొరకు వేయబడునది కాదు. వద్దన్న ఊరకుండునది కాదు. మాధుర్యము లేదన్న మానము వహించునది కాదు. ఆ హృదయ మనుభవించుచున్న అనుభూతి కనుగుణ్యమైన స్వరమున అది రవళించును.

ఇప్పట్టున కోల్రిడ్జు తనహృదయమును విప్పి చెప్పకొన్న సువర్ణాక్షరములను పఠింపగోరెద.

నేను నా రచనల ద్వారా, కీర్తిని
ధనలాభము నభిలషించను.నాది
ప్రతిఫలాపేక్ష రహితమైన
నిష్కామ కర్మ. కవిత్వమే
నా ప్రయత్నములకు బహుమా
నమని నా దృఢనమ్మకము.

కీట్సు కూడ తనకేపనికి సాగనీయక మాటిమాటికి అడ్డు వచ్చుచుండిన కవితను "డెమన్" అని వర్ణించినాడు.

ఇట్టి కవి కుటుంబమునందును భిన్న భిన్నము లగు ప్రకృతులున్నవి.

అందరహితమైన, నీచ ప్రసూ
నపు మామూలు చలనము
సైతము నాలో కొన్ని వేళల
విషాద కరమైన భావములను
రెకెత్తించును.

అను సిద్ధాంతముతో ప్రకృతికి దాసుడై

ప్రకృతి ఆచార్య పీఠము నధి
ష్ఠించి ప్రబోధించుట వలన
నాలో గొప్ప సంచలనము కలి
గినది. సున్నితమైన భావ పరం
పరలు బయలువెడలి హృదయ
మునకు శాంతి చేకూర్చినవి.

అని సంతృప్తిని బొంది జీవించిన వర్డ్స్వర్తుకు ఉత్తరముగ్రాయుచు చార్లెస్ ల్యాంబ్.

నీ స్నేహ మాధుర్యము నా
స్వాదించుటతప్ప, నేను యిప్ప
టులో ఒక గొప్ప పర్వతము
చూచుట కభిలషించను. నేను
లండను నగరములో ఆనంతమై
న ప్రేమపూర్వక సంబంధము
లను కల్పించుకొని జీవితమును
ఆనందమయముగా గడుపు చు
న్నాను. నవపర్వతి తటాకాదు
లందు మీవలె నాకు ఆసక్తి లేద
ని నేను నిశ్చయముగా చెప్ప
గలను.

అని తనకున్న నవపర్వత తటాకాదు లందలి వైముఖ్యమును ప్రకటించినాడు.

ఏకాంతమున నాలుకలేని పదార్థములతో సయితము సంభాషించి బ్రతికినవాడొకడు. సంఘ జీవనమున రుచిగలిగి అచ్చటి మానవకృత్యములలో గనుపట్టు మహత్తర విచిత్రములలో జీవించినవా డింకొకడు. ఇద్దరును కవులే. కారణమట కెవ్వరికిని నోరాడదు. భావము లందు భేదముండవచ్చును.

"ఏకోరసః కరుణ ఏవ"

అనినాడు భవభూతి.

శృంగారమును ప్రధానముగాగొని "మేఘదూత" నపూర్వముగ జిత్రించినాడు కాళిదాసు. "మేఘేమాఘే గతంవయః" అను లోకోక్తిని స్పష్టించుకొనిన ౧౨౦ శ్లోకములుగల ఖండకావ్యమునందలి యంశములు విరాగులకు రుచింపకుండినను మహాకావ్య బిరుదమే ప్రతిబంధకము లేకయే సిద్ధింపలేదా!

ఉపమానములేక అడుగుదీసి అడుగుబెట్టని కాళిదాసు మార్గమువేరు. అర్థగౌరవముతో తీరిగ పదముల గదలించు భారవి బాటవేరు. మాడవబాట ద్రొక్కిన మురారినడకవేరు. నిర్గుణమార్గమును నిరూపించి అద్వైతమందండక తిరిగిన శంకరాచార్యుని

"భజ గోవిందం భజ గోవిందం
భజగోవిందం మూఢమతే"

అను గీతములపై వేదాంతులెన్ని వివాదములలెంచుకొన్నను గసజ్జాడారసన చేసిన రావము నే ఆలకించి పారవశ్యము నొందును!

శ్రీకృష్ణునితో వియోగమును బొంది రాధ అనుభవించుచున్న దుఃఖావస్థ నొక గోపికచే బల్కించు జయదేవు వాక్కు నాలింపుడు.

"స్తనవినిహిత మపి హారముదారక
వ్యాళి గళితిమివ............"
"త్యజతి నపాణి తలేన కపోలం"

ఆ దేవి మెడనున్న హారమును సర్పమనుకొనుచున్నది. ప్రియుడు పజ్జ లేనియెడ విచిత్రాభరణము విషతుల్యమన్న భావమును పొదిగిన పాట ఆర్ద్రకంఠమునుండి వినుడు. కపోలము నఱచేతబట్టుకొని వీడుట లేదట.

ఈరీతినెన్నియో గీర్వాణ విపంచికలుమ్రోగుచున్నవి. పాటలేమి, పద్యములేమి, పదములేమి! కవిబ్రహ్మను నియమించు శాసకుడెవరు?బంధింపబడి పంజరమందున్న కోవెల పాటలు బాహ్యకరములగునుగాని మావి గున్నపై మందానిలముతో శ్రుతి గలిపి కేకలిడు కోకిల లేసెబాకళలనే తొల్గించగలదు. ఇట్టి వాకలెన్ని ప్రవహించినను అన్నియు సమానములనుటయే నాయూహ. అందరును పఠిన ఆవేదనము లోని స్మృతి యొక్కటియే. భగవానుడనువాడొకడున్నాడని నా రచేకులు తత్త్వజ్ఞులు. దేవుడు లేనేలేడని జాతి నంతటిని నాస్తికముగా తయారొనర్చుటకు విద్యాలయముల నిర్మించి నేడు పనిచేయుచున్నారు. రష్యాలోని వయజ్ఞులు పరలోక సౌఖ్యములపై ప్రేమనుంచుకొని ప్రకృత భోగాను భవనము నుండి మరలి పోకు మన్న ఉమర్ ఖయ్యాము, నాడు తిరస్కరింప బడియు, ఆరువందల సంవత్సరములకు పిదప నేడు పరమ పావనమూర్తిగా పూజింప బడుచున్నాడు. గ్రామ్య పద మన్నమండి పడి కంకణ ఘంటికల మ్రోగించిన పండితులు ఈనాడు మామూలు మాటలలో మహత్తర వ్యాసముల నొల్కించు చున్నారు. పల్లె కూతలలో ప్రస్తరింప బడిన "యెంకి పాట" అందలి భావమాధురి ప్రబంధకర్తలవిస్మరింప లేయును. చూడుడు.

"కన్నీరు నీకేల సెందురూడా
కనికారమే నాన సెందురూడా"

యెంకిపిల్ల వియోగమున విలపించుచు చంద్రునిలో లీనమైనది. చంద్రుడు జడవస్తువుకాడు. ఆమె కాప్తమిత్రుడు. తనఘోషను వెళ్ల బోసుకొన్నది. చంద్రుడు విన్నాడు. పోరా! కన్నీరు కార్చినాడట అందులకు సహించక జాలిబొంది కృతజ్ఞతనుజూపుచు "కనికారమే నాన" అని పరమపావనమైన ఉదార భావమును క్రుమ్మరించిన దామె. వంకలా! తప్పులు పట్టుటయా ఈపాటయందు! "నాన" "సెందురూడా" ఈ పదములు వ్యాకరణ సమ్మతములు కావని పిడివాదములతో ధిక్కరించుకొనువా రీ పాటను తిలకించినచో కవితాంగియే కన్నీరు గార్చును.

మైమరపులేని కవితలో మాధుర్యమును సాధింప నేరము. అమరపులో లక్షణములే జంకి జారిపోవచ్చును. పదములే బయల్వెడలక కొన్ని దాగియుండవచ్చును, భావలత ఏకాంతమై తన ముద్దుమోమును జూపి అంతఃపుర స్త్రీవలె సిగ్గుతో మరుగున కరుగవచ్చును. ఆంతమాత్రమున కావ్యమును నిరసించుటలో సోమరితనమే కల్లడియగును. ఆవేదనబట్టి అందముండును. అదృష్టమునగాని ఆవేదన లభింపదు. అగోచరమై ప్రకృతి మాత చేతులలో నున్నదా యదృష్టము. ఆ ప్రకృతి ప్రసన్న రాలేయయ్యెనా పదములను నేర్చుకొనుట లెక్కలోనిదికాదు. నేర్చినవే సరిపోవును. సరిపోవు పదముల చక్కగ నేరుకొని సరస భావములతో సహజ ప్రసవంతియగు కవిత సాగి పోగలదు. అవనికలోని వాజాకు, ఆ ఒయ్యారములోని ఒప్పిదమును, ఆ కడకంటి చూపులలోని గట్టిదనమును, ఆ కులుకులోని కోమలత్వమును ఆకటాక్షములో దాగిన కారుణ్యమును చూచి గ్రహించి మెచ్చి తలయొగ్గగలవాడు రసజ్ఞుడు. తట్టెడు సొమ్ములద్దినట్లు దిద్దుకొన్న కన్నులులేనికాంత కనకసౌధమందున్న నేమాయె. భువనమోహినియై పుస్తెతో పూరిగుడిసెయందు కాపురముండు పూబోడి పుడమికంతటికిని అలంకారమణిగా పూజింపబడును.

సౌందర్య పిపాసువుతీ యిందులకు సాక్షి.

విపంచి

వసంతమున "మధు మారుతమున పలికి కోకిల గళాన" మారు మ్రోగిన విందుగీతములు.

రసికుల మనసు లూరించు "చక్కనిచుక్క" "దిగంతముల నొక్కపరినే వెలిగించు "తటిన్నటి, కాలు కదపని సాగర రాజు, ఒకకే మిటి ప్రకృతియంతయు విపంచిలో ప్రతి ఫలించినది. చూచినవారు చదువక విడువరు. చదివి విడిచినవారు తలపక మానరు. తలచువారు మెచ్చుకొనక మానరు!

క్రౌన్ సైజు. యెనబది పుటలు, కనులపండువుగూర్చు నాలుగైదు రేఖా చిత్రములు. అందపుగని.

వెల. ౦—౪—౦ మాత్రమే.

దొరకుస్థలము:

శ్రీ బొడ్డుబాపిరాజుగారు,
ఆదివారపుపేట, ఏలూరు.
లేక
గోలకొండపత్రిక: హైదారాబాదు.



శుకబోధ

సరిపల్లి విశ్వనాథశాస్త్రి

చిలుకా యీ కులు కేలనే?
ఫలసుఖ శ్రీ భోగరాగంబులే
పలుబాముల్నిన్నఁ జెట్టుచుంటఁ
గనవా, బంగారు వర్ణంబె సం
కెలయై యీ భవ పంజరాంతర సుధా
గేహంబులన్నిల్ప నా
నెలవే స్వర్గమటంచుఁజూతు విదియా
నీనేర్పుపో ; పోగదే

+

కలకాలంబిది నిక్కమంచునెడ
లోనా! కాంక్షింతువే బోధ తే
చెవి నీకేర్పడ • జేసెమాయనిరతిన్
జిత్తంబుహత్తించి యీ చెలు
లుల్ జుట్టవె స్వర్గమోక్షమనుచుల్
జెల్లింతె కాలంబు? నా
చిలుకా! నీ విటు పంజరాన నిలువల్
జేకూరునే కార్యముల్

+

శుకమా!మామకమంది రాంబరమునన్
సూత్రంబు లన్నాదుచున్
సకలంబున్గను యోగిమాడ్కిఘన వి
శ్వాసంబుతో గృత్యముల్
సుకరప్రాభవ మేర్పడన్ వలతిపై శో
ధించి శుద్ధాంత మం
దకలంకస్థితి నుండి మీదెరు గవే
యర్థంబుసాధింతువో.

÷

మారుడు గూర్చువాడు రస
మంజులపుష్పఫలాతి నమ్రిస
ద్భూరుహవీరుధాకలిత శ ధూర్త
వసంతుఁడు తోడిదొంగ
విద్యారమణీ మణీ విమల
హాసముఁగూర్చిన యేపు లక్ష్మి నా
కారున శాంతిసూక్తులకుఁ
గాలిడఁగా దను టొప్పెకారమా?

÷

పాశము గట్టివైచెనని
భాసుర లక్ష్యము మూలబెట్టి
దేశము విస్మరించి కల •
దేహము కర్మవిడంబనంబు నా
వేశము గుర్తుదప్పి విమ • లీకృత
చిత్తము నాగమూని
ప్రాదేశ మజాండ మంచలరి
తారికగాముడ దే? శుకోత్తమా.



ఎందుకూ పనికి రారు

—ప్రగడ

ఆ గ్రంథాలయం ముందు ఇద్దరు స్నేహితులు ఇలా మాట్లాడుకుంటున్నారు.

శాస్త్రి:—ఏమోయి శర్మా! పంతులుగారింట్లో పెళ్లి ప్రయత్నాలు ఎంతవరకు వచ్చిందీ చెప్పావుకాదేం?

శర్మ:—చాలావరకు పూర్తి అయినాయి పెళ్లి ఇంకోవారం ఉన్నది.

శాస్త్రి:—కట్నం ఏమాత్రం

శర్మ:—చివ్వరకు పదిహేను వందలకు స్థిరపడ్డది.

శాస్త్రి:—అయితే పంతులు మొదట్లో ౪౦ ఏండ్లు సంసారంచేసి పిల్లలు కలగలేదనే ఈచంద్రుణ్ణి పెంచుకున్నాడుగదా దగ్గిర దగ్గిరగా వీడికే పెళ్లీడు వస్తూ ఉన్నది. అలాటి పరిస్థితుల్లో ఇప్పుడు మళ్లీ సంతానం కోసమే పెళ్లి చేసుకుంటున్నానని అతను చెప్పడం ఎవరన్నా నమ్ముతారనేనా'

శర్మ.—లోకుల నమ్మకాలమీద పంతులు ఆధారపడి లేడు. ఏదోచక్కని చుక్కలాంటి పిల్ల, తెలిసింది, ఇంట్లో ఉంటే చాలు ననుకున్నాడేమో''

శాస్త్రి:—సరే ముందుముచ్చట్లు ఎలాఉంటాయో చూడక పోదుతే... పద...

కొన్నాళ్లతర్వాత మళ్లీ ఒకరోజున

శాస్త్రి—ఏమోయి శర్మా పెళ్లిలో విశేషాలు ఏమిటో చెప్పకపోతివి.

శర్మ:—అట్టే విశేషాలు ఏమిలేవు. పెళ్లిలో పోట్లాట లేమీ లేకుండానే జరిగిపోయింది.

శాస్త్రి:—పోట్లాట లెందుకు వస్తాయిలే అన్ని పరిస్థితులూ ముందేతెలిసి చేసుకొన్న తరువాత, అయితే ఇప్పుడు పెళ్లివారంతా ఎక్కడ ఉన్నట్లు!

శర్మ:—ఎక్కడో ఏంకర్మం! ఇప్పుడు పంతులు భార్య అత్తగారూ ఇక్కడేవచ్చి ఉంటున్నారు. ఇంట్లో మరో ఆడదిక్కు లేదుగనుక. కాస్త ఈ పిల్ల పెద్దదయ్యేటంత వరకూ ఆ అత్తగారినే కాస్తకాచి పొయ్యమన్నాడు.

శాస్త్రి:—అహా! బాగా నేఉంది అంతడబ్బు పడుబ్బుకున్నందుకు ఆమె అయినా ఉపయోగిస్తే. పాపంవాళ్లు ఆడబ్బుపెట్టి ఏమయినా కాస్త పొలమో గిలమో అన్ని ఏర్పరుచుకున్నారా?

శర్మ—లేదు. పాపం వాళ్ల పెద్ద అబ్బాయి ఉన్నాడే వాడు ఓ మొద్దబ్బాయి ఇప్పటికి పాతికేళ్లున్నాయి. ఏమాత్రం ప్రపంచజ్ఞానం లేదు, పొట్టకోసినా అక్షరం ముక్కలేదు "శొర్నాని" లాగా వీధులెంట తిరగడం ఒక్కటొచ్చును. ఆడబ్బు పెట్టి వాడికి ఏపాటుఘాటు పిల్లనన్న తీసుకురావలె ననుకుంటున్నారు.

శాస్త్రి:—ఏమిటి!! ఈ ప్రబుద్ధుడికి పెళ్లికాకపోతే ప్రపంచవిలయం వస్తుందా ఏం! అన్యాయంగా ఈ పిల్ల గొంతుకోసి ఆడబ్బుపెట్టి మరోపిల్ల గొంతుకోయ్యడం ఎందుకు!

శర్మ:—అబ్బాయీ నీకేమి తెలీదురా, ఏదో విధంగా వీడిచేత మూడు ముళ్లూవేయించితే దేవుడిదయవల్ల ఆ ధర్మపత్ని కడుపున ఓ మొంగకాయ కాస్తే వంశం నిలవబడుతుంది. వీళ్లకు ఉత్తరగతులు ఉంటాయి.

శాస్త్రి:—ఈ పాపిష్టివంశం నిలవబడకపోతే ప్రపంచసృష్టికిభంగంరాదు. మతంపేరు చెప్పి, దేవుడిపేరు చెప్పి ఇంతింత అన్యాయం చేస్తున్నారా మనవాళ్లు''?

శర్మ:—నీకు మత విషయాలనుగురించి ఉపన్యాసం ఇవ్వడానికి మరోకమాటు తీరిక చేసుకు వస్తాను. ఇప్పటికి శెల్తాను. పనున్నది.

* * *

మరోకరోజున

శర్మ:—శాస్త్రీ, ఏమోయిశాస్త్రీ, రా. రా. ఏం ఈమధ్య ఎక్కడా కనిపించడమే లేదే.

శాస్త్రి:-ఏదో పని తొందరలమీద ఉన్నాను. బాగున్నవా? విశేషాలు ఏమన్న ఉన్నయా?

శర్మ.—బాగానేఉన్నాయి. నీకు చెప్పాలెన్ని ఇన్ని విశేషాలు జమచేశాను. నీవు ఇవ్వాళ దొరికావు.

శాస్త్రి:—ఐతే మన పంతులుగారి బావమరదికి ఎక్కడనన్న పిల్లదొరికినట్లా లేనట్లా?

శర్మ:—అయ్యో నీకెరుగవా ఏమి ౧౪ వందల రూపాయిలు ఇచ్చి ఒక ౧౬ ఏండ్ల అమ్మాయిని తీసుకువచ్చారు. దక్షిణాది నుంచి. ఎట్లాఉంటుందనుకున్నావు పిల్ల? చందమామలాగా ఉంటుంది. ఇంత చాట్టూ, ఇంతింత కళ్లూను. వాళ్లదేశం పాటలు ఏవో పాడుతుంది ఎంతబాగానో ఉంటాయి.

శాస్త్రి:—అలాగటోయి. మరి వాళ్ల అమ్మా నాన్న ఇచ్చారోయి ఇల్లాటి సన్యాశి వెధవకు?

శర్మ:—అంతా డబ్బుచేస్తుందోయి. వినలేదు "ధనమే ప్రపంచలీలా"

శాస్త్రి:—పంతులూ వాళ్లెలా ఉన్నారు?

శర్మ:—బాగానే ఉన్నారు. అత్తా అల్లుడూ ముచ్చట్లు ఊరంతా విడ్డూరంగా చెప్పుకుంటున్నారు.

శాస్త్రి:—పంతులు మాను ఊరుకుంటాడా?

శర్మ.—ఊరుకోకపోతే వదిలేసుకుంటాడా ఏమి దౌర్భాగ్య దామోదరుడయిన తన గృహిణి అసాధ్యురాలు గృహవిద్యావారాలయి తన ఇల్లు వెండి బంగారాలతో నింపుతూ ఉంటేను. అట్టికేని తన భర్తను వదిలిపెట్టి ఎంతమంచివి ఆశ్రయించవములేదు.

శాస్త్రి:—అయితే చంద్రుడి పని ఏట్లాఉన్నది?

శర్మ:—వాడిపని ఒకమోస్తరు బాగానేఉన్నది. మామూలు సవతి కొడుకులంటే ఉండే ఈర్ష్య లేకుండా పంతులు భార్య అతన్ని ఎంతో ప్రేమతో చూస్తున్నది. నిజంగా వీళ్లిద్దరూ ఇంత అనుకూలంగా ఉంటారని పంతులుగూడ ఎన్నడూ అనుకోలేదని వీళ్లతోనూ వాళ్లతోనూ అంటుంటాడుట.

శాస్త్రి:—పాపం! "అపుత్రస్యగతిర్నాస్తి" అనే ప్రకారంగా ఈపుత్రుడే అన్నివిధాలా తనకిగతి అవుతాడనే ఉద్దేశ్యంతో కాబోలు. సరే మరోకసారి కలుద్దాం.

ఇంకోకరోజున.—

శాస్త్రి:—ఏం, శర్మా పంతులుగారి మరణంతో చాలా గొడవలు ఆరంభం అయ్యేటట్లున్నాయే. అసలు జబ్బేమి చేసింది?

శర్మ—ముందుసంగతి దెబ్బయ్యో పడిలో పడ్డాడు ఇక మిగిలిన చిన్న జబ్బుల విషయమూదిక చాలా ఉన్నది. వయిసు ముళ్లేటప్పటికి అన్నీకలిసి సంఘీభావంతో ఆయున్ని పాతమార్చాయి.

శాస్త్రి:—అయితే పంతులు భార్యస్థితి మరీ అధ్వాన్నం అయిపోయింది కాబోలు పాపం. చిన్నతనంలోనే పెద్ద అనుభవం కలిగింది.

శర్మ:—ఏదో కీడులో మేలన్నట్టు డబ్బు చాలా ఉంచిపోయినాడులే. ఇక సుఖం అనేది ఏమయినా అనుభవించాలి అంటే ఇప్పటినుంచే,

శాస్త్రి:—ఇకముందు ఆమె పుట్టింటికి వెళ్లిపోతుందేమో?

శర్మ:—వెళ్లదు పంతులు పోయిన పదిరోజులు కాగానే ఆమె తల్లినిగూడా వెళ్లగొట్టి వేసింది ఆమే చంద్రుడూ ఇక్కడే ఉంటారు.

శాస్త్రి:—పాపం! చంద్రుడి పెళ్లిసంగతి ఏమిటి?

శర్మ—ఆ విషయంలో వాడికేమీ విచారం లేదు. బహిరంగ ప్రకటనానికి సంఘం ఒప్పుకోదు. కాని వాళ్లిద్దరూ పెళ్లి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.

శాస్త్రి:—అన్నట్టు అడుగమరచాను. పంతులు బావమరిది భార్య-ఆ పాలనూలు పిల్ల సంగతి మళ్లీ ఏమయిందో చెప్పావుకావు ఆ అమ్మాయి ఇప్పుడు బాగాఉందా?

శర్మ—ఆ దేవుడిదయవల్ల ఆమె ఇప్పుడు సౌఖ్యంగానే ఉన్నది.

శాస్త్రి:—ఏమీ! ఇప్పుడు ఎక్కడున్నదేమిటి?

శర్మ:—బొంబాయిలో

శాస్త్రి:—బొంబాయి ఎందుకు వెళ్లింది!

శర్మ:—అసలు నీకేసంగతి తెలీదు కాదూ! మన దానును ఎరుగుదువుగా పేరుబడ్డ (మంగో చెడ్డో—)నటకుడు. వాడీమెను పెల్లెగా టోపీలో పెట్టాడు. ఏవిధంగా టప్పాలుకొట్టి ఏతేసెమి చల్లగా అదిదను తీసుకొని బొంబాయి వెళ్లిపోయినాడు. అక్కడ ఒక ఫిలుం కంపెనీలో చేరిపోయినట్లుగా వాళ్లవాళ్లకు ఉత్తరం వ్రాశాడు. ఈసారి వచ్చే తెలుగు ఫిలుంలో చూడవచ్చును.

శాస్త్రి:—ఎంతెంత ఘాతకాలు జరుగుతున్నయోయి మన సంఘంలో. ధర్మం, ముక్తీ పరలోకం ఉత్తరగతులూ వీటి చాటున ఇంతకుళ్లు ఉన్నదనుకోలేదు. మనదేశంలో, మన్వస్మృతుల ప్రకారం మన ధర్మాచరణాలవల్ల ఇంత దుష్ప్రవర్తన జరుగుతూ ఇంతమంచి. స్త్రీలు చేతులారా

నా నిశ్చయము

యన్. కృష్ణమాచారి

తెనుగు వాళ్లలో ప్రాణముండని
తెనుగు నాడుల రక్తముండని
తెనుగు భాషలో జీవముండని
తెలుపు నందాక—
కవినిగాను, ఎవడగాను
భువిని నేను పుట్టలేదు
తుచ్ఛ సౌఖ్యాలంది
చివరకు రాలిపోవంగ.

కన్న తల్లుల కండ్లు మూయుచు
ఉన్న ఖయిదే అసలు యిల్లని
చెప్పు శాస్త్రాలన్ని బుగ్గిగ
చేయునందాక
కవినిగాను, ఎవడగాను
భువిని నేను పుట్టలేదు
తుచ్ఛ సౌఖ్యా లంది
చివరకు రాలిపోవంగ.

తెనుగు యువకుల త్యాగ మహిమను
మినుకు మినుకను ఆంధ్ర జ్యోతిని
మింటి నంటి వెలుంగు నట్లుగ
జేయునందాక.
కవిని గాను, ఎవడగాను
భువిని నేను పుట్టలేదు
తుచ్ఛ సౌఖ్యా లంది
చివరకు రాలిపోవంగ.

విధిలేక కులటలైపోతుంటే కళ్లుమూసుకొని, నోరుమూసుకొని, మనస్థితి మనం తెలుసుకోలేని స్థితిలోఉండి, ఇతర దేశాల్లో స్త్రీలంతా చెడిపోతున్నారనీ, మన స్త్రీలు వాళ్లనుచూచి భ్రష్టం అవుతారనీ అఘోరించడం ఎందుకు మన సంస్కర్తలూ, మన శాసనసభ్యులూ, అందవికారాలపుష్పాలకు హస్తాలుచాచకపోతే, చేతులోఉన్న ఈలాటి అక్రమ వివాహ నిరోధక శాసనములను తీసుకురాలేరా! ఎచ్చే ఉక్కిడి. మనవాళ్లుఎందు కూపనికిరారు. మన శాస్త్రకారులూ, మన మతాచార్యులూ, మన సంస్కర్తలూ, మన దేశభక్తులూ, అంతా, ఎంతసేపటికీ ఆడవాళ్లకు పతిధర్మాలుబోధించేటందుకు తప్ప, ఇంకెందుకూ పనికిరారు. మరెందుకూ పనికిరారు.

ప్రేమలేఖ

"చలం"

శ్రీగాఢ స్వామిదగ్గిరికి వెళ్లిపెళ్ళాను. వక్కరించి కొబ్బరికాయా పళ్ళూ యిచ్చా ముక్తి-అతనిమీద చెయ్యేసి నయమవుతుం దన్నాడు. అక్కడి ఆయనశిష్యులు ఆయన తలుచుకుంటే సాధ్యంకానిదేదీ లేదన్నారు. కాని యింతవరకు ఏమీ నయం లేదు. ఇది వొక Experiment ఒక అనుభవం

నేను ఏమీ భక్తి లేకండానే, ఉన్న సందేహాలతో వెళ్ళానా, అయినా చూస్తే యేదో చెప్పలేని దిగులు కలిగింది, ఎప్పుడు అస్థలం లోంచి నవ్వుతున్న లోకంలో బైటపడతానా అనిపించింది. ఆయన, యేదో నిస్సహాయంగా, వొంటరిగా, వున్నాడని తోచింది, ఆ ముఖంలో యేదో గొప్ప దిగులు, చాలా వున్నతమైన విచారం కలవాడివలె కనపడ్డాడు.

నేను విశ్వాసంతో వెళ్లలేదు గనక, ర—కి జబ్బు తగ్గలేదని అంటున్నారు. ఇంక నేనేం చెయ్యగలను? లేనివిశ్వాసం ఎట్లాగా తెచ్చుకోడం అని ఆలోచిస్తున్నాను. చాతనైతే అదీ తెచ్చుకుందును.

దేనిలోనూ నమ్మకంలేక, యెవరితో మతసంబంధం, బంధు సంబంధం, లేకండా బతకడం సులభమైన పనికాదు. అందువల్లనే గాప్ప యీమతాచార్లని అసహ్యించుకునే మనుష్యులుకూడా సంఘాన్నీ బంధువుల్నీ యెడబించి వొదలుకోలేరు, ఒక్కొక్కప్పుడు, ఏదోవొకటి నమ్మగలిగితే యెంత శాంతి కలుగుతుందిఅని ఆశపడతాను. ఈసందేహం యిలా పెద్ద డొలు నన్ను నిరంతరమూ లేన కూన్యాగ్నితో కాలుస్తుంది. క్రైస్తులోనమ్మి, తప్పక మోక్షమిస్తాడని, నాస్నేహితులు మట్లాడేప్పుడు, వీళ్ల క్షుద్రసులభ విశ్వాసానికి నవ్వూ చిరాకూ కలిగినా, వాళ్ల నిశ్చయ విశ్వాసాన్ని చూసి యీర్ష్య పడతాను. ఎంత సులభం జీవితం అట్లా గుడ్డిగా నమ్మగలిగితే!

నీభయాలు పోయినాయా యిప్పుడు? నేనూ హరీంద్రనాథ కలిసి హిమాలయాలకి పోతామనీ, గడ్డాలు పెంచుకుంటామనీ, బూడిద రాసుకుంటామనీ అప్పుడే బొమ్మలు చిత్రించావు. ఏంభయంలేదు.

అతనూ యోగికాడు, నేనూ ఋషిని కాను. ఈ ప్రపంచబాధలకి మగ్గి, భరించలేక, మా సునితమయిన నరాలవల్ల Sensitive అయి, వైరాగ్యం-శరణ్యమనీ, అట్లా తప్పించుకోవాలనీ ఆశపడతాం. తాత్కాలికంగా. శరీరానికి అతీతమైన ఆనందాలుంటాయని కలలు కంటాము. దేవుడుకూడా నాకు గొప్ప ప్రియుడివలె తోచేవాడేపూర్వం, ఆదేవుడి శక్తీ, స్త్రీల్లోగాని నాకు వ్యక్తం కాదే. నేను ఋషిని కావడ మేమిటి? నేను యోగినైనా నాల యోగినులతోటే నా యోగ సాధన! హిమాలయాలకి ప్రయాణమైన నిమిషాన, నీ దగ్గర్నుంచి నువ్వు వొస్తున్నావని వుత్తరం వొచ్చిందా, ఏమవుతుంది నా ప్రయాణం? ఒక్క సారి నన్ను రావాలని నువ్వు తలుచుకుంటే హిమాలయారణ్యాల్లో వున్న గుహాంతరాళాల్లోంచి పెకలించుకుని బైటపడతాను, నీపాదాలవద్ద.

మనని ఒక్క మృత్యువు తప్ప యేదీ జేయ సగచలేదనుకో, అదీ వేరుపరచలేదనే ఆశ పడతాను. చావంటె నాకుభయం అసహ్యం. ఎందుకంటె నాకీలోకంమీద అమితమైన ప్రేమ. మనుషులమీద కాదు: ఈజీవించడం, చిత్రంగా వుంటుంది. ప్రేమించడం అద్భుతంగా వుంటుంది. కాని వొక్కొక్కప్పుడు విసుకూ పుడుతుంది. అప్పుడు నిన్ను తలుచుకున్నంత మా కాన, నూతనవికాసమూ, తృష్ణా కలుగుతుంది. నువ్వేనే లేకపోతే నాజీవితం యిం సుందరంగా వుండేదా? విసుకు పుట్టినప్పుడు, ఈలీల చాలు, అంతలికిపోయి, తెరవెనక యేముందో చూడాలనిపిస్తుంది. కాని పిల్లల్ని నిస్సహాయులుగా వొదలాలనీ. నీకంటికి నీళ్లు తెప్పిస్తాననీ—అంతే దిగులు. మళ్లీ నేను చచ్చిపోవడ మేమిటి? నేనే లేకపోతే యీమూర్ఖ్యదయాయూ, యీ నవ్వులూ. భోజనాలూ మోటార్లూయిట్లానే జరుగుతోవుంటుందా, అని ఆశ్చర్యం వేస్తుంది. ఆత్మకి అంత అహం భావముంటుంది గావును!

బెంగుళూరులో నేనూ హరీంద్రనాథ్ వాదించుకున్నాము. అతను గాంధీ గొప్పఅనీ, నేను టాగూర్ గొప్ప. అనీ, టాగూరు వుత్త "మూర్ఖ అని. బీదవాళ్లని ద్వేషిస్తాడన్నాడు. నేను గీతాంజలిలోంచి ఆయన బీదవాళ్లతో యెంత ఐక్యమవుతాడో చూపించాను. అతను వప్పుఅవనంతా " Literary exploitation of the poor " అన్నాడు. హడిలిపోయినాను. అంత enlightend man తో నీ, వాదించను:-ప్రయత్నించాను. చివరికి అతను "You have not sinned enough yet g into the world and sin much more" అన్నాడు. బావుందిలా!

రెండే గొప్ప మార్గాలు అన్నాడు- ఆత్మ రాజ్యాధిపత్యమో- లోక రాజ్యాధిపత్యమో! తక్కిన యీ టీచర్లూ ప్లీడర్లూ గా బతకడం వృథాఅన్నాడు- ధర్మరిహరివలె నాకూ అట్లానే అనిపిస్తుంది. కాని యీ రెంటికన్నా వుత్తమమైనస్థితిని నేను పొందాను. నీ హృదయ రాజ్యాధిపత్యం. ఇంకేం కావాలి నాకు!

నువ్వు వ్రాసిన వుత్తరం హరీంద్రనాథ్‌కి పంపనా? నీ తిరస్కారం, నీ అపనమ్మకం ఆతని మాధవమ్మకొల్ని నువ్వు తిట్టిన తిట్లు! నీవుత్తరం చదువుతోవుంటే, నీరూపం కనపడ్డది నాకు. దూకుడు, కోపం, చిరాకు, నా నిశ్చయాన్ని పగలకొట్టాలనే నీ విజృంభణం.

చాలా అవసరంలో వున్నాను. చుట్టూ కోట్లాట.వి—తో, హెడ్మాస్టరుతో, స్వరాజ్యతో

దానితో తగాదాలు భరించలేను. లొంగిపోయి శాంతిని తెచ్చుకోనా? నా గర్వం, self respect చంపేసుకుని, పతితో నాలాగ్నమ్ను చూస్తే, నేనే అసహ్యపడే స్థితికి రానా? కాని యిట్లా యెంతకాలం యుద్ధం చెయ్యను; ప్రతివాటా, ప్రతివాళ్ళతో, ఇంటో, బైట, స్కూల్లో రోడ్డుమీద—ఎన్నాళ్ళు! ప్రతివాట ప్రతివాళ్లతో అన్యాయం, నిరంకుశత్వం, అసహాయుల్ని పీడించడం — ఇవన్నీ ఒకటే అన్యాయానికి యుద్ధం ప్రారంభిస్తే, యీ లోకభారమే మనమీద పడుతుంది. ఇదిగాక నా జీవితంలో ఆనాటంత కష్టమంతా యేం లాభమని సందేహాలు? పోనీ, యీ యుద్ధాలకి అర్థమూ, ఫలితమూ వున్నాయనీ, వీటికి ధర్మం జయిస్తుందనీ, కష్టం పోట్లాడడంవల్ల, లోకం అభివృద్ధి చెందుతుందనీ, విశ్వాసమన్నా వుంటే, యీ సమరం అనంతంగా సాగిద్దును. కాని అన్నీ సందేహాలే! నువ్వే నాదగ్గరవుండి, నా కళ్లల్లోకి, నవ్వి, వేడెక్కిన నా నుదుటిమీద నీచెయ్యి వేస్తే, అదొక్కటే నా ఆశ! అదొక్కటే నా నిరాశ!

కాని నాస్కూలుసంగతి, నాపని మర్యాదల సంగతి, తలుచుకున్నంత మాత్రాన కుంగిపోతాను. నీ ప్రేమకూడా స్కూలు వాతావరణంలోకి నావెంట రాలేదు. సమాజాలు, ఆ మోహాలు! వొద్దు నువ్వు రావొద్దు, అక్కడికి! నా కళ్లని, ఆమె హృదిన్నికూడా హేళనపరచనికూడా ప్రేమించగల గొప్పతనం కలగకూడదూ నాలో! అది గొప్పతనమేనా? నా కింత శుద్రత్వానికి విరుగుడు? ఎవరు తీర్చగలరు నాసందేహాలని నీ నేత్రాలు తప్ప?

ఎప్పుడో నాకు మరీ విసుగుపుట్టి తెంచుకుంటాను నా కర్రి తాళ్లని. ఆ—కేవొల్లు శాశ్వతంగా ఒక్కసారి యెగిరి—

off off, away, away, free, free from Schools-off into the clouds-Just you and I.

నిన్న సాయంత్రం యింటికి వెళ్ళాను. నిలువుటద్దాలముందు నుంచుంటే నువ్వు జ్ఞాపకం వొచ్చావు. ఆరాత్రి మనిద్దరం తలుపుకొట్టి అయన్ని లేపడం, అయన నవ్వుతో మనని ఆదరించడం, వెళ్ళేప్పుడు మనం side by side ఆ అద్దాలముందు నుంచుని, ఒకరినొకరం చూసుకుని, యిందాక్లించి ఆ అద్దాలు మనని చూస్తున్నాయని సిగ్గుపడడం, ఎవరన్నా చూస్తారని నువ్వు బెదరిచూడడం— అన్నీ తలచుకుంటే, ఎంతో విరహం కలిగి, కన్నీళ్ల పర్యంతమయింది. విచారంకాదు, అదేదో మాధుర్యంతో కూడిన బాధ!

నిన్న రాత్రి— అనంతపురంనించి వొచ్చింది సామాను తీసుకుని. నా పుస్తకాలు చదివిన శాస్త్రి అనే ఇడ్లి, ఆమె చేతికి ఒకవుత్తరం యిచ్చి పంపాడు, శాస్త్రి. దాంట్లో నేను గొప్ప కీర్తి నార్జిస్తాననీ, నా కథలు గొప్ప యింగ్లీషు కథలంత బాగున్నాయని వ్రాశాడు. నిజంగా గొప్పవే అనుకుంటాను. కథలు రంటాను. మరి యిక్కడ మనవాళ్లు యెందుకు అంతగా యిష్టపడరు! అనుకుంటే, నావిధియాన్ వల్ల పాక్ని, చెదరిపోయి, కథలోవున్న టెక్నిక్, నా వర్ణనలలో వుండే ఆర్టు, నాపాత్రలలోవుండే Delicate మాధుర్యం గమనించరు. విమర్శనాజ్ఞానం తక్కువ కాబట్టిగాక, తాముపొందిన సంతోషాన్ని, తృప్తిని, తాము పొందిన బాధని, నా నిజత్వానికి ఆరోపించి పూరించుకుంటారు.

ఇదంతా నీకెందుకు? అసలు కథలూ పుస్తకాలూ అయిష్టం నీకు. అందువల్లనే, నాసారస్వతంవల్ల నిన్ను మెప్పించలేక, యితరులు మెచ్చుకున్నారని, నీకుచెప్పి, ఆవిధంగానైనా నీనించి గౌరవాన్ని పొంద చూస్తాను.

నాబాధల్లో, నాసుఖాల్లో, కలిసి తినవేసు కనిపించే నా ప్రాణంలో నివసిస్తుంది నీ ధ్యాస. ఎంత అంధకారంలోనైనా, నువ్వు అనే జ్యోతి కనిపించి నడిపిస్తూనే వుంటుంది నన్ను. నువ్వు విచార సాగరానికంతా తీరం నువ్వు లాగుంటావు. ఈపంతో పాటంతా మాత్రం, అర్థం నువ్వే! ఆ దేవుడే నీరూపమెత్తి, నాకింట నాటి నన్ను పోషలక, ధైర్యమిస్తో, నాకోసమే ఇంత సౌందర్యంతో, ధైర్యంతో నిండి, అవతరించావు.

నావిచారాలూ, అన్వేషణాలూ అన్నీ నీకు వ్రాసి నిన్ను కలత పెడుతున్నానా, నీమనసుని! లేదు నిన్ను గోలలన్ని యేమీ అంటవు. నేనెంత వ్రాసినా, నవ్వు నవ్వుతో "ఆదేవుడు వుంటేనేం, లేకపోతేనేం, మనకెందుకు పోనిద్దూ!" అని నన్ను మరిపిస్తావు. నేను యీసందేహాలతో బాధపడుతున్నానే అని దిగులుమాత్రం పడతావు. ఎవ్వరితో యీసంగతులు మాట్లాడకుండా లోపలే మననం చేసుకుంటూ నా, నీకైనా వ్రాస్తే, నీతో మాట్లాడినట్టే, వుంటుంది. వ్రాస్తున్నంతసేపూ నీ చల్లని చూపులు నా చుట్టూ ఆవరించినట్టే వుంటుంది.

నువ్వే నా విశ్వాసదేవతవు నాకార్యాలకు కథలకు నీమీది ప్రేమే మూలమాత్రము. ఈశ్వరుడే వున్నాడని చెప్పుకుంటే, అతనే నిన్ను నాకు ప్రసాదించాడనుకుంటే, నీకన్న అతనిమీద యెక్కువ ప్రేమను చూపాలనే భయంవల్ల, యీశ్వరుణ్ణి దగ్గిరికి రానియ్య తలుచుకోలేదు. నీకన్న ఆనందమయినది, సుందరమయింది, నాకేమీ అవసరంలేదు. ఇట్లా ప్రాణమంతటితోనూ నిన్ను ప్రేమించగలగడం ఎంత అదృష్టం!

శుక్రవారం. చాలా ఆనందమైన మాఘమాసం రాత్రి యిది. కథలువ్రాసే mood లో వున్నాను. సిఫిలిస్ జాడ్యాన్ని గురించి కథ వ్రాయాలని కూచుంటే యింతలో యీనాశ్రీయుల్ పిల్లలు, నాస్నేహితులువచ్చి, ఆడుకుందామని తోటదగ్గిరికి లాక్కు వెళ్ళారు. వాళ్లలో Patty అని ఒక అమ్మాయివుంది. ఎందుకో నన్ను కేట్ అని పిలుస్తుంది. తనని చూస్తే నాకు యిష్టమని ఆమెకి తెలుసును గావును, రోజూకు పదిసార్లన్నా కంచెలోంచి దూకి వొచ్చి నన్ను లాక్కుపోతోవుంటుంది. నాచేత తనకిష్టమైన పనులన్నీ కుంటిగా చేయించుకుంటుంది.

వాళ్లతో ఆడుకుంటోవుండగా, పాటకచేరికి రొమ్మని సంగతి జ్ఞాపకమొచ్చి, చేతులు పట్టుకు తేశ్చాడే, నా Patty ని చక్కిలిగిలి పెట్టి తప్పించుకొని పోయినాను. నా వాగ్దానాన్ని భంగపరుచుకో కూడదనే బింకం తప్ప: ఏసంగీతం, నా Patty నవ్వుకన్న మధురంగా వుంటుంది? ఇంకా యీబ్రహ్మసమాజపు నియమాల influence పోలేదు నామీద! వొస్తానన్న మాత్రాన వెళ్లితీరాలా! ప్రేమయందు కూడా నా నియమాల్ని భగ్నం చెయ్యడానికి నేను నిరాకరించడం నన్ను ప్రేమించే మిత్రులకు అర్థంకాదు, నీకుతప్ప.

పాటకచేరినుంచి వొస్తో, తోవలో, నువ్వు వొచ్చి యింటిదగ్గర వుంటావేమో అనుకుని, నడవలేక ఆగాను. నాపిచ్చిగాని, రైలు టయిము వున్నా కాలేదే యెట్లావొస్తావు! ఆదిగాక రేపురాత్రికదా నువ్వువొచ్చేది! ఏమైతేనేం, నీవిషయమై ఆలోచించేప్పుడు నా కామన్ సెన్సు మాయమౌతుంది. కాని ఓరోజుముందు రాకూడదా? రైలూ ఓగంటముందు వొచ్చివుండకూడదా? నాపూహాలకి నన్ను నేనే నొప్పించుకుని, యిల్లుచేరుకుని కథ వ్రాయడం ప్రారంభించాను రాజమండ్రిలో, గాడ్రియల్ అనే వాళ్లమే ఆమె నాకు ప్రత్యేకం ఒకానొక అవసరంలో నాకు చెప్పినకథ! నిజంగా జరిగిన సమాచారం! ఎమకోంచయింది కాలు నిలవలేదు. లేచి స్టేషనువేపు వెళ్లాను, బళ్లన్నీ పరీక్షించుకుంటో ఎందుకు వెళ్ళాను! లేదని తెలిసికూడా, తరాత కాలంనించి, ప్రియులు ఎందుకు వెతికారు. ప్రియులకోసం అసాధ్యము అసంభవమైన స్థలాల!

శనివారం—నాపిచ్చికీ, ఆత్రుతకీలోబడి వేళకాందే స్టేషనుకి వెళ్ళకూడదని నిశ్చయించుకుని కథ దిద్దుకుంటున్నాను దీపంముందు ఆకథా ప్రయత్నంలో నువ్వు వొస్తున్నావనే సంతోషం తగిలించే బాధని మరచిపోవాలనే ఆశతో. ఆగంటలోనే మళ్లి విరహం రేగింది.

ఇన్నినెలలు Wait చేసిన వాడికి యీ గంట భారమైపోయింది. రాలేమో తీరా అని భయం! నిబ్బరం అనితమై పోయింది. వేళ దాటింది. స్టేషనుకి ఒక్క పరుగు తీశాను. నా మూర్ఖానికి నన్ను తిట్టుకుంటో స్టేషనులో రైలు వుంది. గేటు తాళం వేసివుంది చుట్టూ తిరిగి వెళ్లి రైలంతా వెదికాను నువ్వు కనపడవు, ఏమైనావు? ఎంత తిట్టుకున్నాను ఇట్లా వుపేక్ష చేసిన నాకు బతకడానికి హక్కులేదు, రైలుకింద పడాలనిపించింది. బైటికి వొచ్చాను. ప్రతి మనిషిని పరీక్షిస్తాను చీకటి స్టేషను పక్కన, బళ్లలోపల. నీచీరరంగు ఏదైవుంటుంది? నీ చీర రంగు జ్ఞాపకం తెచ్చుకోడానికి ప్రయత్నించాను ఇంటికి వెళ్లి వుంటావనే ఆశతో. Old horse ని తెగ వెతికి గెత్తించాను ఏమిటో యీ తొందర! ఎంత ఆలస్యమైనా స్కూలుకి యిట్లా తోలడే అని ఆశ్చర్యపడి వుంటుంది వరండాలో వెన్నెట్లో నాపక్కమీద, నువ్వుకూచుని, నాకోసం ఎదురుచూస్తో వుండడం నా కళ్లముందు తలుచుకున్నాను. లేవు. నాసైకిల్తో బాటు కిటాలున నాగుండె ఆగింది. నుంచోలేక పోయినాను అక్కడ, ఆ శూన్య ప్రదేశంలో Old horse ని అక్కడే పారేసి, తిరిగాను. మెల్లమెల్లి ఆవెన్నెట్లో వొక్కణ్ణే. నిర్జనమైన వీధుల్లో పొలాల్లో, యెల్లవిం డి నీప్రేమనీ, నాదౌర్భాగ్యాన్ని తలుచుకుంటో, తెల్లవారకట్ట అయింది. మాదాన కోడి అరుపు వినిపించింది. ఒక్కవాళ్ల గవ్వవొచ్చి నాపక్కమీద నిద్రపోతో వుంటావేమో. తొందరగా రావచ్చేనేమో, రాత్రంతా నీదగ్గిర యెవరూలేరే! అని అన్ని మైళ్ళు పరుగెత్తుతో, ఆశతో వొచ్చాను ఇంటిపక్కనించి యింట్లో కోడి కూచింది వెన్నెట్లో చల్లనిపక్క నన్ను మాని యేడ్చింది.

ఆదివారం—ఇప్పుడప్పుడే రావడానికి వీల్లేదని నువ్వువ్రాసిన వుత్తరం యివాళ అందింది. నిన్న అంతవుండకూడదూ? ఇంతవేదన తప్పివుండును. పన్నెండుగంటల బాధ! కాని గ్రాత్రివరకు నేనుపడ్డ మధురమైనఆశా! అదీ పోయిందికద! ఇక్కడే వేదాంతులకీ నాకూ తగాదా! ఆశలో బాధవుందంటారు వాళ్లు? ఆ బాధలో ఆశ వుందంటాను నేను. ఆశా ఆబాధా అన్నీ తప్పించుకోమంటారు వాళ్లు! ఆశా ఆ బాధా

రెండూ కావాలంటాను నేను. ఆబాధలేకుండా ఆఆశనే అనుభవించే స్థితికి రావాలి లోకం. బైటి ప్రపంచం మారితేనేం, మనో ప్రపంచం మారితేనేం? రెండూ మారాలి.

నిన్నే తలుచుకుంటూ, కన్నీళ్లతో నిండుని కదుపుతో ద్వేషంతో చంద్రుడి వంక చూస్తూ నిద్రపోయి అర్ధరాత్రి గావును లేచాను. రాత్రుల వొంటరిగా మేలుకుని కూచోడం అలవాటైన నాకు, చంద్రుణ్ణి చూసి. తిథి లెఖ్ఖపెట్టుకుని, వేళ కనుక్కోడం మామూలైపోయింది. ఈరాత్రి, రూఢీవిన, నిరాశకన్న, నిన్న రాత్రి అనుమానమైన ఆశ యెంత ఆనందంగా వుంది. అభయం, అవిరహం. ఆ వేదన! కాని యీనాటి నిరాశా గర్భంలోంచి చీల్చుకుని ఆశతల చూపకపోలేదు. ఒకవేళ నువ్వు వ్రాసిన అభ్యంతరం యెట్లాగో తొలగిపోయి, బైలుదేరావేమో! చంద్రుడివంక చూసి, మళ్లీ గంటలు లెఖ్ఖచూశాను. పన్నెండు. రైలాలిస్యం కాకూడదా? నిజ్ఞాపకంతో, బాధతో, నరాలులాగాయి. వేళ్లు వొంకర పోయినాయి, కాళ్లు పక్కమీద అనవు.

యెంకికి "కాళ్లుసేతులు
పక్కకంటుకొని పోయినాయి."

మొగవాళ్లకి విరుద్ధం గావును?

ఇటూఅటూ కొట్టుకున్నాను ఏదో యెవరిమీదో కోపం. నీమీద అనుకుని నవ్వుకున్నాను నువ్వు రాలేని కారణం వ్రాశావు. ఎంత ప్రయత్నించినా, నామీద ఎంతప్రేమ వున్నా, యీవొక్క రాత్రికోసం, నీజీవితమంతా ధ్వంసం చేసుకోడానికి పూనుకుంటేనేగాని, నువ్వు రావడానికి వీలులేదని నాకు తెలుసు. ఇంక యెవరిమీద కోపం? దేవుడి మీద నమ్మకంవుంటే, పాపం నాకోపాన్ని ఆతని నెత్తిన పారేశే వాణ్ణి. మనవాళ్లు కర్మమీద పారేశినట్టు.

రావు నువ్వు రాత్రిగడియలన్ని యిట్లా యెదురుచూస్తో కూచుంటాను నేను. గీతాంజలిలో పాట జ్ఞాపకం వొచ్చింది.

"దీన అనాథ బాలికని యిట్లా నీడలో కూచు కొమకొని వుంటాను. రోడ్డుపక్కన చెట్లనీడలవెనకకనపడక దాక్కుంటావు నువ్వు."

నా ఆలోచనలలో తెల్లవారింది

సోమవారం-ఈ దత్తమండలపు యెండ కాలపు గాలి, నీవేళ్లవలె నా చంపల్ని తాకి, విరహాన్నెక్కువ చేస్తోంది. నామీదజాలితలచిందేమో? ఏంలాభం? విరహపడేవాణ్ణి, యింకో స్త్రీ తాకి వోదార్చగలదా? "నీ ప్రియురాలు కఠినురాలు, నేనుకాను."అంది నాతో. తోటలో ఒంతిమొగ్గలు యింకా తెరుచుకున్నాయా లేదోనని వెతుకుతూంది సీతాకోక చిలక.

పగలు యీవరండాలో మనం దగ్గిరగా కూచోడానికి వీల్లేదు. పోనీ నువ్వు కనపడితే చాలదా అనిపిస్తుంది. నువ్వు దూరాన వున్నప్పుడు అంతే. కాని నువ్వురాగానే ఆ తృప్తిని అప్పుడే మారుస్తాను. తుపాను ప్రారంభం చిన్నప్పుడు—ఆ నన్ను, "ఇంటి వాకిట్లో కొంచెం కూచోమని చోటిస్తే చాలు. యిల్లంతా తిరుగుతాడు." అనేది,

కథ పూర్తి అయింది, పత్రికకి పంపాలి ఇప్పుడు చూసి మొగపెడతారు గావును, దుర్నీతి అని. ఒకాయన వ్రాస్తున్నాడు. నా కథల్ని చదివిలేట యువకులు, పవిత్రమైన సున్నితమైన ప్రేమనుమరిచి, కామాంధు లౌతారట' వీళ్లకి యీయువకులకి పవిత్రమైన సున్నితమైన ప్రేమవుంటేగా. మరిచేందుకు' పెద్దవాళ్లు కట్టిన పిల్లల్ని గదుల్లో అడ్డదిడ్డంగా అభ్యంతరం లేకుండా, హక్కులాగు, ఆక్రమించుకుని భుక పరుచుకునే యీ యువకులట! సున్నితమైన ప్రేమట! ప్రేమా లేదు, మోహమూ లేదు, అంతా కామంతోనే ప్రారంభం? ఆకామం చచ్చి మనసున్నికన్నతరవాత, వాంఛలుడిగింతరవాత ప్రేమ మొదలు యీ విమర్శకుడి యువకులకి! పవిత్రమంటే ఆయనఅర్థం భార్యతో— నన్ను మాట! భార్యఅంటే అర్థం తండ్రి వరించింది అన్నమాట? సున్నితమైనటి? గర్భాదానంనాటి పెళ్లికూతుళ్ల రోదన ధ్వనులు వినివుంటే, "సున్నితం" అర్థమవుతుంది. ఎక్కడో కోటికి వొకరు ఉంటారు. అవొక్కర్నీ భరిస్తున్న యీ కోటీ సిగ్గుపడకుండా, డాబులు కొట్టుకోడం చాలదూ, అపవిత్రప్రేమకి వుదహారణం

సినిమాలలో చేరుతున్నారు, హక్కులకోసం పోట్లాడుతున్నారు, వివాహాలు విచ్ఛిన్నాలై పోతున్నాయి, శాస్త్రాలనీ, నీతిల్ని బహిరంగంగా ధిక్కరిస్తున్నారు. కాని యీ పత్రికల్లోని నీతిపరులుమాత్రం, కళ్లుమూసుకుని నిద్రపోతో, "నీతి, నీతి చెడిపోతోంది యీకథలమూలంగానని పలవరిస్తున్నారు.

కిందటివారం— నెదుతో తుంగభద్రని రైలులోంచి చూశాను, వెన్నెట్లో నది మెరుస్తోంది. సరిగా మనం స్నానాలు చేసిన చోట, నీళ్లల్లో మెల్లిగా తేలి నదిమధ్య రాళ్లమీద కూచోడం, నీనించి నేను దూరంగా యీదితే, భయమేసి నువ్వు నన్ను వెనక్కి పిలవడం, నీలపు నీటికింద నీ తెల్లని చేతులు—సాగేవడుం, అరతలవొడ్డున నే మళ్లీ నృత్యం—అంతఅందం— ఎట్లాంటిరోజులవి! భోజనమే దొరికితే, రాత్రులు భయమే లేకపోతే, అక్కడే ఆనీళ్లమధ్య, రాళ్లమీద, వొడ్డున ఆచెట్లనీడలక్రింద బతుకంతా గడపమా వొచ్చి పాడ్యో రైళ్లనీ వాటిల్లోని మనుషుల చిరాకుపతుకుల్నీ చూసి నవ్వుతో' బ్రిడ్జికింద వెన్నెట్లో గలగలమనే నీరు నన్నుగుర్తించి, నీవేమైనావని ప్రశ్నించినట్టేవుంది. ఎంతోసేపు మనసు కలతపడ్డది, ఆరాత్రి, రైల్లో, నిద్రపట్టిందాకా.

మనకి నిలవనీడలేదు. ప్రియులకి స్థలంలేదు యీ లోకంలో. కలుసుకుని కూచునేందుకు కూడా చోటుదొరకక్క, టీపార్టుల్లో, రైలు పెట్టెల్లో, తోటల్లో, కాలవఒడ్డున యెండల్లో చిన్నచెట్ల పిచ్చినీడకింద, రగ్గు గుడారం కింద, ఎన్నిపూళ్లల్లో, ఎన్ని వుపాయాలుపన్ని, ఎన్ని అపాయాల్లోంచి తప్పించుకున్నాము. చివరికి శ్రీ—యిచ్చిన చిన్ని స్థలం, హోటలు గది, పైగా ముగ్గురం-ఉదయానే ఆమెనవ్వు, భర్త ధుమధుమలు, మనం ఆమెకి బోధించడం' ప్రోత్సాహం, మళ్లీ ఉదయానే మళ్లీ నిరాధారులమై తిరగడం—ఎంత గొప్పరోజులు అవి! అర్థణా రొట్టె మీద రోజంతా యిద్దరం— భోజనానికి మూడుమైళ్ల క్రిడ్జీదాటడం, మనంత దిక్కుమాలిన ! కుక్కపిల్ల వొకటి—సుడికలో ఒకుకు, ప్రేమ భరింపరానిదై భయంతో దాక్కోడం- ఎట్లాంటి రోజులు!

జాషువా కవి

డాక్టరు పి. వి. రమణయ్యగారు

వీరు ౧౮౯౫ సంవత్సరమున గుంటూరు జిల్లా వినుకొండయందు క్రైస్తవ కుటుంబమునందు జన్మించిరి. వీరివంశీయులు యాదవులు. తల్లిదండ్రులు సుఖులైయున్నవారలు. తండ్రిగారే చిన్నతనమునందు విద్యాసౌకర్యము లెక్కువగ నుండగలదను తలంపున క్రైస్తవమతమును స్వీకరించిరి. అప్పటికి వారికిజెందియుండిన పిత్రార్జితమగు యావదాస్తియును తల్లిగారికే వదలివేసి స్వశక్తిపై నాధారపడియుండిరి. వారట్లావించియుండిన విద్య ప్రయిమరీలోనే యంతమొందుటచేత, ఆ క్రైస్తవమిషనరీ సోదరులచేతనే కొద్దిపాటివేతనముపై మతప్రచారకులుగ నియమింపబడిరి. అప్పటికింకను వారికి వివాహమైయుండనందున క్రైస్తవ కన్యనే వివాహమాడియుండిరి, ఆ పుణ్యదంపతుల తపఃఫలమే యిప్పటిమన యీ జాషువాకవిగారు.

తండ్రిగారు లేమతము స్వీకరించిననేమి, మొదటినుండియు పరమభక్తశిఖామణులు. క్రైస్తవమతగ్రంథములను జదువుకొనుటయే గాక, గొల్లసుద్దులు; వీరవనితలగు కామమ్మ వలజారమ్మ కథలు, బొబ్బిలికథ మొదలగు పల్లెవారి పాటల వాఙ్మయమందు వీరికెక్కుడు ప్రావీణ్యతకలదు. తెలుచు వీరు శ్రోతల హృదయములు కరగిపోవునట్లు ఆకథల గానముసేయుచుండెడివారు. జాషువాగారు తనపసితనము నుండియు తండ్రిగారిట్టి కథల నతిశ్రావ్యముగ పాడి ప్రజలనానందపరవశుల జేయుచుండుట గనుచు వినుచు నుండుటచేత సహజకవులయి పుట్టినవారు. గాన, వీరికో కవితాప్రబోధము కలిగినది. ఆ పాటలయందెన్నియో జాతీయములు, తెగులు సొగసు వెదజల్లు పదజాలములు కుప్పతెప్పలుగ నిమిడియుండుట కవిగారి కవబోధమైనది. అది కారణముగ వీరు విద్యాభ్యాసము జేయుటకు బూర్వమే వచ్చిరానిమాటలతో గవన మల్లెడివారు! వీరు చదువు ప్రారంభించి లోయర్సెకండరీ పరీక్షయం దుత్తీర్ణులగు సరికి వీరికి మాతృభాష యందు నభిరుచి మెండయ్యెను. అంతటితో వీరు పాఠశాలవిద్యకు స్వస్తిచెప్పి యింటియొద్దనే యుండి స్వయంకృషిచే ఆంధ్రవాఙ్మయము నంతయును తరచిచూచి చక్కని కవిత వ్రాయ మొదలిడిరి.

అప్పటి వీరి కవితనుజూచి మహానందమును బొందిన శ్రీ హనుమచ్ఛాస్త్రిగారను గొప్పపండితులు వీరి నాదరించి సంస్కృతమున కావ్యత్రయమును బాఠముచెప్పి కృతార్థులయిరి. అటు తరువాత వీరు కొంతకాలము శ్రీ సుబ్బేశ్వర రావుగారిచే రాజమండ్రి కాహ్వానింపబడి వారిచే నడిపింపబడు చుండిన నాటక కంపెనీయందు నెలజీతముపై నాటకములు వ్రాసిపెట్టుకవిగా నియమింపబడిరి. రుక్మిణీ కల్యాణము, ధ్రువ విజయము మొదలగు కొన్ని నాటకములు వీరప్పుడు వ్రాసి యిచ్చియుండిరి.

మరి కొంతకాలమునకు వీరు గుంటూరికి తిరిగివచ్చి, ట్రెయినింగయి, ఆ నక్కలువంచే తెలు

సుపండితులుగ కొన్ని సంవత్సరములు పనిజేసి తరువాత తమ స్వగ్రామమైన వినుకొండ స్కూలునకే తెలుగు పండితులుగ మార్చుకొనిరి.

కవిగారు నిర్మానంద పురుషులు. ఆర్జించు ధనము, కృణమో, ఫణమో, యింటియందిచ్చివైచి, సంసార గొడవేమియును తనపై బెట్టుకొనరు. వీరిసతీమణి యొక్కయ విద్యావంతురాలు కాకపోయినను, సంసార నిర్వాహకత్వమంతయును తనపైననే బెట్టుకొని కవిగారి కావంత శ్రమయుగలుగకుండ నిర్వహించుకొనిపోవు సాధ్వీమణి. జాషువాగారు వేళకింత తిని, తనస్కూలు డ్యూటీకాగనే ఏ చెట్టుగుట్టల పజ్జనో చేరి తన కవితాలోకమున మునిగియుండుటయే వీరిపని.

దినముల కొలదియు మాట్లాడుచుండినను విసుగు జనింపనీక నిద్రాహారములపై గూడ వాస జనింపకుండ చేయగల వాక్సంపత్తిగల కవులు, నా యనుభవములో నిరువురు గనిపించుచున్నారు. మొదటివారు బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు. రెండవవారు శ్రీజాషువా కవిగారు. సమయస్ఫూర్తి wit & humour వీరి వాక్సంపత్తికి పెట్టని సొమ్ములు.

వీరి కవిత వలెనే వీరి హృదయముగూడ అతి కోమలము. పేదల దుస్థితికి వీరిగుండె నీరయిపోవుచుండును. ఇట వీరి జీవితమందు జరిగిన ఒక చిన్నవిషయమును దెలుపుట అప్రస్తుతము కాదనుకొందును. వీరొకప్పుడు వీరితమ్ముని వివాహమునకు వెళ్లి సకుటుంబముగ దిరిగివచ్చు మార్గమధ్యమున పట్టపగలే వీరిబండిని కొందరు దొంగలు చుట్టుముట్టిరట. ఇట్లాపాటరు తరచు జరుగుచుండుట వీరు వినియున్న సంగతే గనుక ముందుగ జాగ్రతపడియే వీరిబండివెంట నొకతుపాకినిగూడ తెచ్చుకొనియుండిరి. తుపాకి నెప్పుడైతే వారు బయటికితీసి గురిపెట్టిరో అప్పుడా దొంగలు నిశ్చేష్టితులయి స్తంభించి దీనముగా నిలువబడిపోయిరి. అప్పుడు వీరా దొంగలకు తమ వద్దనున్న కొన్నిబట్టలను, వారిలో తినుటకు తెచ్చుకొనిన ఆహారమును పెట్టించి పొమ్మనమన, ఆదొంగలు ఆశ్చర్యపడి చేతులెత్తి దండములు పెట్టుచు, తామొనర్పబూనిన అక్రమకార్యమునకు పశ్చాత్తాపము వెలిబుచ్చుచు తిరిగిపోయిరట! ఇట్టి భూతదయా పశ్చాత్తాపములుగల హృదయము గలిగినవారగుటచేతనే శ్రీ జాషువాగారు "శ్మశానవాటి" యను శీర్షిక క్రింద నీ దిగువ నుదహరించిన పద్యమును వ్రాయగలిగిరని నా విశ్వాసము.

ఉ. వాకొనరాని గొప్ప ధన
వంతుని నిద్దపుం బాలరాతి గో
రీకడఁ బారవేయఁబడి
ప్రేలికలం బొరలాడు. ప్రేతమే
యాకటి చిచ్చునన్ గుమిలి
యార్చి గతించిన పేదవాని దా
నోకద! వానికై వగవఁ
డొక్కఁడు దాచదు కాటినేలయున్.

సర్వమానవ సౌభ్రాతృత్వమే వీరి మతము. "శ్మశానవాటి" యను పద్యములందే, అవకాశము కల్పించుకొని, వీరి మనోతత్త్వమును గూడ నెంత మనోహరముగ చిత్రించియున్నారో చూడుడు.

మ. ఇట నస్పృశ్యత సంచరించుటకు దా
వీలేదు, విశ్వంభరా
నటనంబుల్ గబళించి, గర్భమున వి
న్యస్తంబు గావించి, యు
త్కటపుం బెబ్బులితోడ మేకనొక ప్ర
క్కన్ జేర్చి జోకొట్టి, యూ
ఱటఁ గల్పించు నభేద భావమును, ధ
ర్మంబిందు గారాడెడిన్.

అంతశ్శుద్ధిలేక గుళ్లకు, చర్చిలకుపోయి ప్రార్థనలు సలిపి మతమును నిలబెట్టుచున్నామని గర్వించు మానవబృందమన్న వీరికి సరిపడదు. చిత్తశుద్ధియే ముఖ్యమనియు, ప్రకృతియే దైవమనియు, ప్రకృత్యారాధనకన్న శుష్కప్రార్థనలు లేవనియు వీరిమతము. వీరి రచనలయందు తఱచు ఇట్టి వీరి మనోభావములు ప్రతిబింబించుచు నేయుండును. చూడుడు. భగవచ్ఛాయ లెందు వీరికి బొడగట్టుచున్నవో!

సీ. సంజ కెంజాయలో జలకంబు సవరించి
పరతెంచు సూర్య బింబంబులోన
పదునారు దినముల పరువు వచ్చిననాటి
చంద్రుని ధవళ హాసములలోన
పూలతోటల తోడ ముద్దు ముచ్చట చెప్పి
చెలగాడు మొలక తెమ్మెరలలోన
నీల మేఘంబుల నెత్తియలలో గుల్కి
పరువెత్తు మెఱపు గర్భములలోన

గీ. హాయిగా వ్యవహరించి బ్రహ్మాండములను
ఉయ్యాలలూచు నున్న దివ్యస్వరూప
హృదయమును జేర్చి పూజ లర్పించుకొందు
నందుకొని పొమ్ము వ్యవధి లేదనకమ్ము.

కులమత తత్త్వముల పేర భేదభావముల గల్పించుటకు వీరెట్టి వ్యధ నొందుదురో చూడుడు.

ఉ. ముసుగున గ్రుద్దులాటయయి
పోయినదీ నరజన్మ, యెవ్వడో
యుసురుల నూది కష్టభరి
తోత్కట భూముల బారవైచి, అ
శ్రమమున నున్న వాడతని
కొలకుం బ్రణమిల్లుమంచు, నా
పసితన మందె పట్టి బల
వంతము చేసిరి పెద్దలందఱిన్.

శా. ఏదో పెద్ద భయంబు నాయెదలో
నెక్కొంచి బందాలతో
బాదాల న్బిగియించినారు కటిల
స్వార్థాత్ములుల్, సక్కగా
నైదువ్యంబు చిగిర్చునే, కుల మత
ప్రాచీన దుర్గాలలో
వైదిగ్గెలిసి, చల్లవాలినది ర
క్తంబుల్ శరీరంబునన్.

(ఇతర పేజి చూడుడు)

మన శాసనసభ

మాడపాటి రామచంద్రరావు

"ఏయొక అధికారి హస్తగతమై యుండెడి రాజ్యాంగ పరిపాలన కంటెను—ఆతడెంతటి చతురుడైనను, కుశలియైనను కానిండు—కౌన్సిళ్ల ద్వారా జరుగు పరిపాలనా విధానమునకు అనేక కారణముల వలన ప్రాధాన్యత సిద్ధించి యున్నది. కావున ఇట్టి యుత్కృష్ట పరిపాలనా విధానమువలన చేకూరు లాభములను పొందునట్టి అవకాశమును ప్రజలకు ప్రసాదించుట నా మనోగతాభిప్రాయమై యున్నది."

—మ. ఘ. వ. నిజాం ప్రభువు.



భారత రాజ్యాంగ చరిత్రయందు క్రీ. శ. ౧౯౧౯ సం॥ రమున కెట్టి ప్రాముఖ్యత, ప్రాధాన్యత సిద్ధించియున్నదో, అట్టి ప్రాముఖ్య, ప్రాధాన్యములే నిజాం రాష్ట్ర రాజ్యాంగ చరిత్రయందు క్రీ.శ. ౧౮౯౩ సం॥ రమునకు చేకూరియున్నవి. ఈ సంవత్సరమున నిజాంరాష్ట్రవాసులకు, రాష్ట్ర ప్రభువుచే రాజ్యాంగ సమస్యలందును, చట్ట నిర్మాణమునందును తమప్రతినిధులద్వారా అభిప్రాయములను సూచించు అధికార మొసగబడినది. ప్రాతినిధ్యపు పరిమితియు, ప్రాతినిధ్య సంస్థ అధికారములును విస్తరింపబడి లేకున్నను, మొత్తముపై ప్రజాప్రాతినిధ్య ప్రాముఖ్యతను గుర్తించు తత్వముమాత్ర మంగీకరింపబడినది. కావుననే క్రీ. శ. ౧౮౯౩ సం॥ రపు ఈ ముఖ్యత్వమే నిజాంరాష్ట్రపు భవిష్యద్రాజ్యాంగాభివృద్ధికి మార్గదర్శకముగాను, మూలముగాను యుండగలదనుటలో సందేహ ముండజాలదు.

నిజాంరాష్ట్ర ఆధునిక రాజకీయ సమస్యలందు శాసనసభా విస్తరణ సమస్యకు ముఖ్యస్థానము గలదు. ఆరవ నిజాం ప్రభువు గారి అంగీకారమునుబొంది, అచరణలోనికి వచ్చిన ౧౩౦౩ ఫసలీ ౩వ చట్టమగు "శాసన సభా నియమావళి" ననుసరించి ప్రజలకు ప్రసాదింపబడిన స్వత్వములు ఒకేపర్యాయ మొసగబడలేదు. సుమారు ముప్పది సంవత్సరములలో (అనగా క్రీ.శ. ౧౮౬౯సంవత్సరము నుండి ౧౯౦౦ సంవత్సరము వరకు) క్రమక్రమముగా అధికారము లందు అభివృద్ధి గావించబడెను.

ఆరవ నిజాం ప్రభువులగు నవాబు సర్ మీర్ మహబూబు అలీఖాన్ గారు రాజ్యాభిషిక్తులగుటకుపూర్వము నిజాంరాష్ట్ర రాజ్యాంగమునందు వ్యక్తిపరిపాలనకే అధిక ప్రాముఖ్యత యుండెను. ఆకాలమున సంస్థాన పరిపాలనయందు గల లోపాలోపములు దీవాన్ లేక మంత్రి యొక్క సామర్థ్య, అసామర్థ్యములపై ఆధారపడియుండెను. దీనినిగూర్చియే ప్రస్తుత నిజాం ప్రభువు దిగువవిధముగా వాక్రుచ్చిరి.

"కొందరు గౌరవార్హులగు వ్యక్తుల తప్ప (దీవాన్ లేక మంత్రి) మిగత వారందరును ప్రభుత్వ పరిపాలనయందెట్టి నిర్బంధతను గలిగించుటకు కృషిసలిపిరో అది లోక ప్రసిద్ధము."

సంస్థాన ప్రతిపత్తిని, పరపతిని స్థిరపరచుటకు అధికకృషిని గావించిన వాటి దీవాన్ లగు మొదటి సాలారుజంగు రాష్ట్రమునందు సక్రమ పరిపాలనను ప్రవేశపెట్టుటకై అవసరములగు శాసనములను సిద్ధపరచుటకు క్రీ. శ. ౧౮౬౯ సం॥రమునందు మహమ్మదీయ న్యాయవాదులతో కూడిన యొక కమిటీని స్థాపించిరి. సాలారుజంగు ఈకమిటీసభ్యులకు కొన్ని సూచనల నొసగుచు, ఆకాలమున బ్రిటిష్ ఇండియా యందుగల శాసనములను దృష్టిలోనుంచుకొని, రాష్ట్రమున కావశ్యకములగు శాసనములను సిద్ధపరచవలయునని తెలిపిరి. ఆరవ నిజాం ప్రభువు గారు క్రీ.శ. ౧౮౮౪ సం॥రములో యుక్తవయస్కులై, పరిపాలనాభారమును స్వీకరించగనే ఎనమండుగురు మంత్రులతో గూడిన, "కౌన్సిలు ఆఫ్ స్టేటు"ను నెలకొల్పి శాసన నిర్మాణ బాధ్యతయు వీరికే యొసగిరి.

తరువాత క్రీ. శ. ౧౮౯౦ సం॥రమునందు శాసన నిర్మాణ సంఘము స్థాపింపబడెను. ఈ సంఘమునకొక అధ్యక్షుడును, కార్యదర్శియు నియమింపబడిరి. రాష్ట్ర పరిస్థితులను అవలోకించి, అత్యావశ్యకములగు శాసనములను గూర్చి సమగ్రమగు నివేదికను మంత్రిమండలికి సమర్పించుకొనుటకు సంఘాధ్యక్షుడు రాష్ట్రమునందు పర్యటనము సలిపెను. ఈసమయమునందే ఉన్నత న్యాయస్థానమువారును, వివిధ ప్రభుత్వశాఖల యున్నతాధికారులును అవసర శాసనములను గూర్చి సంఘసభ్యులకు తమ అభిప్రాయములను పంపుకొనిరి. ఈసంఘమువారు అత్యధిక కృషిని గావించి కొన్ని చిత్తుశాసనములను తయారుచేసి, మంత్రిమండలిద్వార ప్రభువుగారికి అంగీకారముకొరకు పంపుకొనిరి.

అయినను ఈమధ్యకాలపు స్వానుభవమును బట్టి సక్రమమగు శాసనసభ నెలకొల్పబడనిదే ప్రభుత్వమువారి ఆశయము నెరవేరజాలదని ప్రభువు గారికి దృఢమగుటచే క్రీ. శ. ౧౮౯౩ సం॥రమునందు శాసనసభ స్థాపింపబడెను. శాసనసభ నియమావళి క్రీ. శ. ౧౮౯౪ సం॥ ముందు నిజాంప్రభుగారి అంగీకారమును బడసి అచరణలోనికి వచ్చెను. ఈ నియమావళియందు ౧౩౦౪ ఫసలీలో మార్పులు జరిగెను. అనధికార అధికారసభ్యులసంఖ్య హెచ్చించుటయేగాక, శాసన సభాధికారములును కొంతవరకువిస్తరింపబడెను. ఈశాసనమే నేటివరకును అచరణలోనున్నది.

ఈచట్టము ప్రకారము శాసనసభయందు ౨౧ మందికంటె యెక్కువమంది సభ్యులునియమింపబడరు. వీరినందరను ప్రధానమంత్రిగారు రెండేండ్లకొరకు నియమించెదరు. ఈసభ్యులలో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగాక, ౧౧ గురు అధికార సభ్యులును, ౮ గురు అనధికార సభ్యులును గలరు. ఈ ౧౯ గురు సాధారణసభ్యులుగా యెంచబడుచున్నారు. అవసర ప్రాముఖ్యమునుబట్టి క్రీ. శ. ౧౯౦౮ సం॥రము నందు ఇద్దరు సభ్యులసంఖ్య హెచ్చింపబడెను. వీరు అసాధారణ సభ్యులని పేర్కొనబడుచున్నారు.

జాగీర్దారులనుండియు, న్యాయవాదుల నుండియు నియమింపబడు నలుగురు ప్రతినిధులును యెన్నుకొనబడు చున్నారు. సంవత్సరమునకు అరువేల నికరాదాయముగల ప్రతి జాగీర్దారు లేక ఆస్తిదారుడు యెన్నికలందు పోటీకి నిలువవచ్చును, ఈయెన్నికలు భూవ్యాదాయ శాఖ యున్నతాధికారి సమక్షమునందు జరుగును.

న్యాయవాదుల పక్షమున నియమింపబడెడి ఇద్దరుసభ్యులు రెండేండ్ల కొకపర్యాయము యెన్నుకొనబడుచున్నారు. ఈ ఎన్నికలు ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి సమక్షమునందేకాని, లేక వారిచే నియోగింపబడిన న్యాయమూర్తి సమక్షమునందే కాని జరుపబడును. ఈఎన్నికల ఫలితములు ౪౮ గంటల లోపుగా ప్రధానమంత్రిగారికి సంబంధాధికారి పంపుకొనుట విధియైయున్నది. ప్రధాన మంత్రిగారు యెక్కువవోట్లతో విజయములను బడసిన అభ్యర్థుల నంగీకరించుచు శాసనసభా సభ్యులుగా నియమింపనైనవచ్చును, లేదా తమ అసమ్మతిని తెలుపుచు మరల ఎన్నికలను జరుపుట కాజ్ఞనైన నీయవచ్చును.

అసాధారణ సభ్యుల నిద్దరిని సభ్యత్వ కాలపరిమితి సంపూర్తినొందుచున్నట్టి లేక సంపూర్తియైనట్టి సభ్యులలోనుండియే గాని లేక విచారణయందుగల చిత్తుశాసనమును గూర్చి ప్రత్యేక అనుభవముగల వ్యక్తులను రెండేండ్ల కొరకు నియమించెదరు.

ఏదేని శాసనమును ప్రవేశపెట్టదలచిన శాసనసభ్యుడు శాసనసభా కార్యదర్శికి సభాసమావేశమునకు వారము దినములకు పూర్వము చిత్తుశాసనమును పంపుకొనవలయును. అది కార్యదర్శిచే సమావేశమునందు ప్రవేశపెట్టబడి అంగీకరింపబడును. శాసనసభయందు చర్చలోనున్న శాసనముల విషయమై అభిప్రాయముగాని, అంగీకార అనంగీకారములనుగాని విజ్ఞప్తి ద్వారా వెల్లడించు అధికారము ప్రతిపౌరునికిని గలదు. శాసనసభా సభ్యులు చర్చనీయ శాసనమును గురించి సవరణల నుపపాదింపవచ్చును. ప్రభుత్వ సుంకములకు లేక ప్రభుత్వ ఋణములకు సంబంధించినట్టియు, మత, సైనిక, రాజకీయ సమస్యలను గూర్చినట్టియు శాసనములను ప్రవేశపెట్టదలచిన పక్షమున ముమ్మొందు ప్రధాన మంత్రి యనుజ్ఞను బడయవలయును. ఇట్టిప్రధా

నమంత్రి అనుమతి ననుసరించి శాసనసభయందు ప్రవేశపెట్టబడి అంగీకరింపబడినను ప్రభువుగారి ఆమోదమును బడయనిది ఆచరణలోనికి రాజాలదు. చిత్తుశాసనములను చర్చించుటకై సెలక్టు కమిటీలు యేర్పరచబడును

స. ఘ. వ శ్రీ నిజాం ప్రభువుగారు క్రీ శ ౧౯౩౭ సంవత్సరమునందు దేశకాల పరిస్థితుల ననుసరించి "శాసనసభను విస్తరింపజేసి దానిని ప్రభుత్వయంత్రముయొక్క ముఖ్యభాగము గాను, ఎక్కువ యుపయోగకరముగాను చేయుటకై పూర్తి కావలసిన సంగతులను షరతులను సంపూర్ణముగా విచారించి తగిన స్కీమును తయారు చేయుటకు" ప్రధానమంత్రి కొన్నాళ్ళ సగిరి సమయముననే "ప్రజల విద్యా నైతికాభ్యుదయమును ట్టి, వానిని సంపూర్ణముగా దృష్టి యందుంచుకొని" దిగువ విషయములను గూర్చి ఈవిచారణయందు ప్రత్యేక శ్రద్ధ వహింపవలయునని ఆదేశించిరి

(౧) శాసనసభ యెన్నుకొనబడు సభ్యుల సంఖ్య విస్తారముగా హెచ్చించుట

(౨) డైరెక్టుగా వోట్లనొసగు పద్ధతి

(౩) ప్రత్యేక సముదాయముల పక్షమున సభ్యుల యెన్నిక.

(౪) అల్పసంఖ్యాక సంఘముల హక్కుల సంరక్షణ

(౫) వోటునొసగుటకు హక్కు కలుగుటకు కావలసిన షరతులు


(౬) అధికారి సభ్యుల సంఖ్య

(౭) సభయొక్కయు సభ్యులయొక్కయు బాధ్యతాధికారములు.

ప్రభువుగారి ఆజ్ఞానుసారము ఈ విషయముల ను విచారించుటకు శ్రీ శే రాయ బాల్ముకుందు గారు ప్రత్యేకాధికారిగా నియమింపబడిరి. వీరు సుమారు రెండు సంవత్సరములు ప్రత్యేకముగా కృషిసల్పి యొక స్కీమును సిద్ధపరచి ప్రధానామాత్యులకు సమర్పించుకొనిరి. ఆ తరువాత క్రీ శ ౧౯౨౪లో నిజాం ప్రభువుగారు ఈవిషయమును గూర్చియే విచారణ సల్పి యొకవెలలోగా నివేదికను సమర్పించుకొనుటకు (౧) నవాబు సర్ నిజామతుజంగు బహదురు. (౨) నవాబు సర్ హైదరనవాజుజంగు బహాదురు, (౩) నవాబు తిలావతుజంగు బహాదురు (౪) దీవాన్ బహాదురు జి కృష్ణమాచార్యులు సభ్యులుగాగల యొకసంఘమును స్థాపించిరి కాని నేటివరకును ఫలితము తేలలేదు.

అప్పుడప్పుడు సమావేశమగుచు వచ్చిన మహాసభలందును శాసనసభా విస్తరణ ప్రాముఖ్యతను గూర్చి ప్రజా ప్రముఖులు ప్రభుత్వమువారి శ్రద్ధను ప్రసరింపజేసిరి. హైదరాబాదు స్టేటు రిఫార్మ్సు అసోసియేషన్ వారు ఈవిషయమైన అధికమగు కృషిని గావించి ప్రశంసార్హమైన యొక స్కీమును సిద్ధపరచిరి

అఖిలభారత సమాఖ్య యేర్పరచుటకై తీవ్రమైన ప్రయత్నములు సలుపబడుచున్న యీ సమయమునందు సంస్థానములందు ప్రజాప్రాతినిధ్యముగల శాసనసభల సంస్థాపనకై ప్రభుత్వపక్షమునను, ప్రజాప్రముఖుల పక్షమునను కృషి గావింపబడుచున్నది. మహా ఘనత వహించిన నిజాం ప్రభుత్వమువారు త్వరలోనే మన శాసనసభా విస్తరణమును గూర్చి ముఖ్య ప్రకటన గావించనున్నారని పత్రికా పఠనము వలన విశదమగుచున్నది.



మహారాజ

(పూర్వ అధ్యక్షులు)

శాసనసభ

౨౫వ పేజీ తరువాయి

ఇట్లైన్నేనియు నీ మహాకవి యాదర్శకము అగు మణులనెత్తి చూపవచ్చునుగాని విస్తరభీతిచే నీ విషయము నింతతో ముగించి వీరి కవితను గూర్చి యొకటిరెండు మాటలు చెప్పెదను.

శ్రీ జాషువాకవిగారి రచనలలో ఆధునిక భావ కవులలో వలెనగపడని రెండు సుగుణములు వాకు గోచరించుచున్నవి. ప్రశస్తమైన పూర్వకవి సాంప్రదాయముల పిడక ఆధునిక భావ పూరితముగ తీర్చిదిద్ది, ఆంధ్ర భారతికి నూతన శోభ నొసగూర్చుట మొదటిది. చెప్పదలచుకొనిన విషయమేదియైనను, అయోమయమేమియును లేక, అతి మనోహరములైన పదజాలములతో వెల్లడింపగల భాషాసంపత్తి రెండవది. ఈ సుగుణముల జూపుటకు వీరి రచనలలోనియే యొకటి రెండు పద్యములనో జూపుటవసరము. ఏదవ వీరు "ఎట్టికొ" వ్రాసి పాడవేయు నే పద్యమునందైనను ఈ గుణములు కనిపించుచునే యుండును.

శ్రీ జాషువా కవిగారి సాహిత్యనించి, సన్మానింపదలకొని, ఏర్పాట్లు గావించిన ప్రథమ దివస సభాధ్యక్షపీఠమలంకరించిన శ్రీ ఆచార్య రాయప్రోలు సుబ్బారావుగారిని గురించి వీరు వ్రాసిన పద్యము నుదహరించిన జాలును. వీరి వినయ సంపత్తియు రచనా కౌశలమును వెల్లడించుటకు:—

మ. జడపమ్మల్ సవరించి వాఙ్మయ శుభా
స్యన్దిద్ధి, యొయ్యారపు
వ్వడకల్ నేరిపి, తెల్గుతోటల, ఘురా
గాడోలలందుంచి, యా
చెదు వాచార్యుఁడు సుబ్బరాయఁ డిరా
ట్సింహంబు వేడీ సభన్
వదుపంబూనెనికేమి కావలయు న
వ్యానంబు మా తోంటకున్.

వివాహ సంస్కారకథ

ఆదిరాజు వీరభద్రరావు

భారత ఖండమున అత్యంత పురాతనకాలములో "వివాహము" అను పద్ధతియే లేకుండెను. అప్పుడు పురుషులు, స్త్రీలు తమతమ యిష్టాను సారము విహరించుచుండిరి. ముఖ్యముగా స్త్రీలు సర్వస్వతంత్రులై యుండిరి. ఒకానొక పురుషుడును, ఒకానొక స్త్రీయు పరస్పరము ప్రేమించి వివాహమను సంస్కారము లేకుండనే గృహస్థాశ్రమ ధర్మములను నెరవేర్చుచుండుటయు కలదు. అట్టి సందర్భములందును పురుషుడు మరియొక స్త్రీతోడను, స్త్రీ మరియొక పురుషునితోడను విహరించినప్పటికిని అదియొక ధర్మవిరుద్ధ కార్యముగా పరిగణింపబడకుండెను!

అరుణుని పుత్రుడయిన ఉద్దాలక మహర్షి తనభార్య అనంబడు నొకస్త్రీతో కాపురము చేయుచుండెను. ఈదంపతులకొక పుత్రుడు కలిగెను. ఈపుత్రుని పేరు శ్వేతకేతువు. వీరి గృహమునకొకనాడు ఒకముని వచ్చి ఉద్దాలకుని భార్యను కామించెను. ఆమె యంగీకరించెను. ఉద్దాలకు డభ్యంతరపెట్టకుండెను. తనయెదుటనే జరిగిన అవిషయమునకు శ్వేతకేతువు కోపితుడయ్యెను. అప్పుడాతడు వివాహ సంస్కారమును నియమించెను. స్త్రీ తాను వివాహమాడిన పురుషునితో తప్ప పరపురుషునితో రమింపగూడదని నియమము నేర్పరిచెను.

వివాహ సంస్కారమిట్లు ఏర్పరుపబడినను స్త్రీ ఒక్కపురుషునే వివాహ మాడవలయునను నిర్బంధము లేకుండెను. ఇష్టము వచ్చినచో బహుభర్తృకగా నుండుచుండెను. జటిలుడను మహర్షి కూతురు జటిలయను స్త్రీ ఏడ్గురు మగళ్లతో కాపురము చేయుచుండెను. ఈ యేడ్గురును మహర్షులే. వార్షాయణి అను స్త్రీ పదునొకండుగురు భర్తలతో కాపురము చేయుచుండెను. ద్రౌపదికి అయిదుగురు భర్తలను విషయము అందరకు తెలిసినదేగదా!

ఇట్లుకొంతకాలము జరుగగా బహుభర్తృత్వములో మార్పువచ్చినట్లు కనబడుచున్నది. స్త్రీకి ఒకేసారి ఒకభర్తకంటె నెక్కువ యుండగూడదను నియమము వచ్చియుండెను. తరువాత స్త్రీ ఒకభర్తను విడిచి మరియొకని గట్టుకొను ఆచారము ప్రబలెను, ఒకేభర్తతో జీవితాంతమువరకు స్త్రీ నియమముగా నుండవలెనను నిర్బంధము లేకుండెను. మాధవియను స్త్రీ ప్రతిష్ఠాన పురాధీశ్వరుడగు యయాతి పుత్రిక. ఈమె మొదట ఇక్ష్వాకును పెండ్లాడెను. అతనివలన నీమెకు వసుమనస్సుడను కుమారుడుపుట్టెను. తరువాత ఈమె దివోదాసుని పెండ్లాడెను. ఆతనివలన నీమెకు ప్రవర్దనుడు పుట్టెను. మూడవసారి యామె ఔశీనరుని పెండ్లాడెను అప్పుడీమెకు శిబిపుట్టెను. నాల్గవసారి యీమె విశ్వామిత్రుని పరిణయమాయెను. విశ్వామిత్రునివలన నీమెకు అష్టకుడను కుమారుడుజనించెను, తార యను స్త్రీ వాలిని పెండ్లాడెను. వాడు లేనిసమయమందు మగడియగు సుగ్రీవునకు భార్యయయ్యెను. తిరిగి వాలిరాగా సుగ్రీవునివదలి వాలినే భర్తగా వరించెను. వాలి మరణానంతరము తిరిగి సుగ్రీవుని పెండ్లాడెను.

వివాహపద్ధతి యిట్లుండుటచేతనే బహుభర్తలవలన కలిగిన సంతానమునకు దాయభాగము ఎట్లుండవలయునో మనుస్మృతియందు వివరింపబడియున్నది.

వివాహపద్ధతి ఏర్పడినను స్త్రీ తప్పక వివాహమాడవలయునను నిర్బంధము లేకుండెను. శాండిల్య ఋషికూతురు ధృతవ్రత పెండ్లియాడక బ్రహ్మచారిణిగనే జీవితముగడపెను. భరద్వాజఋషి కుమారిత శృతవతి మరణ పర్యంతము వివాహమాడక యుండెను. సులభయను స్త్రీ తగినవరుడు లభింపనందున సన్యాసినిగా జీవితముగడపెను. జనకమహారాజు సభలో యాజ్ఞవల్క్యునితో వేదాంత విషయవాదము సల్పిన గార్గి బ్రహ్మచారిణియే. బడబా అను స్త్రీ పెండ్లి చేసికొనని వనిత పెండ్లియాడని స్త్రీ ఏ యీడునన్నను కన్యగనే పరిగణింపబడుచుండెను. కన్యలకు తండ్రి యాస్తియందు పాలుండినట్లు శృతిస్మృతులయందు అధారములు కనబడుచున్నవి.

> ## సూచన
>
> వినాయక చతుర్థివలన రేపు బుధవారము ౮ సెప్టెంబరు ౧౯౩౭ కార్యాలయమునకు సెలవగుటంజేసి గురువారం రోజు పత్రిక వెలువడజాలదని పాఠకులు గమనించ ప్రార్థన.
>
> —సంపాదకుడు.

తరువాత స్త్రీ పెక్కుభర్తలను కలిగియుండగూడదను నియమమును దీర్ఘతముడను మహర్షి ఏర్పరచెను. ఈ నియమమునకు సంగతి సందర్భములివి. దీర్ఘతముడు అంధుడు. ఇతని భార్య ప్రద్వేషిణి. వీరికి పెక్కుమంది పుత్రులు కలిగిరి. అంధుడగు భర్తను, పుత్రులను పోషింపలేక ప్రద్వేషిణి భర్తపై కోపగించుకొనుచుండెను, ఇంటినుండి వెళ్లిపొమ్మని భర్తను తూలనాడెను. చివరకు పుత్రులచేత భర్తను గంగలో త్రోయించెను. దీర్ఘతముడు కోపించి, పతిహీనయగు వనిత అలంకారము, మాంగల్యము లేక యుండవలెనని శాసించెను. బహుశా ఇప్పటినుండి యే విధవా వివాహ నిషేధము ఆరంభించి యుండును.

పూర్వోక్త విషయములనుబట్టి స్త్రీకి పరపురుష సంగమము నిషేధింపబడినను, వంశవిచ్ఛేదనమగుతరి పరపురుషుల వలన సంతానమును బడయు నేర్పాటు గావింపబడెను. ఈపద్ధతికే నియోగమని పేరు. బలియనురాజు సంతానము లేక దీర్ఘతముని ప్రార్థించెను. బలిరాజు భార్యసుధేష్ణకు దీర్ఘతముని వలన ఒక కుమారుడు కలిగెను. ఇతనిపేరు అంగరాజు. ఈ యంగరాజు కొడుకులలో నొక్కరిపేరు అంధుడు. శంతనుని కొడుకగు విచిత్రవీర్యుని భార్యలు అంబిక అంబాలికలు సంతానరహితులై విధవలుకాగా అప్పుడు వారికి వ్యాసమహర్షి వలన కుమారులు కలిగిరి. వారే భరతుని వంశమును నిలిపిన ధృతరాష్ట్ర పాండురాజులు.

స్త్రీయొక్క వివాహ వయస్సును గూర్చియును నిశ్చితమైన ఏర్పాటు లేకుండెను. స్త్రీలు యుక్తవయస్కలయిన తరువాత తాము కోరినవానినే పతిగా వరించుచుండిరి. స్వయంవర పద్ధతి యిట్టిదియే. స్త్రీ రజస్వలయయిన తరువాత మూడు సంవత్సరములు వేచియుండి, తండ్రి యప్పటికిని పెండ్లి చేసియుండనిచో, తానే యిష్టమయిన వానిని పెండ్లియాడవచ్చునని మనువు చెప్పియున్నాడు. దీనినిబట్టి వివాహపువయస్సు ౧౬ లేక ౧౭గా నిర్ణయించినట్లు తేలును. వివాహపు తంతునందు స్థాలీపాకము అను నొకవిధి కలదు ఇందు వధువు వడ్డుదంచి బియ్యము చేయవలెను. ఆబియ్యమును అన్నము వండవలయును. ఇదియంతయు ఈడు వచ్చిన బాలిక చేయగలిగినదేకదా! వివాహ మంత్రములలోను వధూవరులు చేయు ప్రమాణములు, తెల్లడించు కోరికలు యుక్త వయస్కులకు తగినట్టివిగనే యుండును. తరువాత స్త్రీ యొక్క వివాహపు వయస్సు క్రమక్రమముగా తగ్గిపోయెను. రజస్వలయయిన అవివాహిత బాలికను మాడగూడదను నిబంధన యేర్పడెను.

"ధీ, శ్రీ, స్త్రీమ్" అను సూత్రమును బట్టి పురుషుడు మొదలు జ్ఞానార్జనము చేసి, పిమ్మట ధనము సంపాదించి, అనంతరము వివాహము చెసికొనవలయును. సమావర్తన సమయమున అనగా పురుషుడు తన వలుబదియొనిమిదవయేట వివాహము చేసికొనవలయునని మొదట నిర్ణయింపబడినది. తరువాత ఇరువదియయిదవ యేట వివాహమాడవలయునని మనువు నిర్ణయించెను. వీనివధువు పదునారేండ్ల వయసుగలదిగా నుండవలయునని సుశ్రుతము చాటుచున్నది.

మొట్టమొదలు వధూవరులు వావి వరుసలను గమనించినట్లుగా కనబడదు. దక్షిణ యను స్త్రీ రుచి ప్రజాపతి కూతురు. ఈమె తనసోదరుడగు యజ్ఞునే భర్తగా బడసెను. సుదర్శనుడను రాజు తనకొమారుడగు నోఘవంతుని తనూజయగు ఋషుపతిని (పౌత్రిని) పెండ్లియాడెను. దేవర న్యాయము చొప్పున భర్త సోదరుని పెండ్లియాడుటయు సమంజసముగా నుండెను.

తరువాత తల్లికి సంబంధించిన యైదు తరములవారి యొక్కయు, జనక గోత్రీకులయు గన్యను వివాహమాడకూడదని నిర్ణయింపబడెను.

వివాహ విషయములో కుల గోత్రాదులు మొదట గమనించకుండిరి. శుక్రాచార్యుల కూతురు దేవయాని యను బ్రాహ్మణయువతి యయాతియను క్షత్రియుని పరిణయము చేసికొనెను. లోపాముద్ర యను క్షత్రియకన్య అగస్త్యమహర్షిని పెండ్లియాడెను. సుకన్య యను రాజతనయ చ్యవన మహర్షిని పెండ్లాడెను.

ఔరసుడు, క్షేత్రజ్ఞుడు, దత్తుడు, కృత్రిముడు, గూఢోత్పన్నుడు, అపవిద్ధుడు, కానీనుడు, సహోడజుడు, క్రీతుడు, పౌనర్భవుడు, స్వయందత్తుడు, జ్ఞాతిరేతుడు అను ద్వాదశవిధ పుత్రులను అంగీకరించుటనుబట్టి ఆర్యుల సామాజిక వ్యవస్థయు, వైవాహిక సంస్కార విధములును తెల్లమగుచున్నవి.

—



నవాబు మొక్రంజా బహాదురు



కొండా వేంకట రంగారెడ్డిగారు.



మాడపాటి హనుమంతరావుగారు

గోలకొండ పత్రిక



రాజాబహద్దరు వేంకటరామారెడ్డిగారు ఒ. బి. ఇ

పాలకవర్గము



సురవరము ప్రతాపరెడ్డిగారు.



ఉన్నవ వేంకట

నైజాం జనాధినూత్న వసంచిక

గోలకొండపత్రిక

Golkonda Patrika.

సంపుటము ౧౨ సంచిక ౩౫	హైదరాబాదు — దక్కన్ (౭ సెప్టెంబరు ౧౯౩౭)	వెల పావలా

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K Balakrishna